

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



సంపుటి11 | సంచిక 85

శనివారం | 20 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, శుక్ల పక్ష తిథి : తదియ ఉ.11.32, శతభిషం తె.3.32, వర్జ్యం ఉ.9.42 నుంచి 11.23 వరకు
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు; దుర్ముహూర్తం: ఉ.6.00 నుంచి 7.36 వరకు, సూర్యోదయం : ఉ.6.53 గం; సూర్యాస్తమయం: సా. 6.01 గం.

ఇక సుప్రీంకోర్టుకే

ఏపీకి అన్యాయం జరిగిందన్న చంద్రబాబు నాయుడు



- అశాస్త్రీయ విభజనతో రాష్ట్రానికి తీరని అన్యాయం
- ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే
- ఫిబ్రవరిలో 2.5 లక్షల ఇళ్లకు గృహప్రవేశం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ 25శాతం నుంచి 30శాతం వరకు వెనుకబడి వుందని, అందరితో సమానస్థాయికి చేరే వరకు ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరగకుంటే, అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు వెనుకాడేది లేదని చెప్పారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు పోలిక లేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణను ఆంధ్రపాలకులు ధ్వంసం చేశారనడం బాధకలిగించిందని అన్నారు. 1995 ముందు, 1995 తర్వాత హైదరాబాద్ అభివృద్ధిని గమనిస్తే వాస్తవాలు తెలుస్తాయని చెప్పారు. దక్షిణ భారతదేశంలో అన్ని రాష్ట్రాలకన్నా తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్

మిగతా 6లో

ఆప్‌కు ఈసీ షాక్

20 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు | **కోర్టుకు వెళ్లినా దక్కని ఊరట**

- సంచలన నిర్ణయం తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం
- ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు షాక్
- పార్లమెంటు సెక్రటరీలుగా కొనసాగుతున్న ఎమ్మెల్యేలు
- లాభదాయక పదవుల్లో ఉన్నారన్న ఈసీ
- అనర్హత వేటు వేయాలని రాష్ట్రపతికి సిఫారసు
- ఆ వెంటనే కోర్టును ఆశ్రయించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు
- ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన కోర్టు
- ఇక ఎన్నికలకు వెళ్లి తేల్చుకుందామని భావిస్తున్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. ఆప్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ఈసీ పేర్కొంది. వీరిని అనర్హులుగా ప్రకటించాలని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు సిఫారసు చేసింది. వారంతా పార్లమెంటు సెక్రటరీలుగా లాభదాయక పదవుల్లో కొనసాగుతున్నారని తెలిపింది. ఒకవేళ ఆ 20 మందినీ రాష్ట్రపతి అనర్హులుగా ప్రకటిస్తే ఆ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. 70 మంది ఎమ్మెల్యేలు ఉండే ఢిల్లీ అసెంబ్లీలో 66 మంది ఆప్‌కు చెందినవారే ఉన్నారు. దీంతో వారిపై అనర్హత వేటు పడ్డా కేజ్రీ ప్రభుత్వానికి వచ్చిన ఢోకా ఏమీ లేదు. కాకపోతే, పార్టీకి మాత్రం పెద్ద దెబ్బ తగిలినట్టే. 2015లో ఆప్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 21 మందిని పార్లమెంటు సెక్రటరీలుగా కేజ్రీవాల్ నియమించారు. మరో వైపు ఈసీ నిర్ణయంపై ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురు కావడంతో ఆప్ సుప్రీం కోర్టును ఆశ్రయించనుంది. ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. 20 మంది

మిగతా 6లో

యాంకర్ ప్రదీప్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు



- మూడేళ్ల పాటు అమలులో తీర్పు
- రూ.2100 జరిమానా కూడా
- నాంపల్లి కోర్టు తీర్పు

వివరాలు 6లో

మళ్లీ మొదటికి ఆయేషా హత్య కేసు

- తిరిగి విచారించండి
- హైకోర్టు కీలక తీర్పు

8లో

బ్లాక్ చైన్ క్యాపిటల్‌గా ఏపీ

- కోవలెంట్ ఫండ్, ఐటీ శాఖ మధ్య ఒప్పందం
- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సంతకాలు
- రాష్ట్రంలో రియల్ టైమ్ గవర్నెన్స్ ఉందన్న లోకేశ్




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్ చైన్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్లాక్ చైన్ టెక్నాలజీ అభివృద్ధికి లోకేశ్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ, కోవలెంట్ ఫండ్ మధ్య ఈ రోజు ఒప్పందం కుదిరింది. కోవలెంట్ ఫండ్ ప్రతినిధులను లోకేశ్ సచివాలయంలో ఏర్పాటు చేసిన రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ కు తీసుకొని వెళ్లి రాష్ట్రంలో అమలు చేస్తున్న రియల్ టైం గవర్నెన్స్ గురించి వివరించారు. విశాఖపట్నంలో బ్లాక్ చైన్ టెక్నాలజీ బిజినెస్ కాన్ఫరెన్స్ నిర్వహించామని, బ్లాక్ చైన్ టెక్నాలజీ లో రాష్ట్ర యువతి యువకులు ఉద్యోగాలు సాధించేందుకు హ్యాకథాన్స్ నిర్వహిస్తున్నామన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలను

మిగతా 6లో

కేసీఆర్ మాటలతో బాధ కలిగింది

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : అభివృద్ధిలో తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు పోలికేలేదన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. వ్యాఖ్యలు బాధాకరమన్న ఆయన తెలంగాణను ఆంధ్రా పాల కులు ధ్వంసం చేశారన్న వ్యాఖ్యలపై అభ్యం తరం వ్యక్తం చేశారు. 1995కు ముందు, తరువాత హైదరాబాద్ అభివృద్ధిని గమనిస్తే వాస్త వాలు తెలుస్తాయని వ్యాఖ్యానిం చారు. విభజనలో యూపీఏ ప్రభుత్వం చేసిన అన్యాయం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో తలసరి ఆదాయంలో అట్టడుగున ఉన్నామని, తలకు ఇంకా రూ. 35వేల ఆదాయం పెరిగితేనే పొరుగు రాష్ట్రాలతో సమానస్థాయికి చేరుకోగలమని పేర్కొన్నారు.

బిట్‌కాయిన్ ట్రేడర్లకు షాక్

వేలాది మందికి నోటీసులు



- క్రిప్టో కరెన్సీలో భారీగా పెట్టుబడులు
- ఏడాదిన్నరలో 3.5 బిలియన్ డాలర్ల వ్యాపారం

5లో

హఫీజ్ సయీద్‌ను ఉరి తీయాల్సిందే

- పాక్‌కు అమెరికా హెచ్చరిక!
- హఫీజ్‌పై ఏ కేసూ లేదన్న పాక్ ప్రధాని
- స్పందిస్తూ మండిపడ్డ అమెరికా
- చట్టం ముందు నిలపాల్సిందే



6లో



జగన్ బీసీ బాట

- పార్టీ పదవుల్లోనూ ప్రాధాన్యతపై ప్రత్యేక దృష్టి
- ఇప్పటికే బీసీ నేతలతో జగన్ భేటీ
- పాదయాత్ర తరువాత బీసీ గర్జనలో వైసీపీ బీసీ వైఖరి స్పష్టీకరణ
- టీడీపీ ఓటు బ్యాంకును గండికొట్టడమే లక్ష్యంగా వైసీపీ కార్యాచరణ
- బీసీలకు వైసీపీయే అండ అన్న ధీమా పెంచే యోచనలో జగన్
- బీసీ సమస్యలపై ఆ వర్గ వైసీపీ నేతల అధ్యయనం
- బూత్ స్థాయిలోనూ బీసీ సమస్యలపై ఆరా
- బీసీల మది దోచుకొనే పనిలో వైసీపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దృష్టిసారిస్తోంది. రాష్ట్రంలోని బలమైన బీసీ ఓటు బ్యాంకుపై దృష్టిసారించిన ఆ పార్టీ వారి సమస్యలపై చర్చించడంతోపాటు వాటి సాధన కోసం పోరాట కార్యచరణను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఓటర్లలో సగభాగమున్న బీసీలను ఆకట్టుకొనేందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణను రూపొందిస్తున్నట్లు ఇటీవల జగన్ తన పాదయాత్రలో పదే పదే చెబుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికలకు ముందు


మిగతా 6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

గన్నవరానికి అంతర్జాతీయ హోదా



- ముంబాయి మీదుగా దుబాయ్‌కి సర్వీసులు
- ప్రారంభించిన కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు

8లో

డోక్లాం మాదే



- మళ్లీ చైనా ప్రేలాపన
- రహదారులు నిర్మిస్తాం
- స్పష్టం చేసిన చైనా

11లో

అంతే ఇంతే!



ట్విట్టర్‌లో రాహుల్ రాతలు సార్

ఇంటింటికి తెలుగుదేశం

- చంపాపేటలో శ్రీకారం • రాష్ట్రంలో టీడీపీ పూర్వవైభవం • ఎల్.రమణ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూనే టీఆర్ఎస్ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఇప్పటి నుంచి నాలుగు మాసాలపాటు తెలుగుదేశం పార్టీ ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యలు తెలుసుకొంటూ, మరో పక్క పార్టీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. నగరంలోని చంపాపేట్‌లో శుక్రవారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని రమణ ప్రారంభించారు. చంపాపేట్ పోచమ్మ బస్తీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని, కొంతమంది నాయకులు తమ స్వార్థంతో పార్టీని వీడినా కార్యకర్తలు అధైర్యపడవద్దన్నారు. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తలున్నారన్నారు. స్వార్థం కోసం పార్టీని నేతలు వీడినా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఇంకా పార్టీకోసం కష్టపడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయాలని కలలు కంటున్న నేతలకు 2019ఎన్నికల్లో కళ్లుబైర్లుకమ్మే ఫలితాలు చవిచూస్తారన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ప్రతివార్డులో, ప్రతి గ్రామంలో నేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తారన్నారు. దీనితో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, అలాగే టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను సైతం వారికి వివరించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎల్బీ నగర్ ఇంచార్జి సామా రంగారెడ్డిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

నేడు గవర్నర్ కాళేశ్వరం పర్యటన

- సీఎం ఆహ్వానంతో క్షేత్ర స్థాయిలో పరిశీలన
- ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాజెక్టు బాట



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గవర్నర్ శనివారంనాడు కాళేశ్వరం బాట పడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనులు యుద్ధప్రాతిపదికన మూడు షిఫ్టుల్లో జరుగుతున్న విషయాన్ని కేంద్ర జలసంఘం అధికారులు ఇటీవల ప్రశంసలు గుప్పించిన విషయం తెలిసిందే. అయితే ఇంత పెద్ద ఎత్తున నిర్మాణ పనులు జరుగుతుండడంతో నిర్ణీత గడువుకన్నా ముందే ప్రాజెక్టు పూర్తి చేసి చరిత్రలో ప్రాజెక్టు నిలుస్తుందని వారు తెలిపిన విషయం తెలిసిందే!. ప్రాజెక్టు నిర్మాణంపై ప్రశంసలు వస్తున్న దరిమిళ గవర్నర్ నరసింహన్ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్లాలని నిర్ణయించారు. ఇటీవలే సీఎం గవర్నర్‌తో భేటీ అయిన సందర్భంలో కాళేశ్వరం ప్రాజెక్టు నివేదికను అందజేసి కాళేశ్వరం పనులను పరిశీలించాలని కోరారు. ఈ మేరకు గవర్నర్ కాళేశ్వరం పర్యటన ఖరారయింది. శనివారం ఉదయం 7.45 నిమిషాలకు గవర్నర్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి బయలు దేరుతారు. ఉదయం 8.30 నిమిషాలకు కాళేశ్వరానికి చేరుకుంటారు. ఉదయం 8.30 నుంచి ఉదయం 9 వరకు కాళేశ్వరం గుడిని సందర్శిస్తారు. ఉదయం 9 నుంచి 9.30 వరకు విరామం తీసుకుంటారు. ఆ సమయంలో అల్పాహారం తీసుకుంటారు. అనంతరం ఉదయం 9.30 నుంచి 10 వరకు కన్నెపల్లి పంప్ హౌజ్‌ను సందర్శిస్తారు. మేడిగడ్డను ఏరియల్ సర్వే చేయడానికి మళ్లీ హెలికాప్టర్‌లో ప్రయాణిస్తారు. అన్నారం బ్యారేజ్‌కు ఉదయం 10.30కు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. ఉదయం 10.30 నుంచి 11 వరకు అన్నారం బ్యారేజీని సందర్శించి మళ్లీ హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో సుందిళ్ల బ్యారేజ్ సైట్‌కు చేరుకుంటారు. ఉదయం 11.20 నుంచి మధ్యాహ్నం 12 వరకు సుందిళ్ల బ్యారేజీ, అన్నారం పంప్ హౌజ్‌ను సందర్శిస్తారు. అనంతరం సుందిళ్ల హెలీప్యాడ్‌కు చేరుకొని గోలివాడ పంప్ హౌజ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను ఏరియల్ సర్వే చేస్తారు. మధ్యాహ్నం 12.30కు శాయంపేట గ్రామంలోని ప్యాకేజ్ 6 సైట్ హెలిప్యాడ్ వద్దకు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 వరకు ప్యాకేజీ 6 అండర్‌గ్రౌండ్ పంప్ హౌజ్, సర్జ్‌పూల్, టనెల్స్‌ను ఆయన సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.30 కు శాయంపేటలోని ప్యాకేజీ 6 హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. హెలికాప్టర్‌లో లక్ష్మీపూర్ గ్రామంలోని ప్యాకేజీ 8 కు హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.45 కు చేరుకుంటారు. 1.45 నుంచి 3 గంటల వరకు మధ్యాహ్నం భోజన విరామం తీసుకుంటారు. మధ్యాహ్నం 3 నుంచి 4.15 వరకు ప్యాకేజీ 8 వద్ద ఉన్న అండర్ గ్రౌండ్ పంప్ హౌజ్, సర్జ్ పూల్, టన్నెల్స్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4.15 నుంచి 4.45 వరకు ప్యాకేజీ 8 క్యాంప్ ఆఫీసులో టీ విరామం తీసుకుంటారు. సాయంత్రం 4.45 గంటలకు లక్ష్మీపూర్ గ్రామంలోని ప్యాకేజీ 8 దగ్గర ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. తిరిగి హెలికాప్టర్‌లో బేగంపేట ఎయిర్‌పోర్టుకు పయనమవుతారు. సాయంత్రం 5.30కు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. గవర్నర్ పర్యటకు పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షణకు గవర్నర్ వస్తుండడంతో నీటిపారుదలశాఖ ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలు అప్రమత్తమయ్యారు. గవర్నర్ వెంట మంత్రి హరీశ్‌రావు పాల్గొననున్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీల రూపంలో రూ. 4004 కోట్లను అందించిందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఎస్టీలకు రూ.202 కోట్ల సబ్సిడీతో ప్రభుత్వం రుణాలు మంజూరు చేసిందన్నారు. లక్ష మందికి పైగా యువతకు ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ కింద రుణాలు అందించామని స్పష్టం చేశారు. బేగంపేటలో జరిగిన జాతీయ ఎస్సీ, ఎస్టీ హబ్ సెమినార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి దళితుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఉన్న అవగాహన మరెవరికీ లేదన్నారు. మెదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన 1985లోనే దళిత జ్యోతి ఏర్పాటు చేసి అమలు పర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దని కొనియాడారు. దళితులు ఆర్థికంగా పరిపుష్టం అయిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించబోతున్నదన్నారు. మూడేండ్ల వ్యవధిలో 500కు పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రకెక్కిందన్నారు. ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగిన దళిత యువతీ యువకులకు మంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలియ జేశారు.

రాజకీయాలకతీతంగా రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః బాన్సువాడకు రైల్వే లైన్ ఏర్పాటుకు రాజకీయలకు అతీతంగా కృషి చేద్దామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కోరారు. బాన్సువాడలో తన నివాసంలో ఆయన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రైల్వే సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పట్టణాభివృద్ధికి అందరూ ముందుకువచ్చి సహాయ, సకారం అందించాలని మంత్రి స్థానికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాలతో పాటు, స్థానిక విద్యావంతులు, అధికారులు పాల్గొన్నారు. ఈ నెల22న వసంత పంచమి రోజున వారాంతపు సంత ప్రారంభానికి, 24వ తేదీన ప్రసూతి హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అందరు రావాలని ఈసందర్భంగా ఆయన కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులు పారదర్శకంగా ఉండేవిధంగా మరో సారి పార్టీలకు అతీతంగా చర్చలు జరుపుదామని చెప్పారు.

సగటు ఆదాయం పెరిగితే రాష్ట్ర ప్రజలకు పంచుతారా?: సురవరం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందితే..తన పాత్ర ఏంటో ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పాలని సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ సగటు ఆదాయం పెరిగితే ప్రజలకు పంచుతారా? అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి అనేది హైదరాబాద్ చుట్టూ కాదని... జిల్లాల్లోనూ అభివృద్ధి జరగాలని సురవరం అన్నారు. గుజరాత్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన దళితనేత జిగ్నేష్ మేవాని ఏర్పాటు చేసే కూటమికి తమ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. న్యాయమూర్తులను నియమించే అధికారం ప్రధానికి అప్పగించే కుట్ర జరుగుతోందని, గోరక్ష దళాల దాడులపై బీజేపీ సమాధానం చెప్పాలని సురవరం డిమాండ్ చేశారు.

కాలువ గట్ల పైన ఆరడుగుల 'బుల్లెట్'



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రంగనాయకసాగర్ కుడి కాలువ కెనాల్ పనులను బుల్లెట్ పై తిరుగుతూ నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. పంటపొలాలు , గ్రామాల నుండి వెళ్లనున్న కెనాల్ తో రైతులకు కలిగే లాభాలు తెలియజేశారు. రైతులతో మాట్లాడారు. కెనాల్ నుండి నీటిని చెరువులకు అనుసంధానం పై అధికారులకు సూచనలు చేశారు. బుల్లెట్ వాహనం పై కాల్వల బాట పట్టిన న మంత్రి గా హరీశ్ మరో రికార్డు సాధించారు. సిద్ధిపేట జిల్లా చిన్నకోడూర్ మండలంలోని చంద్లాపూర్ శివారులో రంగనాయక రిజర్వాయరు కాల్వ పనులను బుల్లెట్ వాహనం పై కలియ తిరుగుతూ హరీశ్ రావు శుక్రవారం కాల్వల బాట పట్టారు. రంగనాయక సాగర్ ఎడమ కాలువ బాటలో భాగంగా అడుగడుగునా కాల్వల పనుల స్థితిగతులపై క్షేత్రస్థాయి పరిశీలన చేశార.ఆయా ప్రాంతాలలో కాల్వలలో భూములు కోల్పోతున్న గ్రామస్తులతో మమేకమై ముచ్చటించారు. తమకు రావాల్సిన పరిహారాన్ని ఇప్పించండి అంటూ మంత్రికి మొర పెట్టుకున్నారు. ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారు. వెంటనే పరిహారం ఇప్పిస్తానని అక్కడికక్కడే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. అయితే చంద్లాపూర్ శివారులో దాదాపు 20 పైచిలుకు నివాసాలు ఉన్నామని మా కాలనీకి తాగునీటి వసతి కల్పించాలని కుమ్మరి ఇండ్ల వాసులు మంత్రికి విన్నవించారు. ఈ విషయమై ఆర్ డబ్ల్యూఎస్ డీఈ నాగభూషణంతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఈ ప్రాంత వాసులకు తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టులో భాగంగా ఎడమ కాలువ ద్వారా 70వేల ఎకరాలకు సాగునీరు అందనున్నది.

మోత్కుపల్లి చూపు టీఆర్ఎస్ వైపు

- ఇప్పటికే గులాబిదళపతితో చర్చలు? • 'మందకృష్ణ మాదిగకు చెక్ పెట్టే యత్నం • రాజ్యసభ హామీ
- వ్యాఖ్యల వెనుక అసలు మర్మం ఇదేనా?



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలుగుదేశం పార్టీ సీనియర్‌నేత, పొలిట్‌బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు టీఆర్ఎస్‌వైపు అడుగులు వేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు వీరాభిమానిగా పేరున్న మోత్కుపల్లి నర్సింహులు తాను బతికున్నంత వరకు టీడీపీలోనే కొనసాగుతానంటూ ప్రకటనలు గుప్పించి, ఒక్క సారిగా టీడీపీని టీఆర్ఎస్‌లో విలీనం చేయాలని వ్యాఖ్యలు చేయడంతో యావత్ తెలంగాణ టీడీపీ శ్రేణులు కిన్నులయ్యారు. మోత్కుపల్లి నర్సింహులు గురువారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదనిపించుకోడం కంటే టీఆర్ఎస్‌లో విలీనం చేయడమే మంచిదని ఆయన చేసిన వ్యాఖ్యల వెనుక మర్మమేమిటని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఉద్యమకాలం నుంచి నిన్న మొన్నటి వరకు టీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన ఆయన ఒకేసారి తన పంథాను మార్చుకుని అధికార పార్టీకి సానుకూలంగా వ్యాఖ్యలు చేయడం వెనుక తన రాజకీయ భవిష్యత్‌కు గట్టి హామీ లభించినట్లు ప్రచారం జరుగుతున్నది.

అదేవిధంగా మోత్కుపల్లి చేరికతో అధికార టీఆర్ఎస్‌కు రాష్ట్రంలో బలమైన మాదిగ సామాజిక వర్గంలో పట్టు లభిస్తుందని, ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నేపథ్యంలో మందకృష్ణ మాదిగ ఆందోళనలకు చెక్ పెట్టడానికి రాజకీయ ఎత్తుగడలో భాగమే ఈ వ్యాఖ్యల వెనుక మర్మమని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. టీడీపీ ఆవిర్భావంలో విద్యార్థిగా రాజకీయ అరంగేట్రం చేసి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఎన్టీఆర్ మంత్రి వర్గంలో కీలక మంత్రిత్వ బాధ్యతలు నిర్వహించిన మోత్కుపల్లి నర్సింహులు గవర్నర్‌గా పంపించడానికి టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరకపోవడం, కనీసం రాజ్యసభ సభ్యత్వమైన కల్పించాలన్న ఆయన అభ్యర్థనకు సానుకూల స్పందన లేకపోవడంతో గత కొంతకాలంగా అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సంభవించిన రాజకీయ పరిణామాలు, పార్టీ నుంచి ముఖ్యులు పార్టీ వీడడంతో తెలంగాణలో టీడీపీ పరిస్థితి ప్రమాదకరంలో పడిందని తన అనుచరుల వద్ద అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూవచ్చారు. మూడున్నర దశాబ్దాలుగా రాష్ట్ర స్థాయిలో తనదైన శైలిలో రాజకీయంగా ఉనికిని చాటిన మోత్కుపల్లి గత కొంత కాలంగా రాజకీయ భవిష్యత్తుపైనే ఆలోచనలో మునిగితేలుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని తన అనుచరవర్గం, తెలుగుదేశం ముఖ్య నాయకులతో ఈ మేరకు పలు దఫాలు సమాలోచనలు సాగించారు. తెలుగుదేశం పార్టీలో తన వ్యతిరేక వర్గీయుడైన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడంతో మోత్కుపల్లిపై అధికార టీఆర్ఎస్‌లోనే చేరాలని అనుచర వర్గం నుంచి ఒత్తిడి పెరిగిందంటున్నారు. ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేయడంతో పాటు తాను అధికార టీఆర్ఎస్‌లో చేరడానికి గుట్టుగా ప్రయత్నాలు ప్రారంభించినట్టుగా తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీలో మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం టీఆర్ఎస్ మంత్రి వర్గంలో కీలక మంత్రిగా కొనసాగుతున్న ఒక మంత్రితో పాటు కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడితో టీఆర్ఎస్‌లో చేరడానికి మంతనాలు సాగించినట్లు వార్తాలువినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీలో చేరికకు సీఎం కేసీఆర్ సంసిద్ధత కోసం గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్నట్టు తెలిసింది.

అయితే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టుతో మాదిగ సామాజిక వర్గంలో అధికార టీఆర్ఎస్‌పై వ్యక్తమవుతున్న వ్యతిరేకతకు చెక్ పెట్టడానికి అదే సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడు అవసరమని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మోత్కుపల్లి చేరికకు సానుకూలంగా వ్యక్తం చేసినట్టుగా తెలుస్తుంది. గతంలో భువనగిరి ఎంపీగా టికెట్ ఇస్తామని గులాభిదళపతి చెప్పినట్లు ప్రచారం జరిగింది. ప్రస్తుతం మోత్కుపల్లికి టీఆర్ఎస్‌లో సముచిత స్థానం కల్పించడంతో పాటు రాజ్యసభకు పంపిస్తామనే హామీ రావడంతోనే ఆయన ఈసంచలన వ్యాఖ్యలు చేసినట్టుగా భావిస్తున్నారు.

మేడిన్ ఆంధ్రా తొలి డ్రోన్ ఆవిష్కరించిన చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేసిన మొట్ట మొదటి డ్రోన్‌ను కలెక్టర్ల సదస్సులో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, డ్రోన్ తయారీ సంస్థ ఓమ్ని ప్రెసెంట్ భాగస్వామ్యంతో విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన అమరావతి డ్రోన్ల కంపెనీని నెలకొల్పిన తరువాత తయారు చేసిన తొలి డ్రోన్ ఇదే కావడం విశేషం. మేడిన్ ఆంధ్రప్రదేశ్ డ్రోన్ ప్రత్యేకతలను ఐటీ శాఖ మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. మార్కెట్లో లభ్యమయ్యే డ్రోన్ల కంటే వీటి నాణ్యత ఎక్కువని, తక్కువ ధరలకే ఈ ఆంధ్రా డ్రోన్లను తయారు చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాంకేతికతంగా ఉన్నత శ్రేణి పరికరంగానే కాకుండా అందుబాటు ధరలో రూపొందించిన డ్రోన్ ఇదని సీఎంకు ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు.

ఎమ్మెల్సీగా కె. ఇ ప్రభాకర్ ప్రమాణస్వీకారం



వెలగపూడి, సూర్య బ్యూరో : కర్నూలు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన అధికారపార్టీ టీడీపీ అభ్యర్థి కేఈ ప్రభాకర్ శుక్రవారం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు పులి జయప్రకాష్ రెడ్డి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రధాన అనుచరుడు పుల్యాల నాగిరెడ్డి నామినేషన్లు ఉప సంహరించుకున్నారు. కేఈ ప్రభాకర్ నామినేషన్ మాత్రమే మిగలడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రకటించారు. గత ఏడాది మే 17న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన శిల్పా చక్రపాణిరెడ్డి వైసీపీ అభ్యర్థి గౌరు వెంకటరెడ్డిపై 62 ఓట్ల తేడాతో గెలుపొందారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీలో ఉన్న తన సోదరుడు శిల్పా మోహన్‌రెడ్డికి మద్దతు కోసం ఆగస్టు 3న శిల్పా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

కిడ్నీ వ్యాధిగ్రస్థులకు బీమా రక్షణ

- ఉద్ధానం బాధితులకు డయాలసిస్‌తో పాటు ఉచితంగా ఔషధాలు • ఏడాదిలోగా 18 లక్షల ఇళ్ల నిర్మాణం
- ఫిబ్రవరి మొదటి వారంలో లక్షన్నర గృహప్రవేశాలు
- మార్చి నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్ధానం కిడ్నీ బాధితులకు ఉచిత డయాలసిస్‌తో పాటు అవసరమయ్యే ఔషధాలను ఇకనుంచి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కిడ్నీ బాధితులందరికీ ఎన్టీఆర్ ఆరోగ్య రక్ష కింద ఉచిత బీమా సదుపాయం కల్పించాలని చెప్పారు. దారిద్ర్య రేఖకు దిగువన వుండి ప్రైవేటు ఆసుపత్రులలో డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ బాధితులకు కూడా నెలకు రూ. 2,500 పింఛన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో 8 వేల మంది వరకు ఈ తరహా బాధితులు ఉన్నట్టు గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. పోషకాహార లోపం, రక్తహీనత, ఇతర ఆరోగ్య సమస్యలు వున్న ఐదేళ్లలోపు శిశువులను సంపూర్ణ ఆరోగ్యం కల్పించేందుకు ఏడాదిలోపు లక్ష్యాలు సాధించేలా కార్యాచరణ చేపట్టాలని రెండో రోజు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ఏడాది తరువాత రాష్ట్రంలో రక్తహీనత, స్టంటింగ్, పోషకాహార లోపం వంటి సమస్యలు ఆంధ్రప్రదేశ్‌లో కనిపించకుండా కార్యాచరణ ఉండాలన్నారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం అందజేత వంటివి మరింత విస్తరించాలని వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖలను ఆదేశించారు. సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించి ఆ సమయంలోనే వారి బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేయాలని చెప్పారు. అలాగే నూరుశాతం ఇమ్యూనైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. సొంత భవనాలలో వున్న అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య 33 శాతమే వుందని, క్రమంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాల్సి వుందని ముఖ్యమంత్రి అన్నారు. అసంపూర్తిగా వున్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని 357 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో వున్న అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కోసం ఒక్కోదానికి రూ. 2 లక్షల చొప్పున ప్రవాసాంధ్రుల నుంచి, లేదంటే ప్రభుత్వం నుంచి నిధులు సమకూర్చాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఆరోగ్యశాఖ-అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాశాఖ-అంగన్‌వాడీ కేంద్రాలు అనుసంధానం చేయాలని చెప్పారు.

జనవరిలోగా ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి

రాష్ట్రంలో పేదలకు నిర్మించ తలపెట్టిన 18 లక్షల ఇళ్ల నిర్మాణం ఎట్టిపరిస్థితుల్లో వచ్చే ఏడాది జనవరిలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ కింద చేపట్టిన 5 లక్షల ఇళ్లతో సహా మొత్తం 18 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో గ్రామాల్లో నిర్మిస్తున్న రెండున్నర లక్షల ఇళ్లకు, పట్టణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న 10 వేల ఇళ్లకు గృహప్రవేశాలు జరపాలని చెప్పారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం కింద 2017-18లో రెండు లక్షల ఇళ్లు మంజూరు చేయగా, వీటిలో 1,88,559 (94శాతం) పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎమ్మార్వో, ఆర్డీవోలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పేదల ఇళ్ల స్థలలాకు సంబంధించి అర్హులైనవారికి వారసత్వ హక్కులు కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఉండవల్లిలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో ముఖ్యమంత్రి వివిధ శాఖల ప్రగతి, పనితీరు, ఫలితాలను విశ్లేషించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం చేయొద్దు



ఇటీవల అర్హులుగా గుర్తించిన లక్షా 28 వేల కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డుల పంపిణీని మార్చి నుంచి చేపట్టాలని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలని, అలా అని రేషన్ కార్డుల కోసం ఉమ్మడి కుటుంబాలను విచ్ఛిన్నం చేయడం సరికాదని, ఆ ధోరణిని ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం 1,44,64,509 రేషన్ కార్డులు ఉండగా, 95.46 లక్షల రేషన్ కార్డులకు మాత్రమే బియ్యంపై కేంద్రం సబ్సిడీ అందిస్తోందని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రజా సాధికార సర్వేను ఆధారం చేసుకుని ప్రభుత్వ పథకాలు అసలైన లబ్దిదారులకు చెందేలా చూడాలని, అవసరమైతే ఒకే కుటుంబంలో ఇద్దరికి మించి ప్రయోజనం పొందినా పర్వాలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఏప్రిల్ నుంచి ఆధార్ ఫేషియల్ రికగ్నైజేషన్‌కు వెళ్తున్నందున రేషన్ సరుకుల అందజేతలో తలెత్తే సాంకేతిక ఇబ్బందులను అధిగమించవచ్చని తెలిపారు. రేషన్ సరుకుల అందజేతలో బయోమెట్రిక్ విధానం వల్ల సమస్యలు తలెత్తితే ఐరిష్, ఫేషియల్ రికగ్నైజేషన్ ద్వారా అధిగమించాలని సూచించారు. ప్రస్తుతం 100 పాఠశాలల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని, ఫలితాల ఆధారంగా త్వరలో ఈ విధానాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని చైర్‌పర్సన్ జె సత్యనారాయణ సమావేశంలో వెల్లడించారు.

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ లాకర్

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ లాకర్ వుండాలని, డిజిటల్ లాకర్‌లో ప్రజలు తమతమ హెల్త్ రికార్డులు, సర్టిఫికెట్లు, ఇతర సమాచారాన్ని భద్రపరుచుకోవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డిజిటల్ లాకర్ విధానంతో దీన్ని అనుసంధానం చేయాలని అధికారులకు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల సమగ్ర సమచారాన్ని పంచాయతీరాజ్ శాఖ పోర్టల్‌లో అందుబాటులో ఉంచామని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజాసాధికార సర్వే, పీపుల్స్ హబ్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ అన్ని గ్రామాల సమగ్ర సమాచారాన్ని వెబ్ పోర్టల్‌లో అందుబాటులో వుంచినట్టే మిగిలిన శాఖలు కూడా గ్రామాలవారీ సమాచారాన్ని తమ పోర్టల్‌లో ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రణాళికా రచన కేంద్రీకృతంగా జరిపినా కార్యసాధనలో మాత్రం వికేంద్రీకరణ అవసరమని, అప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారు.

అవినీతి అన్నది జరగకపోతే మంత్రులందర్నీ లోక్‌పాల్ పరిధిలో తీసుకురండి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ పాలనలో అవినీతి అన్నది జరగకపోతే కర్ణాటకలో మాదిరి మంత్రులందరినీ లోక్‌పాల్ బిల్లు పరిధిలోకి తీసుకురావాలని టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ అన్నారు. మంత్రులను లోక్‌పాల్ పరిధిలోకి తీసుకొచ్చే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం గాంధీభవన్‌లో దాసోజు శ్రవణ్ విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇండియా టుడేకు ఇచ్చి ఇంటర్వ్యూలో అన్నీ అవాస్తవాలే మాట్లాడారని, ఏవిషయంపైనా స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. అభివృద్ధిలో నెంబర్ వన్ స్టేట్ అని చెప్పిన విషయాలన్నీ అబద్ధాలేనన్నారు. గొర్రెలు కొనుగోళ్లలో అవినీతి జరిగితే, కేసీఆర్ మాత్రం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆంధ్ర పెట్టుబడిదారులంతా ఇప్పుడు ముఖ్యమంత్రి పంచనే చేరారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆంధ్ర సామాన్య జనం వలసపోతే నాగార్జున, వెంకటేష్, మోహన్‌బాబులతో ముఖ్యమంత్రి సన్మానం చేయించుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ దేశ రెండో రాజధాని అనే అంశంపై చర్చ జరగాలంటూ దీని గురించి ఎవరితోనూ చర్చించకుండా కేసీఆర్ మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో హైదరాబాద్‌ను దేశ రెండో రాజధాని అన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని మర్చిపోయారా అని అంటూ శ్రవణ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలు లేకుంటే హెచ్‌టీ కాటన్ రాష్ట్రమంతా ఎలా సరఫరా చేయగలిగిందని దాసోజు నిలదీశారు.

రాష్ట్రంలో 4,200 మంది రైతులు చనిపోతే ఆ ప్రస్తావనే లేదని అన్నారు. ఎవరో తలకుమాసిన మలేషియా మంత్రి చెబితే రాష్ట్ర సచివాలయం కూల్చేస్తారా? అంటూ ఆయన అపహాస్యం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక రూ.90 వేల కోట్లు అప్పు చేశారని, తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రం కాదని, అప్పుల కుప్పగా మారుతోందన్నారు.

సీతారామ స్టేజ్ 1కు అటవీ అనుమతి

- చెన్నై ప్రాంతీయ కార్యాలయంలో అటవీ, పర్యావరణ సమావేశం
- మంత్రి హరీశ్ రావు హర్షం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు స్టేజ్ 1 కు అటవీ అనుమతులు లభించాయి. 1 5 3 1 హెక్టార్లు 3781 ఎకరాల అటవీ భూముల సేకరణకు సంబంధించిన అనుమతులను కేంద్ర అటవీశాఖ చెన్నై ప్రాంతీయ కార్యాలయం శుక్రవారం లైన్ క్లియర్ చేసింది. చెన్నై అటవీ, పర్యావరణ సాధికార కమిటీ సమావేశంలో సీతారామా ప్రాజెక్టు ప్రతిపాదనలపై ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధాకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డాక్టర్ ఎం.ఆర్.జి.రెడ్డి చైర్మన్ గా ఉన్న ఈ కమిటీ సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రానికి సానుకూలంగా సిఫారసు చేసింది. అటవీ భూములను ఇరిగేషన్ శాఖకు బదిలీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. భద్రాద్రి కోతగూడెం జిల్లాలోని మణుగూరు, పాల్వంచ,కొత్త గూడెం అటవీ డివిజన్లలోని 1201 హెక్టార్లు,ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి,ఖమ్మం అటవీ డివిజన్ లలోని 330 హెక్టార్ల అటవీ భూమిని ఇరిగేషన్ శాఖకు బదలాయించేందుకు చెన్నై లోని అటవీ, పర్యావరణ ప్రాంతీయ కార్యాలయం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ప్రాజెక్టులోని పైపు లైన్లు,గ్రావిటీ కేనాల్స్,కేనాల్స్ పై స్ట్రక్చర్లు,విద్యుత్ లైన్లు,డిస్ట్రిబ్యూటరీలు, టన్నెల్స్ నిర్మించడానికి ఈ అటవీ భూములు అవసరమవుతున్నాయి. సితారామ ప్రాజెక్టు స్టేజ్ 1 కు అటవీ అనుమతులు లభించడం పట్ల ఇరిగేషన్ మంత్రి హరీశ్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. సీతారామా ప్రాజెక్టు స్టేజ్ 1 కు అటవీ అనుమతులు వచ్చినందున స్టేజ్ 2 కు చెందిన అనుమతుల ప్రక్రియకు కృషి చేయాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. అలాగే ఎకో సెన్సిటివ్ జోన్ లోని 275 హెక్టార్లు 6880 ఎకరాల కేంద్ర వన్యప్రాణి బోర్డు అనుమతి కోసం కేంద్ర మంత్రి హర్షవర్ధన్ కు విజ్ఞప్తి చేశామని ఆయన తెలిపారు. సీతారామ ప్రాజెక్టు స్టేజ్ 2 కు చెందిన అటవీ అనుమతులు కూడా త్వరలో లభించనున్నట్టు మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టుకు చెందిన భూసేకరణ, అటవీ, పర్యావరణ, వన్య ప్రాణి అనుమతులు, పంప్ హౌజ్ లు, కెనాల్స్, ఇతర పనుల పురోగతిపై తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. 6 లక్షల 74 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తలపెట్టిన సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతి ఇంకా వేగంగా జరగాలని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే 3,45,534 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనునుందని చెప్పారు. ఇకపై రెగ్యులర్ గా సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష జరపనున్నట్టు హరీశ్ రావు చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం సేకరిస్తున్న అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా 4050 ఎకరాలను కొత్తగూడెం,ఖమ్మం, జగిత్యాల జిల్లాలలో గుర్తించామని మంత్రి తెలియజేశారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్లు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇచ్చారని హరీశ్ రావు చెప్పారు. ప్రత్యామ్నాయ అటవీ భూములలో అడవులు పెంచేందుకు అవసరమయ్యే నిధులను అంచనా వేసి ఇరిగేషన్ శాఖకు వెంటనే సమర్పించాలని అటవీ శాఖను మంత్రి కోరారు. సీతారామ ప్రాజెక్టులోని అన్నీ ప్యాకేజీలలోనూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని హరీశ్ రావు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతోందన్నారు. ఒక్కో ప్రాజెక్టును వరుసగా పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికలు వేస్తోందని చెప్పారు. ఈ క్రమంలో సీతారామ ప్రాజెక్టు విషయంలో ముందడుగు పడిందని అన్నారు. పూర్వ ఖమ్మం , మహబూబాబాద్ జిల్లాల పరిధిలో సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 6.75 లక్షల ఎకరాల్లో సాగునీటిని అందించేందుకు రూపకల్పన చేశామని మంత్రి హరీశ్ రావు వివరించారు.

పరోక్ష ఎన్నికతో పెత్తందారుల్లకే పట్టం ?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గ్రామ పంచాయతీ సర్పంచ్‌ను పరోక్ష పద్ధతిలో ఎన్నుకునేలా నూతన చట్ట సవరణ చేయాలని భావించడం పట్ల బడుగులు భగ్గుమంటున్నారు. సర్పంచ్‌ను డైరెక్టుగా ఎన్నుకుంటేనా సామన్య ప్రజలు పోటీ చేయగలరు. పరోక్ష విధానం వల్ల భూస్వాములు, పెత్తందార్లకే మేలు చేసేలా ఉంది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి గ్రామ సర్పంచ్ ఎన్నికల విధానాన్ని మార్చి పరోక్ష పద్ధతిలో నిర్వహించాలనే ప్రతిపాదన సరి కాదని, గత ఎన్నికల మాదిరిగానే నిర్వహించాలని బడుగు నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గతంలోనూ సర్పంచ్‌ను పరోక్ష పద్ధతిలో వార్డు సభ్యుల ద్వారా ఎన్నిక చేసేవారని, వార్డు మెంబర్లను డబ్బులు పెట్టి కొనడం, క్యాంపులు నిర్వహించడం, కిడ్నాపులు చేయడం లాంటి ఆరాచక, అక్రమ పద్ధతులకు పాల్పడేవారని, దీంతో బీసీ సంక్షేమం సంఘం అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టించి విజయం సాధించడం జరిగింది. పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిపితే ధనవంతులు, భూస్వాములే ఎన్నికవుతారని, గ్రామాల్లో సర్పంచ్ పదవికి పరోక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సరికాదని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు రేపటానికి పగలు, విద్వేషాలు రగిలి కక్షలు, వివాదాలను ప్రోత్సహించడానికి తావిచ్చినట్లు అవుందని బీసీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నూతన నిర్ణయం వల్ల వారు ఐదేళ్ల పాటు పదవిని కాపాడుకోవడానికే సమయం సరిపోతుందని, దీంతో అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల చట్ట సవరణ చేయడానికి నియమించిన ఉపసంఘం గ్రామాల్లో పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు. పంచాయతీల్లో ప్రత్యక్ష ఎన్నికలకు బదులు పరోక్ష ఎన్నికలు నిర్వహించాలని భావిస్తే మాత్రం అది ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెట్టడానికే దారి తీస్తుందని వెల్లడిస్తున్నారు. గ్రామ సర్పంచు పదవి విలువను దెబ్బదీసే విధంగా, వార్డు మెంబర్స్ ఎన్నిక పెట్టి మెజార్టీ ఆ మెంబర్లలో ఒకరిని సర్పంచుగా ఎన్నుకునే విధంగా పరోక్ష ఎన్నిక పద్ధతి గ్రామ పంచాయతీ విలువలను దిగజారుడు తనానికి నిదర్శనంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన చట్ట రూప కల్పనపై ప్రభుత్వం పునరాలోచించాలని, పార్టీలకతీతంగా ఈ పరోక్ష ఎన్నికలను అందరూ వ్యతిరేకించాలని, దీనిపై తాము పోరాటం చేస్తామని బీసీ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

గ్రూప్-2 సర్వీసు ఉద్యోగాలకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించాలి

- హైకోర్టు స్టే ఎత్తివేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- లేకపోతే పబ్లిక్ సర్వీసు కమిషన్ ముట్టడిస్తాం
- గ్రూప్-2 సెలెక్టెడ్ అభ్యర్థుల సమావేశం హెచ్చరిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రెండు సంవత్సరాల క్రితం 2015-డిసెంబర్ లో గ్రూప్-2 సర్వీసు ఉద్యోగాలకు తెలంగాణా పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు నోటిఫికేషన్ జారీ చేశారు. రెండు సంవత్సరాల రెండు నెలలు గడిచిన ఇంటర్వ్యూలు నిర్వహించకుండా జాప్యం చేస్తున్నారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించడానికి హైకోర్టు స్టే ఎత్తి వేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని గ్రూపు-2 అభ్యర్థుల సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో గ్రూప్-2 సెలెక్టెడ్ అభ్యర్థుల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని హైకోర్టు లో ఉన్న స్టే ఎత్తి వేయడానికి ప్రభుత్వ అడ్వకేట్ల ద్వారా ఒత్తిడి తీసుకరావాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. హై కోర్టు స్టే ఎత్తివేయడంలో అడ్వకేట్ జనరల్ ప్రభుత్వ ప్లీడర్లు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారు. హైకోర్టు స్టే వచ్చి 6 నెలలు గడుస్తున్న ఇంతవరకు స్టే ఎత్తివేయడానికి తగు చర్యలు తీసుకోవడం లేదు. దీని మూలంగా రాత పరీక్షలో సెలెక్టయిన అభ్యర్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గ్రూప్-2 సర్వీసు ఉద్యోగాలకు 5 లక్షల 60వేల మంది పరీక్షలు రాశారని, ఇందులో రాత పరీక్షలో 1032 పోస్టులకు 3 వేలమందిని ఎంపిక చేసి సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేశారు. ఇంతలో కొంతమంది అభ్యర్థులు వైట్ నర్-రాంగ్ బబ్లింగ్ సమస్యలు పైకి రావడంతో కొంతమంది అభ్యర్థులు హై కోర్టులో కేసులు వేసి స్టే తెవడంతో ఇబ్బందులు తలెత్తినట్లు చెప్పారు. ఆరు నెలలు గడుస్తున్న ప్రభుత్వం స్టే ఎత్తివేయడానికి చర్యలు తీసుకోవడం లేదు. దీనిమూలంగా సెలెక్టయిన అభ్యర్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, వెంటనే స్టే ఎత్తివేసి ఇంటర్వ్యూలు నిర్వహించి పలితాలు ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ ర్యాగ అరుణ్, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, భూపేష్ సాగర్, రామలింగం, గీత, జ్యోతి, రాంబాబు, రాజిత, అరుందతి, జయంతి, గోపాల్, విక్రం రెడ్డి, మధుకర్, రవి, పగిళ్ళ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజల ముంగిళ్లకు ప్రజా వైద్యం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజా వైద్యాన్ని మారు మూల గ్రామాలకే కాదు, సామాన్య ప్రజల ముంగిళ్ళ కు తీసుకెళుతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తెలిపారు. సామాజిక డెంటల్ సేవా కార్యక్రమంలో భాగంగా ఈ మొబైల్ డెంటల్ హాస్పిటల్ వాహనాన్ని ప్రారంభిస్తున్నామని మారుమూల గ్రామాలకు ఈ వాహనాన్ని పంపి డెంటల్ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం నెక్లస్ రోడ్డులో మొబైల్ డెంటల్ హాస్పిటల్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనంలో రెండు డెంటల్ ఆపరేషన్ థియేటర్లతో పాటు, ఏసీ సదుపాయం ఇన్ బిల్ట్ గా ఉందన్నారు. డెంటల్ సంబంధ సమస్యలను పరీక్షించి, అవసరమైతే తీసి, తగు చికిత్స అందించే ఏర్పాట్లు అందులో ఉన్నాయని తెలిపారు. ఇద్దరు డాక్టర్లు, సిబ్బంది, పరికరాలు, మందులు వంటివి వాహనంలోనే ఉంటాయని, మారుమూల గ్రామాల్లో ఈ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చాలామంది గ్రామీణులు ఆరోగ్య సమస్యలు విషమించే దాకా పట్టించుకోవడం లేదని, దంత సమస్యలు కూడా ఒక్కోసారి చాలా తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తాయని చెప్పారు. ఈ వాహనం ద్వారా ప్రజల్లో దంత సమస్యల మీద అవగాహన కల్పిస్తామని, గతంలో కాన్సర్ స్క్రీనింగ్ ని గ్రామాల్లో నిర్వహిస్తే అనేక మందికి అ లక్షణాలు బయట పడ్డాయని చెప్పారు. అలాగే ఈ వాహనం ద్వారా పరీక్షలు గ్రామాలకు వెళ్లి చేయిస్తామని, గతంలో దంత సంబంధ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, గడిచిన 59 ఏళ్లుగా డెంటల్ హాస్పిటల్ కి వాహనం దిక్కు లేదన్నారు. ఈ మధ్యే వైద్య విద్యార్థుల కోసం, డెంటల్ విద్యార్థులకు కూడా బస్సులు ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విదంగా మొబైల్ వాహనాలను, బైక్ అంబులెన్స్ లను, రెక్కల వాహనాలను, టీకా బండి లను ప్రారంభించామని మంత్రి తెలిపారు. వచ్చే బడ్జెట్ లో వైద్య రంగ ప్రస్తుత అవసరాలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిధుల అంచనా వేయమని అధికారులను అదేశించినట్లు మంత్రి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

చంద్రబాబు వ్యాఖ్యలు ఆయన చేతకానితనానికి నిదర్శనం

మాజీ ఎమ్మెల్సీ సీ.రామచంద్రయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: విభజన హామీల అమలుకు కేంద్రం సహకరించకుంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్‌నేత, మాజీ ఎమ్మెల్సీ సీ.రామచంద్రయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బాబు మాటలు ఆయన చేతకాని తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేంద్రం అన్ని విధాలుగా సహాయం చేస్తుందని ప్రజలకు ఆశలు కల్పించి, ఇప్పుడెమో కోర్టుకు వెళ్తానని పేర్కొనడం వెనుక అంతర్యమేమిటో చెప్పాలన్నారు. శుక్రవారం రామచంద్రయ్య తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రధాని మోదీ తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, రాష్ట్రం కోసమే బీజేపీ తో చేతులు కలిపానని చెప్పిన బాబు, ఇప్పుడు ఇలా అనడం దారుణమన్నారు. ఓటుకు నోటుకేసులో చంద్రబాబు దొరకడంతో ఆంధ్ర ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. కేంద్రం నుంచి హక్కుగా రాష్ట్రానికి నిధులు రావాల్సి ఉందన్న ఆయన, కేంద్రం దగ్గరికి చేతిలో చిప్పతో వెళ్లాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు తాను తప్పులు చేసి, కేసుల తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంతో, రాష్ట్రంలోని టీడీపీ సర్కార్ తెగతెంపులు చేసుకుంటుందా? అని ప్రశ్నించిన రామచంద్రయ్య, కేంద్రంతో తెగతెంపులు చేసుకుంటేనే రాష్ట్ర ప్రజలు నమ్ముతారన్నారు. 16 నెలల తరువాత ప్రధాని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు అపాయింట్‌మెంట్ ఇస్తే సంబరాలు చేసుకున్నారని, దీంతో బాబు ఎంత బలహీన పడ్డారో తెలిసిపోతుందని చెప్పారు. మోదీతో భేటీ అనంతరం అంతా సానుకులమేనని చెప్పి, ఇప్పుడు కోర్టునాశ్రయిస్తానని చెప్పడంలో అంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

నిధులు మంజూరైన అతీగతీలేని రైల్వే లైన్

నాగర్‌కర్నూల్ ఎంపీ నంది ఎల్లయ్య



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నాగర్‌కర్నూల్ రైల్వే లైన్ కోసం 2016 బడ్జెట్‌లోనే నిధులు మంజూరయ్యాయని స్థానిక ఎంపీ నంది ఎల్లయ్య తెలిపారు. అయినా రైల్వేలైన్‌కు అతీగతీ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో నంది ఎల్లయ్య విలేకర్లతో మాట్లాడుతూ నాగర్ కర్నూల్ రైల్వే లైన్ పనులు చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇప్పటికే ఎనిమిదిసార్లు లేఖలు రాశానని చెప్పారు. రైల్వేలైన్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం నిధులు భరించాల్సి ఉన్నదన్నారు. అయితే ముఖ్యమంత్రి చొరవ తీసుకోకపోవడం వల్ల రైల్వే లైన్ పనులు ఎంతమాత్రం ముందుకు సాగడం లేదని చెప్పారు.

మీ ప్రభుత్వంపై మీరే కోర్టుకా... సిగ్గు చేటు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చంద్రబాబు మరోసారి చేస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. విభజన చట్టంలోని హామీలను కేంద్రం నెరవేర్చకుంటే కోర్టుకు వెళతామని చంద్రబాబు అంటున్నారని, అలా అనడం సిగ్గు చేటని చెప్పారు. నిజంగా న్యాయస్థానాలకు వెళ్లాలనుకుంటే ఆయన బీజేపీతో భాగస్వామ్యం వదులుకోవాలని డిమాండ్ చేశారు. మీ ప్రభుత్వంపై మీరే కోర్టులకు వెళ్లడం ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు అని అంబటి అన్నారు. విభజన చట్టాల హామీలు అమలు చేయాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారని, కేంద్ర, రాష్ట్రాల మీదే ఆ బాధ్యత ఉందని చెప్పారు. ప్రత్యేక హోదా ప్రతిపాదన వస్తే తాము అప్పుడు ఆలోచన చేస్తామని నీతి అయోగ్ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ అన్నారని, ఆయన చెప్పిన మాటలు వింటుంటే అసలు చంద్రబాబు ప్రత్యేక హోదా కోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదని అర్థమవుతోందన్నారు. జాతీయ సగటు ఆదాయం కంటే ఏపీ ప్రజల సగటు ఆదాయం ఎక్కువగా ఉందని చెబుతున్నారని, జీడీపీ పెంచి చూపిస్తున్నారని, అప్పులు తెచ్చుకునేందుకే చంద్రబాబు అలా చూపిస్తున్నారని దుయ్యబట్టారు. నిజంకాకపోయినా ఆదాయం ఎక్కువ చేసి చూపితే ప్రజలకు తీవ్ర నష్టం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా సంకల్ప యాత్ర 66వ రోజు షెడ్యూల్



చిత్తూరు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో కొనసాగుతోంది. 66వ రోజు పాదయాత్రను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొనసాగించనున్నారు. శనివారం ఉదయం సదాశివపురం క్రాస్‌రోడ్డు నుంచి 66వ రోజు పాదయాత్రను వైఎస్ జగన్ మొదలుపెట్టనున్నారు. కుక్కలవారి కండ్రిగ నుంచి వెంకటాపురం, కుమ్మరమిట్ట, మోదుగుపాలెం క్రాస్, కొత్తవీరాపురం, అగ్రహారం, కొబాక, అంజిమేడు క్రాస్, ఏర్పాడు, మేర్లపాక క్రాస్ మీదుగా చిందేపల్లి వరకు కొనసాగనుంది. కొత్తవీరాపురం, మేర్లపాక హరిజనవాడలో వైసీపీ జెండాను జగన్ ఆవిష్కరించనున్నారు. రాత్రికి చిందేపల్లిలో వైఎస్ జగన్ బస చేస్తారు. ఈ మేరకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

కొత్త పంచాయతీలపై 25లోగా ప్రతిపాదనలు పంపండి

- మున్సిపాలిటీలలో చుట్టూర గ్రామాల విలీనం
- తొమ్మిది మంది అధికారులతో కమిటీ
- హరిత హారానికి పక్కా ప్లాన్
- జిల్లా స్థాయి కార్యాచరణప్రణాళికలు
- వారంలోగా అప్‌లోడ్ చేయాలి
- కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు ప్రతిపాదనల వివరాలను ఈ నెల 25 లోగా సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు పై మార్గ దర్శకాలను పంపామని , నూతనంగా ప్రతిపాధించే గ్రామ పంచాయతీలలో 500 జనాభా కంటే ఎక్కువ ఉండాలని ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీల మధ్య 1.5 నుండి 2 కి.మీ. దూరం ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రోఫార్మాలను పంపామన్నారు. ఈ వివరాలకు సంబంధించి హార్డ్ కాఫీ, సాఫ్ట్ కాఫీ, మ్యాప్ లను పంపాలన్నారు. నూతన గ్రామ పంచాయతీల పేర్లకు సంబంధింత స్థానికులతో , స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అంగీకారం పోందాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల సమీపంలో ఉండి పట్టణికరణ లక్షణాలు ఉన్న గ్రామపంచాయతీల విలీనానికి అవకాశం ఉన్న వాటితో పాటు , నగర పంచాయతీలుగా ఏర్పాటు చేసే అవకాశం ఉన్న పంచాయతీలను గుర్తించటానికి జిల్లాలకు 9 మందిని ప్రత్యేక అధికారులను మున్సిపల్ శాఖ ద్వారా నియమిస్తున్నామని, వీరు జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ అధికారులతో చర్చిస్తారని , తగు సలహాలు అందిస్తారని అన్నారు. ఈ విషయమై పట్టణనికరణ , ఆర్థిక కార్యకలాపాలు, విద్య, సాంస్కృతిక సంస్థల ఏర్పాటు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్ కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో గ్రామ పంచాయతీల విలీనం నగర పంచాయతీల ఏర్పాటు సంబంధించి మున్సిపల్ రూల్స్ 2006 లో నియమాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్లకు తెలిపారు. పట్టణికరణ జనసాంద్రత, జనాభ, ఆర్థిక , వ్యాపార కార్యకలాపాలు, లేఔట్ ల అభివృద్ధి , వ్యవసాయేతర కార్యకలాపాలు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ విషయ మై మున్సిపల్ శాఖ ప్రత్యేక అధికారులు తగు సలహాలు అందిస్తారన్నారు.

హరితహారానికి పక్కాప్లాన్: ఈ వర్షాకాలంలో హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వం పక్కా ప్లాన్‌తో ముందుకువెళ్లనుంది. వర్షకాల సీజనులో హరితహారానికి సంబంధించి జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళికలను వెబ్ సైట్ లో వారంలోగా అప్ లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ మిషన్ భగీరథ,భూరికార్డుల ఆధునికరణ, గ్రామపంచాయతీల పునర్విభజన , జిల్లాలలో గణతంత్ర వేడుకల నిర్వహణ మరియు హరితహారం పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ శాఖ స్పెషల్ సి.ఎస్.రాజేశ్వర్ తివారీ, ముఖ్యకార్యదర్శులు అధర్ సిన్హా , సునీల్ శర్మ, రామకృష్ణా రావు, అర్వింద్ కుమార్ , రజత్ కుమార్,వికాస్ రాజ్, కార్యదర్శులు జ్యోతి బుద్ధ ప్రకాష్ , బెనహర్ మహేష్ దత్ ఎక్కా , వాకాటి కరుణ , మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్ డైరెక్టర్ డా. టి.కె.శ్రీదేవి , సి.యం.ఓ, ఓ.ఎస్. డి. ప్రియాంక వర్గీస్ పి.సి.సి.ఎఫ్ పి.కె.ఝూ తదితరులు పాల్గొన్నారు. హరితహారం పై సమీక్షిస్తూ, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో స్థానిక



సంస్థల, పట్టణ అభివృద్ధి సంస్థల ప్రజ ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. వచ్చే సీజన్ హరితహారం కార్యక్రమం విజయవంతం కావడంలో నర్సరిలలో మొక్కల పెంపకం కీలకం అని , ప్రజలు కోరిన మొక్కలను అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. హరితహారం పై జిల్లా కలెక్టర్లు, మండల వారీగా సమీక్ష చేయాలని, నర్సరీలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. గ్రీన్ బ్రీగేడ్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని , అవసరమైతే మరిన్ని బ్రీగేడ్ లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. మొక్కల సంరక్షణ లో గ్రామ పంచాయతీలు బాధ్యత వహించేలా చూడాలని , డి.పి.ఓ, యం.పి.డి.ఓలు చర్యలు తీసుకోనేలా చూడాలని ప్రధాన కార్యదర్శి అన్నారు. పట్టణాలలో మొక్కల పెంపకానికి సంబంధించి రోటరి క్లబ్ , ఎన్.జి.ఓ. లు, సివిల్ సోసైటీల సహకారాన్ని తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి అన్నారు. అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి రజత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల వారీగా వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాల మేరకు హరితహారం ప్రగతిని జిల్లా అధికారులతో సమీక్షించాలన్నారు. ఎవెన్యూ ప్లటేషన్ కు ప్రాదాన్యం ఇవ్వాలన్నారు. హరితహారం విజయవంతంలో స్థానిక ప్రజలను , యంత్రాంగాన్ని భాగస్వాములు చేయాలన్నారు. పండ్ల మొక్కలు , టెకు మొక్కలు తగినన్ని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

రాష్ట్ర రహదారుల వెంట మొక్కలు నాటడానికి అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని , వచ్చే సీజన్ లో మొక్కలు నాటడానికి తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని , ఇప్పటికే నాటిన మొక్కల సంరక్షణకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని రహదారుల భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ అన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు.: రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్లు తగు ఏర్పాట్లను చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించి మార్గ దర్శకాలను సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఇప్పటికే పంపించామని, దానికనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సి.యస్. అన్నారు. జిల్లా స్థాయిలో వేడుకలకు సంబంధించి పరేడ్ గ్రౌండ్ గుర్తింపు, అవార్డుల బహుకరణ, జాతీయ పతాక ఆవిష్కరణ, వివిధ విద్యాసంస్థలలో , గ్రామ, మండల స్థాయిలలో గణతంత్ర వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ను సమన్వయ అధికారిగా నియమించి పరేడ్ రిహార్సల్స్ నిర్వహించాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి అధర్ సిన్హా మాట్లాడుతూ పోలీస్ , రెవెన్యూ , సమాచార పౌర సంబంధాలు, విద్య, అరోగ్య శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలన్నారు. అనాధ ఆశ్రమాలు, వృఎద్ధాశ్రమాలు, ఆసుపత్రులు, జైళ్లు తదితర ప్రాంతాలను సందర్శించాలని అన్నారు. వేడుకలకు సంబంధించి వీడియో, ఫోటో రికార్డులను రూపోందించుకోవాలన్నారు. ప్రసంగంలో రాష్ట్ర స్థాయి లో చేపడుతున్న అభివృద్ధి పథకాల వివరాలు ,విజయాల తో పాటు జిల్లా స్థాయి విజయాల ను , ప్రగతి వివరాలను పోందుపర్చాలన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవడానికి చైనా అంతగా సానుకూలత చూపడం లేదనేందుకు ఆ దేశం నుంచి తాజాగా వెలువడిన ఒక ప్రకటన నిదర్శనంగా నిలుస్తోంది. కొంత కాలం క్రితం భారత్, భూటాన్, చైనా మధ్య గల డోక్లామ్‌పై నెలకొన్న వివాదం పరిష్కారం అయినందుకు మన దేశ నేతలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాని చైనా అలా భావించడం లేదు. డోక్లామ్ వివాదాన్ని చైనా మళ్లీ తెరపైకి తెచ్చింది. డోక్లామ్ తమ దేశ భూభాగమేనని, అందులో చేపట్టిన నిర్మాణ పనులు చట్ట ప్రకారమే జరుగుతున్నాయని చైనా ప్రకటించింది. ఇటీవల డోక్లామ్‌లో చైనా పూర్తి స్థాయి సైనిక సముదాయాన్ని నిర్మిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్మాణ పనులను చైనా సమర్థించుకుంది. పైగా ఇవి చట్టబద్ధంగానే జరుగుతున్నాయని చెప్పుకొస్తోంది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లు కాంగ్ స్పందించారు. ‘డోక్లామ్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది. డోక్లామ్ చైనాకు చెందినదే. అందులో ఎటువంటి వివాదమూ లేదు. ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించే సైనికులు, ప్రజలు నివసించేందుకు వీలుగా చైనా నిర్మాణాలు చేపడుతోంది. భవిష్యత్తులో డోక్లామ్ ప్రాంతంలో రోడ్డు నిర్మిస్తాం. ”

డోక్లామ్‌ను మళ్లీ తెరపైకి తెచ్చిన చైనా

సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవడానికి చైనా అంతగా సానుకూలత చూపడం లేదనేందుకు ఆ దేశం నుంచి తాజాగా వెలువడిన ఒక ప్రకటన నిదర్శనంగా నిలుస్తోంది. కొంత కాలం క్రితం భారత్, భూటాన్, చైనా మధ్య గల డోక్లామ్‌పై నెలకొన్న వివాదం పరిష్కారం అయినందుకు మన దేశ నేతలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కాని చైనా అలా భావించడం లేదు. డోక్లామ్ వివాదాన్ని చైనా మళ్లీ తెరపైకి తెచ్చింది. డోక్లామ్ తమ దేశ భూభాగమేనని, అందులో చేపట్టిన నిర్మాణ పనులు చట్ట ప్రకారమే జరుగుతున్నాయని చైనా ప్రకటించింది. ఇటీవల డోక్లామ్‌లో చైనా పూర్తి స్థాయి సైనిక సముదాయాన్ని నిర్మిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్మాణ పనులను చైనా సమర్థించుకుంది. పైగా ఇవి చట్టబద్ధంగానే జరుగుతున్నాయని చెప్పుకొస్తోంది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లు కాంగ్ స్పందించారు. ‘డోక్లామ్ విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది. డోక్లామ్ చైనాకు చెందినదే. అందులో ఎటువంటి వివాదమూ లేదు. ఆ ప్రాంతంలో గస్తీ నిర్వహించే సైనికులు, ప్రజలు నివసించేందుకు వీలుగా చైనా నిర్మాణాలు చేపడుతోంది. భవిష్యత్తులో డోక్లామ్ ప్రాంతంలో రోడ్డు నిర్మిస్తాం. ఇది చట్టబద్ధంగానే జరుగుతోంది. భారత భూభాగంలో ఆ దేశం నిర్మాణ పనులు చేపడితే దానిపై చైనా ఎటువంటి వ్యాఖ్యలు చేయదు. అదే విధంగా మా దేశ భూభాగంలో నిర్మాణ పనులు చేపడితే వేరే దేశాలు ఏమీ మాట్లాడవని ఆశిస్తున్నాం’ అని కాంగ్ చెప్పారు. డోక్లామ్ వివాదాస్పద ప్రాంతమని ఇటీవల భారత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్ స్పందించారు. ‘భారత దళాలు సరిహద్దును దాటి వచ్చినట్లు ఆ దేశ సీనియర్ మిలిటరీ అధికారి గుర్తించారు. ద్వైపాక్షిక చర్చల ద్వారా డోక్లామ్ సరిహద్దు వద్ద నెలకొన్న ఉద్రిక్తత చల్లారింది. దీని వల్ల భారత్ గుణపాఠం నేర్చుకుంటుందని మేము ఆశిస్తున్నాం. ఇటువంటివి భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉంటాయని భావిస్తున్నాం’ అని కాంగ్ పేర్కొన్నారు. గత ఏడాది డోక్లామ్ వద్ద భారత్, చైనా బలగాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడిన చోటుకు దగ్గరలోనే చైనా సైన్యం కాంక్రీటు పోస్టులను, ఏడు హెలిప్యాడ్‌లను, కందకాలను ఏర్పాటు చేసిందని, సాయుధ వాహనాలను మోహరించిందని ఇటీవల ఆ దేశ పత్రిక కథనాన్ని ప్రచురించింది. భూటాన్ తనదిగా చెబుతున్న ప్రాంతంలోనే చైనా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు తెలుస్తోంది. భారత్- భూటాన్- చైనా కూడలి వద్ద డ్రాగన్ చేపట్టిన రహదారి నిర్మాణ పనులను భారత బలగాలు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీనితో ఉభయ దేశాల మధ్య రెండున్నర నెలల పాటు ప్రతిష్టంభన నెలకొంది. రెండు దేశాల దౌత్యపరమైన చర్చలతో ఆగస్టులో ఈ వివాదం సద్దుమణిగింది.

వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి)పై ఉభయ దేశాలు చర్చలు ప్రారంభించాలని భారత్ గతంలో చేసిన ప్రతిపాదనలను చైనా తోసిపుచ్చినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవాధీన రేఖపై ఇప్పటి వరకూ చైనా బహిరంగంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు. కాని చైనా విదేశాంగ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఆసియా వ్యవహారాలు) హంగ్ జైలియాన్ భారత్ ప్రతిపాదనలపై నోరు విప్పారు. ఎల్‌ఏసి ప్రాంతంలో ఇరు దేశాలు ఏ విధంగా నడచుకోవాలో ముందుగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ విధంగా చైనా నుంచి వ్యాఖ్యలు రావడం భారత్‌కు మింగుడు పడని విషయమే. భారత్ చైనాల మధ్య నాలుగు వేల కిలో మీటర్ల వాస్తవాధీన రేఖ సరిహద్దు ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌లో దాదావు 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం, అలాగే జమ్మూ, కాశ్మీర్‌లోని 38 వేల చదరపు కిలో మీటర్ల భూభాగం తనదేనని చైనా వాదిస్తున్నది. ఇటువంటి అన్ని సమస్యలపైనా ఇప్పటికి 18 సార్లు రెండు దేశాల మధ్య అధికారుల స్థాయి చర్చలు జరిగాయి.

అయితే పరిష్కారం కనిపించలేదు. 4057 కిలో మీటర్ల సరిహద్దుపై ఇప్పటికైనా చర్చలు జరపాలని భారత్ భావిస్తున్నది. గత 60 సంవత్సరాలుగా ఉన్న ఈ వివాదాలు అంత త్వరగా, సులభంగా పరిష్కారం అయ్యే అవకాశం లేదని మనకూ తెలుసు. అయితే చర్చలు జరిపేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే భారత్ ఈ మేరకు చొరవ చూపుతున్నది. సరిహద్దు వివాదం ఉభయ దేశాలను తీవ్రంగా వేధిస్తోందని, దీని వల్ల సరిహద్దు సమీపంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో తరచుగా అనిశ్చిత పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఈ ప్రాంతాల్లో వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్‌ఏసి) ఎక్కడ ఉందన్న దానిపై ఉభయ పక్షాలకు సరైన అవగాహన లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ప్రధాని నరేంద్ర మోడీ ఏడాది క్రితం చైనా పర్యటన సందర్భంగా పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత్ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఎల్‌ఏసిపై ఉభయ దేశాలు స్పష్టమైన అవగాహనకు రావలసిన అవసరం ఉందని మోడీ సూచించారు కూడా.

1962లో ఉభయ దేశాల మధ్య జరిగిన యుద్ధం తరువాత సంబంధాలు పూర్తిగా చెడిపోయాయి. యుద్ధం ముగిసిన దశాబ్దం తరువాత సంబంధాలు మెరుగుపరచుకునేందుకు భారత్ ప్రయత్నించినా వాటిని చైనా తృణీకరించింది. భారత్, రష్యా మధ్య అత్యంగ గాఢమైన మైత్రి కొనసాగుతున్న సమయంలో చైనా ఒక అడుగు ముందుకు వేసి అమెరికా, పాకిస్తాన్ మధ్య కుదిరిన ఒప్పందాలకు అనుగుణంగా వ్యవహరించింది. చైనా వ్యవహారాన్ని ఒక కంట కనిపెడుతూ దాన్ని ఎదుర్కొనేందుకు 1971 ఆగస్టు 8న అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ రష్యాతో సహకార ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దానితో చైనా దూకుడుకు కళ్లెం వేయగలిగినా రెండు దేశాల మధ్య సంబంధాలు కనిష్ఠ స్థాయిలోనే సాగాయి. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ చైనా పర్యటనకు వెళ్లి రెండు దేశాల మధ్య సఖ్యత సాధించేందుకు కృషి చేశారు కానీ ఏ మాత్రం వీలు కలగలేదు. ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కూడా చైనాతో సంబంధాల కోసం ఒక అడుగు ముందుకు వేశారు. ఉభయ దేశాల మధ్య అగ్ర నేతల పర్యటనలు సాగాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చైనా కంపెనీల నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించిన నరేంద్ర మోడీ భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతూ వచ్చాయి.

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భారత్ పర్యటనకు వచ్చినా, భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లినా ఉభయ దేశాల మధ్య కీలక సమస్యలపై మాత్రం ఇంకా మౌనం రాజ్యమేలుతూనే ఉండడం శోచనీయం. పరిష్కారం దొరకని ఒకటి రెండు సమస్యలను మరింతగా పెంచుకుని సమరానికి దిగడం కన్నా పరిష్కారం దొరికే సమస్యలపై ముందు దృష్టి పెట్టి సానుకూలత ఏర్పరచుకోవాలనేది ఆధునిక దౌత్య నీతి. ఆ నీతి ప్రకారమే భారత్ నడచుకుంటున్నది. అయితే, దీనిని చైనా అలుసుగా తీసుకుంటున్నదేమో అర్థం కావడం లేదు.

‘దేశం’ వీడేందుకే విలీన ప్రతిపాదన

ఎం.రాంగోపాల్
హైదరాబాద్- 9032340123

- వ్యూహాత్మకంగా వ్యవహరించిన మోత్కుపల్లి
- రాజ్యసభ సీటు ఇచ్చేందుకు తెరాస సిద్ధం
- పనిలో పనిగా దేశంని భూస్థాపితం చేసే యోచన
- శాసనసభా పక్షాన్ని గులాబి దళంలో కలిపేసిన సభ్యులు
- ఇక తెలంగాణలో దేశం శకం ముగిసినట్టేనా



తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు పార్టీ వ్యవస్థా పక అధ్యక్షుడు ఎన్‌టిఆర్ వర్ధంతిస ందర్భంగా నివాళులర్పించి, సమాధి సాక్షిగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీని మూసేసి తెలంగాణ రాష్ట్ర సమితిలో విలీనం చేయాలంటూ చేసిన ప్రతిపాదనలు ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఎంతో కాలంగా గవర్నర్ పదవిని చంద్రబాబు ఇప్పిస్తాడని, రాష్ట్ర రాజకీయాలకు దూరంగా ఉన్న మోత్కుపల్లి ఈ మధ్య అడపాదడపా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీర్ భవన్‌లో కనిపించి మీడియాతో పిచ్చాపాటికే పరిమితమయ్యారు. అయితే ఎన్టీఆర్ వర్ధంతి నాడే మోత్కుపల్లి బాంబు పేల్చడం వ్యూహాత్మకంగానే కనిపిస్తోందని తెలుగుదేశం శ్రేనులు చెప్తున్నాయి. గవర్నర్ పదవి ఇక హుళక్కే అనే బాధను దిగమింగుకోలేక చేసినట్లు కనిపిస్తోందన్న చర్చ ఇప్పుడు పార్టీలో ఊపందుకుంది.

మోత్కుపల్లి సంచలన కామెంట్స్ వెనక టీఆర్ఎస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష ఉందంటూ చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది. నిజానికి తెలంగాణలో టీడీపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందన్నది వాస్తవమే. గత మూడేళ్లుగా టీడీపీలోని కీలక నేతలంతా గులాబీ కండువా కప్పుకుని చేరిపోతున్న సమయంలోనే మోత్కుపల్లి రానున్న రోజుల్లో తెలంగాన రాష్ట్రసమితితో పొత్తు పెట్టుకోబోతున్నట్లు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసారు. ఈ విషయంలో అప్పటి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఖండించినా పదే పదే ఇదే మాటలు మీడియా ముందు చెప్పడంతో పాటు కేసీఆర్ పేరెత్తితేనే ఎగిరి పడే మొత్కు పల్లి ధోరనిలో మార్పొచ్చింది. సాధారణ డిమాండ్‌లు మినహా పెద్దగా విమర్శలు చేయటం మానేయటం కూడా పార్టీలో చర్చ జరిగింది. ఇదంతా చంద్రబాబు చొరవతోనే జరుగుతోందన్న భావన కూడా సర్వత్రావినిపిం చింది కూడా.


వాస్తవానికి తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి బలమైన పార్టీ కేడర్ ఉంది. పార్టీకోసం పనిచేసే లక్షలాది కార్యకర్తలు కూడా ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కూడా తెలంగాణలో టీడీపీ సత్తా చాటింది. దాదావు 40 లక్షల ఓట్లు ఆ పార్టీకి వచ్చాయంటే అందంతా క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ చేసిన కృషే. ఇప్పటికీ పార్టీని నేతలు వీడిపోయినా కార్యకర్తల బలం మాత్రం ఉన్న పార్టీగా ఇప్పటికీ పేరుంది. అయితే రాష్ట్రం విడిపోయాక తెలంగాణ తెలుగుదేశం పార్టీ అని పేరుపెట్టుకున్నా దాన్ని ఆంధ్రా పార్టీగా తెలంగాణ రాష్ట్రసమితి నేతలు ముఖ్యంగా కేసీఆర్ చేసిన ప్రచారం ఫలించింది. ఈ క్రమంలోనే ఆయన టిడిపిని చీల్చేయటం ద్వారానే గులాబి పార్టీకి తగినంత బలం సమకూర్చుకునే వీలుందని గ్రహించి, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలుగుదేశం శాసనసభ్యులకు, సీనియర్లకు, నేతలకు, స్థానిక నాయకత్వంకూ గాలం వేయటం ప్రారంభించారు. వరుసగా పార్టీని వీడుతున్న నేతలు ఎక్కువవుతున్నా చంద్రబాబు పట్టించుకోకపోవటంతో ప్రజలు సైతం తెలుగుదేశం పార్టీ కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైన పార్టీగా గుర్తించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో సయితం టీడీపీ కుదేలయిపోయింది. స్వయంగా చంద్రబాబు వచ్చి ప్రచారం చేసినా ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి స్థిరపడినవాళ్లు సైతం దేశం కూడా ఓట్లు వేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ విషయం చంద్రబాబు తొలినాళ్లలోనే గ్రహించినా,. పైకి గాంభీర్యం ప్రదర్శిస్తు ముందుకు సాగారు. దీనికి తోడు తెలంగాణ శాసనమండలికి జరిగిన ఎన్నికలలో ఓటుకి నోటు కేసు చంద్రబాబుని చాలా ఇబ్బంది పెడుతోంది. ఈ క్రమంలోనే కేసీఆర్ పై విమర్శలు కూడా తగ్గించుకోవాల్సి వచ్చిందన్నది తెలుగుదేశం పార్టీ నేతలే చెపుతారు. చివరాఖరికి టీటీడీ విషయాలను చూసే తన కుమారుడు పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను కూడా ఎపి శాసనమండలికి ఎంపిక చేసి మంత్రివర్గంలోకి చేర్చుకోవటంతో ఇక్కడ సైకిల్ గాలి పూర్తిగా తీసేసినట్టయ్యింది.

ఈ క్రమంలోనే తెలంగాణలో టీడీపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతోందన్న విషయాన్ని చంద్రబాబు నాయుడు దృష్టికి పదే పదే రేవంత్ రెడ్డి లాంటి నేతలు తీసుకెళ్లినా, చేద్దాం... చూద్దాం అన్న హామీలు తప్ప బాబు తెలంగాణ తెలుగుదేశం పార్టీ వ్యవహారాలపై పెద్దగా దృష్టి పెట్టింది లేదు. ఈ క్రమంలోనే వరుసగా టీఆర్ఎస్ గూటికే టీడీపీ నేతలంతా చేరిపోతుండగా ఆ సాంప్రదాయానికి రేవంత్ రెడ్డి చెక్ పెట్టి కాంగ్రెస్ లో చేరిపోయారు. తనతో పాటు సీతక్క, అరికెల నర్సారెడ్డి, బోడ జనార్ధన్ లాంటి వాళ్లని సైతం కాంగ్రెస్ గూటికి చేరేలా చూసారాయన.

ఈ దశలోనే ఏడాదిన్నర కాలంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కి రాని చంద్రబాబు రేవంత్ రెడ్డి పార్టీని వీడిన తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చి పార్టీ నేతలకు, క్యాడర్ కు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో కూడా మెత్కుపల్లి లాంటి నేతలు పొత్తుల గురించి ప్రస్తావించగా, పొత్తులనేవి ఎన్నికల ముందు తీసుకునే నిర్ణయమని, ఇప్పటికిప్పుడు చెబితే అది వ్యూహం కాదని నర్మగర్భంగా తేల్చి చెప్పారు. ఆపై అడపాదడపా ఆయన హైదరాబాద్ వచ్చినా తన కుటుంబసభ్యులతో గడువుతుంటారు. ఇటీవల కొందరు టీటీడీపీ నేతలు చంద్రబాబుతో తెలంగాణలో పార్టీ బలోపేతంపై చర్చిస్తూ, బస్సు యాత్ర చేయాలని కోరారు. అయితే ఇందుకు ప్రస్తుత తరుణంలో ఇది సరికాదంటూ తిరస్కరించినట్లు సమాచారం. దీంతో తెలంగాణలో టీడీపీని గట్టెక్కించడం ఇక అసాధ్యమని తెలుసుకున్న తర్వాత పేరున్న నేతలంతా తలోదారి చూసుకుని అటు టిఆర్ఎస్‌లోనూ, కాంగ్రెస్‌లోనూ చేరిపోయారు. ఇక మిగిలిన నలుగురైదుగురు నేతలపైనా ఇప్పటికే కెసీఆర్ దృష్టి కేంద్రీకరించి ఆ పార్టీ నేతలతో సంప్రదింపులు ప్రారంభించినట్లు కనిపిస్తోంది. ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఎప్పుడు పార్టీని వీడతారో తెలియని పరిస్థితి. ఈనేపథ్యంలో మోత్కుపల్లి వ్యాఖ్యల వెనక కొందరు పెద్దల హస్తం ఉందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

ఈ క్రమంలోనే మోత్కుపల్లి విలీన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. తన సహజమిత్రుడి పార్టీలో విలీనం చేయడానికి ఇబ్బందేమిటని ప్రశ్నించారు. మోత్కుపల్లి వాదనతో మరికొందరు నేతలు కూడా ఏకీభవిస్తున్నారు. విలీనం అని వత్తిడి తెస్తే కనీసం అధికార పార్టీతో పొత్తుపెట్టుకుంటే కొన్ని సీట్లయినా దక్కించుకోవచ్చన్నది టీటీడీపీ నేతలవ్యూహంగా కన్పిస్తోందన్న వాదనా లేకపోలేదు. అయితే తెలుగుదేశం పార్టీ తరపున గవర్నర్ గిరి తనకు ఖాయమని అనుకుని ఇన్నాళ్లు ప్రచారం చేసుకున్న మోత్కుపల్లి ఆశలపై నీళ్లు జల్లటంతో తనుకూడా తెలంగాణ రాష్ట్రసమితిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న క్రమంలోనే పార్టీని వీడేందుకు వీలుగా టీఆర్ఎస్‌తో ఓ అవగాహనకు వచ్చారని అక్కడ నుంచి సంకేతాలు వచ్చాకనే కామెంట్స్ చేశారని మరోవాదన వినిపిస్తోంది. వాస్తవానికి తెలంగాణలో బలమైన వర్గంగా ఉన్న మాదిగలు టీఆర్ఎస్ కు దూరంమైపోయాయి. మాదిగల విశ్వాసాన్ని చూరగొనేందుకు టీఆర్ఎస్ సర్కారు చేస్తున్న ఏ ప్రయత్నం సఫలం కాలేక పొందలేకపోయింది. పైగా ఆ వర్గానికి చెందిన నేత ఉపముఖ్యమంత్రి రాజయ్యను పదవినుంచి తొలగించడం, ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగను రెండుసార్లు జైలుపాలు చేయడంతో మాదిగలు కేసీఆర్ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నది నిజం. అలాగే దళితులకు మూడెకరాల భూమి పంపిణీ లో ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు కేసీఆర్ ప్రభుత్వాన్ని చుట్టు ముడుతున్న క్రమంలో అదే సామాజిక వర్గంకు చెందిన మొత్తుపల్లిపై దృష్టి సారించినట్లు సమాచారం. రాజ్యసభకు పంపుతామన్న స్పష్టమైన హామీ అందటం వల్లనే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో మోత్కుపల్లికి రాజ్యసభ సీటు ఇచి మాదిగవర్గాన్ని దరిచేసుకోవాలని చూస్తున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో మోత్కుపల్లి వ్యాఖ్యలపై చంద్రబాబు ఎలా స్పందిస్తారో చూడాలి. ●

ఆంధ్రుల ఈతి బాధలు కేంద్రం నీతి బోధలు



డా. డి.వి.జి. శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు,
పార్వతీపురం, విజయనగరం జిల్లా

నీతి ఆయోగ్ పేరుని నీతి బోధల ఆయోగ్ గా మార్చడం మేలు. దేశాన్ని మేలిమలువు తిప్పగల ప్రణాళికల్ని రచిస్తారని, ఉన్న ప్రణాళికా సంఘాన్ని పీకేసి మరీ నెలకొల్పబడిన సంస్థ, ఆ పని ఎంతవరకూ చేస్తుందో తెలీదు గానీ అడక్కుండానే సలహాలు మాత్రం ఇచ్చేస్తుంది. తమ ఈతిబాధల కన్నాఆ అర్ధంపర్ధం లేని నీతిబోధలే ఎక్కువగా బాధపెడుతున్నాయి, ముఖ్యంగా మన రాష్ట్రానికి.

నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటుని చూసి తేల్చేశారు- ఇంక ఈ రాష్ట్రానికి ఎలాంటి చేయూతలు అవసరం లేదని. పైగా జోకేశారు- హైద్రాబాద్లో ఉన్న నలభై శాతం మంది ఆంధ్రులు ఈ రాష్ట్రానికి వచ్చేస్తే రాష్ట్ర ఆర్ధిక పరిస్థితికి తిరుగుండదని. ఎంత అసందర్భమైన అపహాస్యమిది! అమెరికాలో సెటిలైన వారి గురించి ఇంకా ఏమీ అనలేదు. అది కూడా కలిపేస్తే రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిన పన్నుల వాటా కూడా ఎత్తేయొచ్చు మరి.


గ్రామీణ ప్రాంతాల్లో నగదు రహిత లావాదేవీల్ని ప్రోత్సహించడం ద్వారా ఆర్ధికాభివృద్ధి సాధించమని ఉచిత సలహా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పండగ సీజనంతా ఏటీఎంలు మూగబోయింది బహుశా ఇందుకేనేమో? నగదు అందుబాటు తగ్గించి అందరూ చచ్చినట్టు డిజిటల్ వైపు మళ్లేలా చేసే వ్యూహంలోని భాగమేమో? అలా అయితే ఆ తరహా లావాదేవీలపై అదనవు సుంకాలు వేసి, ప్రజల్ని దోచుకోవడమెందుకు?

సరే! ఇక రాష్ట్రం గురించి, రాష్ట్ర పర్యటనలోనే స్పష్ట పరిచారు-ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, అన్ని రాష్ట్రాలతో సమానంగానే కేంద్రం వ్యవహరిస్తుం దని. అదనంగా ఉచిత సలహాలు మినహా నగదు గానీ, గ్రాటులు కానీ తమ నుంచి ఉండబోవని చెప్పడమే ఈ వ్యాఖ్యల సారాంశంగా కనిపిస్తోంది. విభజన చట్టం దఖలు పరిచిన నష్టపరి హారాలూ, ఆర్థిక వెసులుబాట్లూ, హక్కులూ రాష్ట్రం పొందిన తరువాతే ఈ మాటలు మాట్లాడాలి. ప్రత్యేక హోదాలైనా, ప్యాకేజీ లైనా మన రాష్ట్రానికి నష్టపరిహారం క్రిందే లెక్క. అరవై శాతం పన్నుల వాటా ఉన్న రాజధానిని కోల్పోయి, రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయినందువల్లనే ఈ చేయూత కోరడమైంది.’

తీసుకున్న బాకీ తీర్చరా బాబూ, అని అడిగితే , నీకేం బాసూ, ఇప్పుడే బిర్యానీ తిన్నావు కదా, డబ్బులేం చేసుకుంటావు’ అని వేళాకోళం ఆడినట్టుంది పరిస్థితి. ఏతావాతా తేలిందేమిటంటే ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన హక్కులపై నీతి ఆయోగ్ కి కానీ, కేంద్రానికి గానీ సద్భావన, స్పష్టత లేవని. 'ఇవి మా హక్కులంటూ' ఒప్పించ లేని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం. రాజకీయ వైఫల్యం.

బాబాల బురిడీకి నేతల బలి

- జ్యోతిష్యం వేదాలలో ఒక భాగమే
- మంత్ర, తంత్ర, యంత్రాల పేరుతో మోసాలు
- సామాన్యుల పాలిట శాపమవుతున్న జాతక పిశాచి
- మూఢ నమ్మకాల చట్టం అమలు ఎక్కడ
- రాష్ట్ర మంత్రి అచ్చన్న కూడా బాధితుడు కావటం విశేషం



నార్నెవెంకటసుబ్బయ్య
అధ్యక్షుడు, హేతువాదసంఘం .

ఫిలడెల్ఫియా (పెన్సిల్వేనియా, అమెరికా) లో ఇప్పుడు జ్యోతిష్యం చెప్పడం నేరం. ఒక డజను పైనే పిచ్చి వైద్యులు, జ్యోతిష్యులు, చిలక శాస్త్రజ్ఞుల దుకా ణాలు మూయించినా అక్కడక్కడా కనిపిస్తునే ఉంటాయి. మరోఆసక్తికరమైన విషయమేమంటే గత 30 సంవ త్సరాలుగా ఈ వృత్తిని నిషేధించినా, ఈ వృత్తి లో ఉన్నవారిని మాత్రం ఖైదు చెయ్యక తప్పదని అక్కడి అధికారులు హెచ్చరి స్తుండటంతో దాదాపుగా తగ్గి పోయిందనే చెప్పాలి. విదేశాలలో పరిస్థితి ఇలా ఉంటే ఇక గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో ఈ హస్త సాముద్రికం, వైదీశ్వరం(తమిళ నాడు)నాడీ జ్యోతిష్యం, జాతకం, కుజ దోషం, సర్ప దోషం వగైరాలపై నమ్మకం దిన దిన ప్రవర్ధమాన మౌతుండటం ఆందోళనకరం. అందునా మన ఆంధ్ర దేశాన సర్ప దోష నివారణకై శ్రీ కాళహస్తి లో పూజలు చేసే ప్రముఖుల చాయా చిత్రాలు దిన పత్రికలలో తరచుగా మనం చూస్తూనే ఉన్నాం. సర్ప దోషస్తులకు ఇప్పుడు ఒక శుభవార్త. పెద్ద కాకాని (గుంటూరు జిల్లా)లో కూడా ఇప్పుడు సర్పదోష నివారణ పూజలు లభ్యమవుతున్నాయి. ఇక విజయనగరంలో జిల్లాలోనూ ఆన్‌లైన్‌లోనూ పూజలు చేసేస్తామంటూ మోసగాళ్లు రంగంలోకి దిగటం, అవసరమైతే హత్యలు చేసేందుకు కూడా సిద్దమై, బెదిరింపులు చేటం చూస్తుంటే జ్యోతిష్యం ముసుగులో సామాన్యులేకాదు రాష్ట మంత్రులు కూడా పడి లక్షలలోఅర్పించుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. వివాహ సందర్భంలో ఈ జాతకాలపై నమ్మకం తీవ్ర ప్రభా వాన్ని చూపిస్తోంది.

అబ్బాయి, అమ్మాయి ఇద్దరు మంచి హోదా, సంపాదన గల ఉద్యోగాలలో ఉన్న ప్ప టికీ, ఒకరికి మరొకరు బాగా నచ్చినప్పటికీ కేవలం జాత కాలు కలవలేదనే కారణంగా వివాహ ప్రతిపాదనలు రద్దవుతున్నాయి. జాతకా లలొ అత్యధికంగా 29 వచ్చిన జంటలు మనస్పర్ధల కారణంగా విడిపోతున్నా రు. వశిష్ట మహర్షి పెట్టిన దివ్య ముహూర్తంలో పెళ్ళి చేసుకున్న సీతా రాములు జీవితంలో పెక్కు కడగళ్ళ పాలయ్యారు. వీటికి కారణం పూర్వ జన్మ కర్మ ఫల మన్నారు. జ్యోతిష్యం పేరుతో, వాస్తుపేరుతో, రంగురాళ్లపేరుతో, సంఖ్యాశాస్త్రం పేరుతొ ,రుద్రాక్షల పేరుతొ, అష్టలక్ష్మియంత్రాలపేరుతో రకరకాలుగా మోసం చేసేవారిని అరెస్టుచేసి తగుచర్యలు తీసుకోవాలి. 2016 డిసెంబరు 23 న కేంద్ర ప్రభుత్వము దేశవ్యాప్తంగా మూఢనమ్మకాల నిరొధకచట్టం తెచ్చేందుకు సలహాలు అడిగిందన్న విషయం కూడా ప్రజలు గుర్తెరగాలి. జ్యోతీష్యం రుగ్వే దంలోని భాగమే. ఇది గణిత శాస్త్రం, గ్రహాల స్థితిగతుల పై ఆధార పడి ఉంది. తర తరాలుగా నవగ్రహాలు ఉన్నాయనీ, బిడ్డ జన్మించిన సమయంలో వాటి గృహ స్థితి బట్టి బిడ్డ జన్మ కుండలి, భవిష్యత్తూ చెవుతున్నారు పండితులు. అల్లుడు దశమ గ్రహమని కవులు చమత్కరించిన సమయంలో శాస్త్రజ్ఞులు మరో గ్రహాన్ని నిజం గానే కనుగొనటం జ్యోతిష్య పండితులకు మింగుడు పడటం లేదు. జ్యోతిష్యం శాస్త్రమని నొక్కి వక్కాణిస్తున్న సమయంలో కొత్తగా కనుగొన బడిన గ్రహం వీరికి దీటైన సవాలయింది. పూర్వజన్మలున్నాయని, వాటిపై పరిశోధనలు చేసి కనుగొన్నామని శాస్త్రజ్ఞులు చెప్పారు. ఇవన్నీ అభూత కల్పనల ని ఇటీవల పరిశోధనల ఫలితాలు వెల్లడిస్తున్నాయి. ఆ మధ్య ఓ ఊరిలో జ్యోతిష్యుడ్ని, కుక్క కరవడం, పెద్ద వార్తయ్యింది. ఆ వీధికి వెళితే, కుక్క కరుస్తుందని, అందరికీ జ్యోతిష్యం చెప్పే పండితుల వారికి ఎలా తెలియలేదు అని.

జ్యోతిష్యంపేరుతో కేడీగాళ్లు జనం మీదపడి మోసంచేస్తున్నా కూడా ప్రభుత్వాలుపట్టించుకోనందున వాళ్లు ఈరోజు మంత్రులనుసైతం వదిలి పెట్టలేదు. ఇకసామాన్యులేక లెక్కావాళ్ళకి? సాక్షాత్తు ఒకరాష్ట్ర కేబినెట్ మంత్రి అచ్చంనాయుడుని బురిడీకొట్టించారు. సామాన్యుడు ఒకలెక్కా !ఇప్పుడైనా ఇలాంటివారిపై చర్యలు తీసుకోవాలి. జ్యోతిష్యం ఒక అబద్ధం. బూటకం. మోసం. 1975 లోనే వివిధ రంగాలలోని 192 మందిశాస్త్రజ్ఞులు జ్యోతిష్యం అబద్ధమని, ప్రపంచంలో ఇంతవరకు అది శాస్త్రమని రుజువు కాలేదని ప్రకటిం చారు. వారిలో 17 మంది నొబెల్ బహుమతిగ్రహీతలున్న విషయాన్ని గుర్తుం చుకోవాలి. కనుక మంత్రులను సైతం మోసంచేసే ఈరకమైన మోసాలను ఆ చట్టంలోచేర్చి ప్రజలను మోసకారులనుండి ప్రభుత్వం కాపాడాలి. అంతేకాదు జ్యోతిష్యం గాడివల్ల మోసపోయి 80 లక్షలు పోగొట్టుకున్న అచ్చం నాయుడు అసలు ఎమిజరిగిందో, పూర్తిగా ప్తజలకుచెప్పాలి. ఇకనైనా ప్రజలు చైతన్యవంతులై మోసకారులపట్ల జాగ్రత్తగా ఉండడానికి అవకాశముంటుంది. ●

చరిత్రలో ఈరోజు

జనవరి 20

జననాలు
1907: బందా కనకలింగేశ్వరరావు, నాటక ప్రయోక్త
1920: బి.విఠలాచార్య సినీ డైరెక్టర్
1940: కృష్ణంరాజు, తెలుగు నటుడు, రాజకీయవేత్త.
1960: విజయ నరేష్, తెలుగు చిత్రాలలో హాస్య నటుడు
మరణాలు
1900: పరవస్తు వెంకట రంగాచార్యులు, సంస్కృతాంధ్ర కవి
1988: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, స్వాతంత్ర్య సమర యోధుడు.
2008: సయ్యద్ హుసేన్ బాషా, నాటక,చలనచిత్ర నటుడు. కవి.
2016: సుబ్రతా బోస్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాకు పార్టీ ఎంపీ

పరవస్తు వెంకట రంగాచార్యులు


పరవస్తు వెంకట రంగాచార్యులు (మే 22, 1822 - జనవరి 20, 1900) సంస్కృతాంధ్ర పండితుడు, ప్రముఖ తత్వవేత్త, తెలుగు కవి. తర్కము, వ్యాకరణాలలో నిష్ణాతుడు. విశాఖపట్నం లోని గ్రంథ ప్రదర్శిని నిర్వాహకులు. ఎనిమిదేళ్ల వయసులోనే సంస్కృతములో 'కుంభకర్ణ విజయము' అనే కావ్యమును రచించాడు. అన్నింటి కంటే మించి ఈయన శతావధానములో నిష్ణాతుడై మహా మహోపాధ్యాయ అన్న బిరుదు పొందాడు. తెలుగు సాహిత్యములో శ్రేష్ఠగ్రంథాలుగా ఎన్నదగిన కమలిని కలహంసము, వేద రహస్యము, మంజుల నైషదములను రచించాడు. తెలుగు వాఙ్మయము వ్యాపనకు ఈయన సలిపిన కృషి అత్యంత ప్రశంసనీయం. భారతదేశములో క్రైస్తవ మత బోధనలను వ్యతిరేకించాడు. హిందూ తత్వము. సంస్కృతులకు గట్టి మద్దతు నిచ్చాడు.

బందా కనకలింగేశ్వర రావు



బందా కనకలింగేశ్వరరావు (జనవరి 20, 1907- డిసెంబరు 3, 1968) సుప్రసిద్ధ రంగస్థల, సినిమా నటుడు, నాటక ప్రయోక్త, నాట్య కళా పోషకుడు. వీరు కృష్ణా జిల్లాలోని ఆటపాక గ్రామంలో జన్మించారు. ఈయన నాటకాలలో అనేక పాత్రలు పోషించాడు. వాటిలో బాహుకుడు, బిల్వమంగళుడు ఈయనకు స్వయంగా ఇష్టమైనవి. వీరు ఏలూరులో 1938లో నాటకకళాశాలను స్థాపించి పలువురు నటులకు శిక్షణ ఇచ్చారు. ప్రభాత్ థియేటర్ అనే సంస్థను స్థాపించి నాటక ప్రయోక్తగా నూతన ప్రదర్శన రీతులను ప్రవేశపెట్టారు. ఈయన తెలుగు సినిమా ప్రపంచంలో మొదటి తరం సినిమాలైన బాల నాగమ్మ, ద్రౌపదీ మానసంరక్షణం, పాదుకా పట్టాభిషేకం (1945 సినిమా), సారంగధర (1937 సినిమా) సినిమాలలో నటించాడు. వీరు కూచిపూడి నాట్యకళకు ఎనలేని సేవచేశారు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్



ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జననం 6 ఫిబ్రవరి, 1890 మరణం పెషావర్, పాకిస్తాన్, 20 జనవరి 1988. బాద్షాఖాన్‌గా సరిహద్దు గాంధీగా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న పురస్కారమును పొందిన తొలి భారతేతరుడు. ఎర్రచొక్కాల ఉద్యమం ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను ఖుదాయీ ఖిద్మత్‌గార్ అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్‌కు చెందిన రాజకీయ, ధార్మిక నాయకుడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించాడు. సరిహద్దు ప్రాంతవు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946లో హత్యా ప్రయత్నం చేసారు. దేశ విభజనను ఆపడానికి కాంగ్రెస్ పార్టీ ఆఖరి ప్రయత్నాలు చేయలేదు. ఇటు సరిహద్దు ప్రాంతవాసులకు ద్వేషి అయ్యాడు, అటు దేశ విభజన ఆగలేదు. అబ్దుల్ గఫార్ ఖాన్ పరిస్థితి అగమ్యగోచరమయ్యింది. బాద్షా ఖాన్ మరియు అనుయాయులు, భారత పాకిస్తాన్‌లు మమ్మల్ని తీవ్రంగా ద్రోహం చేశాయని భావించారు. కాంగ్రెస్ పార్టీని, భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ ఖాన్ అన్న ఆఖరి మాటలు, మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు.



బడ్జెట్ తరువాత భారీగా పెరగనున్న స్మార్ట్ ఫోన్ ధరలు

న్యూఢిల్లీ: మరో నెల రోజుల తరువాత స్మార్ట్ ఫోన్లు, ముఖ్యంగా హై ఎండ్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ ఉపకరణాల ధరలు భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రస్తుతం ఎటువంటి పన్నులూ లేని పీసీబీ (ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు), కెమెరా మాడ్యూల్స్, డిస్ ప్లే ప్యానల్స్ పై కస్టమ్స్ సుంకాలను విధించవచ్చుని తెలుస్తోంది. అదే జరిగితే, స్మార్ట్ ఫోన్ల నుంచి ల్యాప్ టాప్ ల వరకూ అన్ని రకాల ఎలక్ట్రానిక్ ఉపకరణాలపైనా ప్రభావం పడుతుంది. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత కస్టమ్స్ సుంకం మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందన్న సంగతి తెలిసిందే.

కాగా, పలు భారత కంపెనీలు విదేశాల నుంచి విడిభాగాలు తెచ్చి, ఇక్కడ వాటిని క్రమ పద్ధతిలో అమర్చి సెల్ ఫోన్లు వంటి ప్రొడక్టులను తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. సుంకాలు లేకుండా వీటి దిగుమతికి అనుమతిస్తున్న కారణంగా, తయారీ రంగం వృద్ధిని సాధించడంలో విఫలమవుతోందన్నది కేంద్రం అభిప్రాయం. ఇండియాను తయారీ హబ్ గా మార్చాలంటే, కస్టమ్స్ సుంకాలను పెంచాలని భావిస్తోంది. కాగా, గత జూలైలో మొబైల్ ఫోన్ల దిగుమతిపై 10 శాతం సుంకాలు విధించిన కేంద్రం, డిసెంబర్ లో దీనిని 15 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే.




19-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	35,150.21
కనిష్ఠం	34,621.67
ముగింపు	**35,511.58**
మార్పు (పా)	251.29
మార్పు (శా)	0.71

నిఫ్టీ	
ఆరంభం	10,873.01
గరిష్ఠం	10,886.00
కనిష్ఠం	10,441.45
ముగింపు	**10,894.70**
మార్పు (పా)	77.70
మార్పు (శా)	0.72

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,370.96	+83.51	+0.74
S&P BSE SENSEX Next 50	36,782.93	+219.61	+0.60
S&P BSE 100	11,353.80	+80.86	+0.72
S&P BSE Bharat 22 Index	3,800.88	+31.21	+0.83

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
GRUH	691.35	+96.70	+16.26
CYIENT	653.10	+72.15	+12.42
SWANENERGY	229.05	+16.45	+7.74
JUBLFOOD	2091.55	+150.00	+7.73
RADICO	364.65	+23.75	+6.97

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
RELIGARE	52.20	-2.70	-4.92
VIDEOIND	21.85	-0.80	-3.53
STRTECH	376.45	-12.55	-3.23
KANSAINER	527.60	-15.35	-2.83
AMBUJACEM	268.50	-7.45	-2.70

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
ICICIBANK	353.55	608.64	17406536
HDFC	1900.45	497.44	2620446
SUNTECK	417.15	169.88	4173971
POWERGRID	196.00	100.09	5106446
MARUTI	9321.35	98.19	105772

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.5263	యూరో	76.5301
యన్	57.0900	పౌండ్	86.0527

ఆల్ టైమ్ రికార్డుల్లోనే స్టాక్ మార్కెట్

● గత మూడు రోజులుగా జోరు మీదున్న సెన్సెక్స్ ● 10,900 మార్కు దాటిన నిఫ్టీ ● 35,511 వద్ద ముగిసిన సెన్సెక్స్ ● మరింత ముందుకు సాగిన మార్కెట్ ● మెటల్, రియల్టీ ర్యాలీ ● తగ్గిన బంగారం, పెరిగిన వెండి ధర ● గురువారం రూ.150 తగ్గిన బంగారం ధర



ముంబై: గత మూడు రోజులుగా లాభాల్లో కొనసాగుతున్న దేశీయ మార్కెట్లు ఇవాళ కూడా అదే జోరును కొనసాగించాయి. ట్రేడింగ్ ఆల్ టైమ్ రికార్డులను సృష్టించాయి. కంపెనీల సానుకూల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఈ ఉదయం నుంచే దేశీయ సూచీలు లాభాల్లో నిలిచాయి. అదే లాభాల బాట్ను కొనసాగిస్తూ మార్కెట్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 251 పాయింట్లు లాభపడి 35,511 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠస్థాయిని చేరుకుంది. నిఫ్టీ కూడా 78 పాయింట్ల లాభంతో 10,895 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ. 63.75గా కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అదానీపోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు లాభపడగా.. అంబుజా సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి.

భనీఅంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం, ఆభరణాల వ్యాపారుల నుంచి కొనుగోళ్లు తగ్గిపోవడంతో ఈ రోజు బంగారం ధర కాస్త తగ్గింది. బులియన్ మార్కెట్లో నిన్న బంగారం ధర రూ.150 తగ్గగా, ఈ రోజు మరో రూ.120లు తగ్గి పది గ్రాముల పసిడి ధర రూ.30,830గా నమోదైంది. మరోవైపు ఈ రోజు వెండి ధర మాత్రం రూ.50 పెరిగి కిలో వెండి రూ.39,850గా నమోదైంది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు తగ్గిపోయాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్లో పసిడి ధర 0.38 శాతం పెరిగి, ఔన్సు 1,331.40 డాలర్లు పలికింది.

బిట్‌కాయిన్ ట్రేడర్లకు ఐటీ శాఖ షాక్

వేలాది మందికి నోటీసులు


● క్రిప్టో కరెన్సీలో భారీగా పెట్టుబడులు ● ఏడాదిన్నరలో 3.5 బిలియన్ డాలర్ల వ్యాపారం ● ఎలా నియంత్రించాలో తెలియక తలపట్టుకుంటున్న అధికారులు ● త్వరలోనే నిషేధించేందుకు కేంద్రం యోచన



ముంబై: ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షించిన క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ ట్రేడర్లకు ఆదాయపన్ను శాఖ షాకిచ్చింది. ట్రేడింగ్ చేసిన వేలాది మందికి పన్ను కట్టాల్సిందిగా నోటీసులు పంపించింది. దేశవ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 17 నెలల కాలంలోనే 3.5 బిలియన్ డాలర్ల విలువైన లావాదేవీలు జరిగాయని తేలడంతో ఈ నిర్ణయం తీసుకుంది. టెక్నాలజీతో పరిచయం ఉన్న యువ మదుపర్లు, స్థిరాస్తి, నగల వ్యాపారులు బిట్‌కాయిన్ తరహా క్రిప్టోకరెన్సీల్లో భారీ పెట్టుబడులు పెట్టారని ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, పుణె నగరాల్లోని తొమ్మిది ఎక్స్ఛేంజీల్లో అధికారుల సమాచారం సేకరించారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ఈ క్రిప్టోకరెన్సీను ఎలా నియంత్రించాలో తెలియక తలలు పట్టుకుంటున్న సంగతి తెలిసిందే. బహుశా మార్చిలో అర్జెంటీనాలో జరిగే జీ20 సదస్సులో సంబంధిత విధానాలు రూపకల్పన చేయవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీలు భారత్‌లో చట్టబద్ధం కావని, వాటి చెలామణికి ఎలాంటి హామీ లేదని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారతీయ రిజర్వు బ్యాంకు చాలాసార్లు మదుపర్లను హెచ్చరించింది. ఆ తరహా మోసపూరిత పథకాల వైపు మళ్లొద్దని చెప్పింది. ఇంత చెప్పినా ప్రతి నెలా దేశంలో రెండు లక్షల మంది కొత్తగా క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ చేస్తుండటం గమనార్హం. దేశవ్యాప్తంగా చేపట్టిన సర్వే తర్వాత ఈ తరహా ట్రేడర్లకు నోటీసులు పంపించామని కర్ణాటక ఆదాయపన్ను శాఖ దర్యాప్తు విభాగ డైరెక్టర్ జనరల్ బీఆర్ బాలకృష్ణన్ తెలిపారు. క్రిప్టో కరెన్సీలపై విధాన పరమైన తుది నిర్ణయం వెలువడే వరకు మేం కళ్లు మూసుకుని ఉండలేం. అని బాలకృూఎష్ణన్ అన్నారు. పెట్టుబడి లాభాలపై పన్ను కట్టాలని నోటీసులు పంపించామని వెల్లడించారు. చాలా సందర్భాల్లో పన్ను చెల్లింపుదారులు తన పన్ను దరఖాస్తులో ఈ విషయాన్ని ప్రస్తావించడంలేదని వివరించారు. ప్రతి నెలా రెండు లక్షల మంది బిట్‌కాయిన్ ట్రేడర్లు పెరుగుతున్నారని 20 బిలియన్ రూపాయలు మేర లావాదేవీలు జరుగుతున్నాయని జెబ్‌పే తెలిపింది. కాగా క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్ ద్వారా ఇప్పటికే డబ్బులు పోగొట్టుకున్నామని చాలా మంది పోలీస్‌స్టేషన్లు, కోర్టుల్లో ఫిర్యాదులు చేస్తున్నారని సైబర్‌నేరాల్లో నిపుణుడైన సుప్రీం కోర్టు న్యాయవాది పవన్ దుగ్గల్ తెలిపారు.

చంద్రబాబును కలిసిన యోగాచార్య అమిత్ దేవ్



విజయవాడ: ఈనెల 21, 22 తేదీల్లో యోగేశ్వర్ రామ్‌లాల్ భగవాన్ తొలి నిర్వాణ ఉత్సవం సందర్భంగా విజయవాడలో మహాప్రభు యోగా ఈవెంట్ జరగనుంది. అన్ని వయసులవారూ కుల మతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమ వివరాలను యోగాచార్య అమిత్ దేవ్, స్వయంగా సీఎం చంద్రబాబును కలిసి వివరించారు. శరీంరాన్ని పరిశుభ్రంచేసే సత్కర్మ యోగాను ఇక్కడ పరిచయం చేయనున్నామని, ఆ తరువాత 24 నుంచి మూడు రోజుల పాటు సింగ్ నగర్ లో యోగా క్యాంపస్ ను నిర్వహిస్తామని తెలిపారు.

ఆస్ట్రేలియాకు అధికంగా ఏపీ విద్యార్థులు

హైదరాబాద్: ఇండియా నుంచి, అందునా ఏపీ, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల నుంచి విదేశాలకు విద్యాభ్యాసం నిమిత్తం వెళుతున్న వారిలో 90 శాతం మంది ఆస్ట్రేలియాకు వెళుతున్నారని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. పీటీఈ అకాడమిక్ కోసం పియర్సన్ ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. విదేశాలకు వెళుతున్న ఎవారిలో 93 శాతం మంది పీజీ కోర్సులకు దరఖాస్తు చేస్తుండగా, కేవలం 3.5 శాతం మంది మాత్రమే గ్రాడ్యుయేట్ కోర్సుల కోసం వెళుతున్నారని కూడా వెల్లడింది. 23.8 శాతం బిజినెస్ మేనేజ్‌మెంట్ డిగ్రీల కోసం, 21 శాతం ఇంజనీరింగ్, 11 శాతం మంది అకౌంటింగ్, ఫైనాన్స విభాగాల్లో విద్యాభ్యాసం కోసం వెళుతున్నారని ఈ స్టడీ పేర్కొంది.

రిలయన్స్‌కు జియో ఊతం

క్యూ-3లో రూ. 9,423 కోట్లకు నికర లాభం

● మూడో త్రైమాసికం ఫలితాల్లో అదరగొట్టిన రిలయన్స్ ● జియో లాభాల్లోకి ● 25 శాతం పెరిగిన నెట్ ప్రాఫిట్ ● ముడిచమురుపైనే 11.6 బిలియన్ డాలర్ల లాభం ● 12 శాతం వృద్ధి



ముంబై: మూడో త్రైమాసికం ఫలితాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ దుమ్మురేపింది. చమురు శుద్ధిలో, జియోలో అత్యధిక లాభాలు ఆర్జించడంతో రెండో త్రైమాసికంతో పోలిస్తే ఈ సారి రిలయన్స్ నికర లాభం 25 శాతం పెరిగింది. అక్టోబర్-డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.9,423 కోట్లుగా నమోదైంది. ఇక స్టాండ్ అలోన్ లాభాలు 5.4 శాతం పెరిగి రూ.8,454 కోట్లుగా ఉన్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజీకి సంస్థ సమర్పించింది.

తాజా త్రైమాసికంలో ప్రతి బ్యారెల్ ముడిచమురుపై రిలయన్స్ 11.6 డాలర్ల లాభం ఆర్జించింది. రెండో త్రైమాసికంతో పోలిస్తే అక్టోబర్-డిసెంబర్‌లో జియో లాభాలు 12 శాతం పెరిగాయి. ఈబీఐటీడీఏ ప్రతి త్రైమాసికంలోనూ 82.1 శాతం పెరిగి రూ.2,628 కోట్లుగా నమోదైంది. నికర లాభం రూ.504 కోట్లు. ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జియోకు ప్రస్తుతం 16 కోట్ల వినియోగదారులు ఉన్నారు. ఈ త్రైమాసికంలో డేటా ట్రాఫిక్ 431 కోట్ల జీబీగా, వాయిస్ 31,113 కోట్ల నిమిషాలుగా నమోదైంది.

బిగ్ బజార్ షాపింగ్ ఫెస్టివల్



హైదరాబాద్: క్యాష్ బ్యాక్‌లు, ఆఫర్లతో కూడిన ఐదు రోజుల ప్రత్యేక అమ్మకాలను 'సబ్‌సే సస్తే పాంచ్ దిన్' పేరిట బిగ్ బజార్ ప్రకటించింది. ఇందులో భాగంగా రూ. 5 వేల విలువైన షాపింగ్ చేస్తే, రూ. 1000 క్యాష్ బ్యాక్, రూ. 2,500 షాపింగ్ చేస్తే రూ. 500 క్యాష్ బ్యాక్ లభిస్తుందని సంస్థ సీఈఓ సదాశివ్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రకాల కేటగిరీలపై డిస్కౌంట్లను అందించనున్నామని, బిగ్ బజార్ లేని ప్రాంతాల్లో సైతం పాపప్ స్టోర్లను ఏర్పాటు చేయనున్నామని, ఫ్యూచర్ పేలో కొత్తగా సైనప్ చేసేవారికి తక్షణం రూ. 100ను క్రెడిట్ చేయనున్నామని ఆయన తెలిపారు.

మాంటీ కార్లో నుంచి 'స్టేట్‌మెంట్ సాక్స్'



హైదరాబాద్; ఇండియాలోని ప్రముక ఫ్యాషన్ బ్రాండ్ మాంటే కార్లో నుంచి ఈ సీజన్‌లో 'స్టేట్‌మెంట్ సాక్స్' కొత్త వేరియంట్లు విడుదల అయ్యాయి. చలి వాతావరణంలో పాదాలను వేడిగా ఉంచేలా వీటిని తయారు చేశామని సంస్థ వెల్లడించింది. యాంటీ బ్యాక్టీరియల్ పౌడర్‌లతో వీటిని ఉతకవచ్చని, 100 శాతం ఉలెన్‌తో వీటిని తయారు చేశామని వెల్లడించింది.

టిస్కా, పంకజ్‌లతో పాలసీ బజార్ ఒప్పందం

హైదరాబాద్: తమ బీమా ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు సెలబ్రిటీలు టిస్కా చోప్రా, పంకజ్ త్రిపాఠిలను బ్రాండ్ అంబాసిడర్‌లుగా నియమించుకున్నట్టు పాలసీ బజార్ వెల్లడించింది. వీరితో సరికొత్త ప్రచారాన్ని చేయనున్నట్టు సంస్థ హెల్త్ ఇన్స్యూరెన్స్ హెడ్ ధృవ్ సరిన్ వెల్లడించారు. ఇండియాలో బీమా ఉత్పత్తుల విక్రయం శరవేగంగా పెరుగుతోందని, సాధ్యమైనంత ఎక్కువ మార్కెట్ వాటాను నమోదు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.

మార్కెట్లోకి ఇసుజు డీమ్యాక్స్ వీ-క్రాస్



నెల్లూరు: ఇండియాలో మొట్టమొదటి అడ్వెంచర్ యుటిలిటీ వాహన, ఇసుజు డీ మ్యాక్స్ వీ-క్రాస్, మరిన్ని ఫీచర్లతో 2018 ఎడిషన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. రెండు వేరియంట్లు, హ స్టాండర్డ్‌లో ఇవి లభిస్తాయని, వీటి ధరలు రూ. 15,77,344, రూ. 14,27,344లుగా (ఎక్స్ షోరూం, నెల్లూరు) ఉంటుందని సంస్థ పేర్కొంది. 2016లో ఆవిష్కరించిన మోడల్ కు ఇది అప్‌గ్రేడ్ వర్షన్ అని వెల్లడించింది.

విస్తరణ ప్రణాళికల్లో హెచ్‌డీఎఫ్‌సీ



హైదరాబాద్: హైదరాబాద్‌లో తన ఉనికిని విస్తరించుకుంటూ మాదాపూర్‌లో హెచ్‌డీఎఫ్‌సీ నూతన కార్యాలయాన్ని హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్ శుక్రవారం నాడు ప్రారంనించింది. ఇది హైదరాబాద్‌లో 10వ శాఖని, తెలంగాణలో 15వదని ఈ సందర్భంగా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు మ్యూథ్యూ జోసెఫ్ వెల్లడించారు. కార్యాలయాన్ని ప్రారంభించిన తరువాత చుట్టుపక్కలా రియల్ ఎస్టేట్ మార్కెట్ పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.

కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కేసులో అరెస్ట్ వారెంట్

మాల్యాకు మరో ఎదురు దెబ్బ

● ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్న మాల్యా ● కంపెనీ చట్టాలను ఉల్లంఘించిన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ ● మాల్యా సహా 18 మందిపై అరెస్ట్ వారెంట్లు




న్యూఢిల్లీ: వేల కోట్ల రూపాయలను బ్యాంకులకు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన లిక్కర్ కింగ్ విజయమాల్యాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కేసులో మాల్యాకు అరెస్ట్ వారెంట్ జారీ చేయాల్సిందిగా బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ) ఫిర్యాదు మేరకు న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది. 2012లో ప్రారంభమైన కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ చట్టాలను ఉల్లంఘించిందని ఎస్ఎఫ్ఐఓ కోర్టుకు తెలిపింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ దర్యాప్తు సంస్థ పనిచేస్తుంది. కంపెనీస్ యాక్ట్ ప్రకారం బెంగళూరులో ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానం ఈ కేసులో మాల్యా సహా మరో 18మందికి అరెస్ట్ వారెంట్లు జారీ చేయాలని ఆదేశించింది. దాదావు రూ.9 వేల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టిన మాల్యా ప్రస్తుతం బ్రిటన్‌లో తలదాచుకుంటున్నాడు.

జేకే టైర్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ ప్రసాద్



న్యూఢిల్లీ: ఇండియాలో రేడియల్ టైర్లను విక్రయిస్తున్న జేకే టైర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇండియా ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ ప్రసాద్‌ను నియమించినట్టు ప్రకటించింది. ఈ ర,గంలో సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన చేరికతో సంస్థ మరింత ఉన్నత స్థితికి చేరుకుంటుందని భావిస్తున్నట్టు చైర్మన్ రఘుపతి సింఘానియా వెల్లడించారు.


17,500 మీటర్ల జిపాప్స్ కాన్వాస్



న్యూఢిల్లీ: తూర్పు లండన్‌లోని ఇండస్ట్రియల్ మైదానంలో దాదాపు 17,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద ఆర్ట్‌వర్క్‌ను తయారు చేసింది. సంస్థ స్థాపించి 85 సంవత్సరాలు అయిన సందర్భంగా దీన్ని రూపొందించామని, ఇందుకోసం 2,850 లీటర్ల రీసైకిల్ పెయింట్, 200 లీటర్ల బాత్‌టబ్‌ను, 18 అంగుళాల రోలర్స్, 30 మంది టీమ్ శ్రమించారని వెల్లడించారు. దీన్ని చిత్రీకరించేందుకు డ్రోన్‌లను ఉపయోగించామని షన్నారు.

తాజా జీఎస్టీ సవరణల తరువాత ధరలు తగ్గనున్న వస్తువులివే

● 29 వస్తువులు, 54 సేవలపై తగ్గిన పన్ను ● 25 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు ● జీఎస్టీ రిటర్నుల దాఖలు సులభం చేస్తామన్న ఆర్థిక మంత్రి జైట్లీ



న్యూఢిల్లీ: ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన సమావేశమైన జీఎస్టీ కౌన్సిల్, 29 వస్తువులు, 54 సేవలపై ప్రస్తుతం ఉన్న పన్నును తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. జీఎస్టీ మండలి ఆదేశాల ప్రకారం మారిన ధరలు ఈ నెల 25 నుంచి అమలులోకి వస్తాయి. పాత వాహనాల విభాగంలో మధ్య, పెద్ద తరహా కార్లు, ఎస్యూవీలను విక్రయించే వ్యాపారులు లాభాలపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించింది. ఆ వ్యాపారులు ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ సౌకర్యాన్ని వినియోగించుకోకుండా ఉంటేనే ఇది వర్తిస్తుందన్న నిబంధన విధించింది.

ఆయా వాహనాలకు ప్రస్తుతం 15 శాతం కాంపెన్ సేషన్ సెస్ ఉండగా, దాన్ని పూర్తిగా ఎత్తేసింది. మిగతా వాహనాలకు 28 శాతం నుంచి 12 శాతానికి పన్ను తగ్గించింది. పిల్లల చిరుతిళ్లలో భాగమైన మిఠాయిలు (షుగర్ బాయిల్డ్ కన్ఫెక్షనరీ)లపై, 20 లీటర్ల వాటర్ క్యాన్‌లపై, ఎరువుల్లో ఉపయోగించే ఫాస్ఫారిక్ యాసిడ్ పై, జీవ ఇంధనం, జీవ ఎరువులు, వేపపూత ఉన్న ఎరువులు, నిమ్మగడ్డి, వెదురుతో చేసే భవన నిర్మాణ సామాగ్రి, బిందుసేద్యం పరికరాలు, మెకానికల్ స్ప్రేయర్లపై జీఎస్టీని 18 నుంచి 12 శాతానికి తగ్గిస్తున్నట్టు కౌన్సిల్ వెల్లడించింది.

ఇదే సమయంలో చింతపండు గింజల పొడి, మహిళలకు ప్రీతిపాత్రమైన కోన్ గోరింటాకు, ఇళ్లకు వంటగ్యాస్ సరఫరా చేసే ఎల్పీజీ, శాస్త్ర సాంకేతిక పరికరాలు, ఉపగ్రహాల్లో వాడే సామాగ్రి తదితరాలపై ప్రస్తుతమున్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించింది. ఇక గడ్డి, కేన్ వంటి సామాగ్రితో తయారు చేసే పరికరాలు, వెల్ వెట్ వస్త్రాలపై 12 శాతం పన్నును 5 శాతానికి తీసుకు వచ్చింది. వజ్రాలు, ఇతర విలువైన రాళ్లపై 3 శాతం ఉన్న పన్నును 0.25 శాతానికి తగ్గించింది.

విభూది, వినికిడి పరికరాల విడిభాగాలు, నూనె తీసిన వరిధాన్యం తవుడుపై పన్నును పూర్తిగా తొలగించింది. అంబులెన్స్ లు, 10 నుంచి 13 సీట్లు ఉండే మినీ బస్సులపై కాంపెన్ సేషన్ సెస్ ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు కౌన్సిల్ ప్రకటించింది. మెట్రో రైళ్ల నిర్మాణం, చిన్న తరహా ఇళ్లలో హౌస్ కీపింగ్, పార్కుల్లో ప్రవేశం వంటి సేవలపై పన్నును స్వల్పంగా తగ్గించింది. ఇక జీఎస్టీ రిటర్నుల దాఖలును మరింత సరళతరం చేస్తామని వెల్లడించిన అరుణ్ జైట్లీ, ఇందుకు సంబంధించిన విధి విధానాలను త్వరలోనే ఖరారు చేయనున్నామని తెలిపారు.

మధురైలో బీఎండబ్ల్యూ విస్తరణ



హైదరాబాద్: తమిళనాడులోని మధురైలో కున్ ఎక్స్‌క్లూజివ్ డీలర్‌షిప్ కేంద్రాన్ని ప్రారంభించినట్టు బీఎండబ్ల్యూ ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా తమ కార్ల అమ్మకాలు, సర్వీస్, విడిభాగాలు లభ్యమవుతాయని సంస్థ భారత ప్రెసిడెంట్ విక్రమ్ పావా వెల్లడించారు. తమ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా దేశవ్యాప్తంగా డీలర్‌షిప్ కేంద్రాలను పెంచుకోవాలని నిర్ణయించుకున్నామని, అందులో భాగంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

సిఎం చంద్రబాబు వల్లే రెండుగా చీలిన బీజేపీ : సి.రామచంద్రయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబు కారణంగా ఏపీలో బీజేపీ రెండుగా చీలిందని కాంగ్రెస్ నాయకుడు సి. రామచంద్రయ్య ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు అక్రమాల గురించి కేంద్రానికి గవర్నర్ నరసింహన్ చెప్పడంతో ఆయనకు వ్యతిరేకంగా బీజేపీ నాయకులతో లేఖ రాయించారని అన్నారు. నీ కులతత్వం, అరాచకాలు, దుర్వినియోగం, అవినీతి, వీటన్నిటి గురించి కేంద్ర ప్రభుత్వానికి గవర్నర్ చెప్పడంతో నీ బీజేపీ మిత్రులతో లేఖ రాయించావు. నీవల్ల బీజేపీ కూడా రెండుగా చీలిందని చంద్రబాబుపై రామచంద్రయ్య ధ్వజమెత్తారు. స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని చంద్రబాబు తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బాబు చేతకానితనం, ఓటుకు కోట్లు కేసులో దొరకడంతో ఆంధ్ర ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులో దోషివి కాబట్టే కేంద్రానికి భయపడుతున్నారని ఆరోపించారు. విభజన హామీలు ఎందుకు సాధించలేకపోతున్నారని సూటిగా ప్రశ్నించారు. ఏపీని నాశనం చేసిన వ్యక్తిగా చరిత్రలో చంద్రబాబు నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. నాలుగేళ్ల పాలనలో ఆయన చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించే నైతికత బాబుకు లేదని, టీడీపీలోనే సామర్థ్యం ఉన్న మరో నాయకుడికి సీఎం పదవి కట్టబెట్టాలని సలహాయిచ్చారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాకుండా చంద్రబాబే అడ్డుపడుతున్నారని దుయ్యబట్టారు. ఇదిలావుంటే ఏపీ కొత్త గవర్నర్‌ను నియమించాలని కేంద్ర హోంశాఖకు విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబు ఈనెల 11న లేఖ రాసిన సంగతి తెలిసిందే. మరోవైపు బడ్జెట్ సమావేశాల్లోపు కొత్త గవర్నర్ రావాల్సిందేనని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజు డిమాండ్ చేశారు.



హైదరాబాద్‌లో 'లక్ష'మంది నేరగాళ్లు

- నేరస్థుల సమగ్ర సర్వేలో తేలిన లెక్క
- గురువారం ప్రారంభమైన సమగ్ర సర్వే
- మూడు కమిషనరేట్ల పరిధుల్లో లక్ష మంది గుర్తింపు
- మరో వారం కొనసాగే అవకాశం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేరస్తుల సమగ్ర సర్వే కార్యక్రమం శుక్రవారం పొద్దుపోయే వరకు కూడా కొనసాగింది. హైదరాబాద్ సిటీ, సైబరాబాద్, రాచకొండ పరిధులలో గురువారం ప్రారంభించిన ఈ సమగ్ర సర్వే కార్యక్రమం మరో వారం రోజుల పాటు సాగుతుందని ఆయా కమిషనర్‌లు వివరించారు. సిటీ పోలీస్ కమిషనర్ వీవీ శ్రీనివాసరావు ఉదయం తూర్పు మండలంలోని సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమగ్ర సర్వేలో పాల్గొన్నారు. అనంతరం దక్షిణమండలంలోని భవానీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సర్వేలో పాల్గొని కొంతమంది పాత నేరస్తుల జియోట్యాగింగ్ నిర్వహించారు. మూడేళ్ల క్రితం 2015లో నేరస్తుల సర్వే నిర్వహించినప్పటికీ... అప్పట్లో పూర్తి స్థాయి డేటా తీసుకోలేదని... అందుకే పెద్ద నేరాల నుంచి చిన్న నేరాలలో ఉన్న నిందితులకు సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అందులో ముఖ్యంగా వారి నివాస స్థలం, వారు నేరాలు అధికంగా చేసిన ప్రాంతాలను గుర్తిస్తున్నామన్నారు.

హైదరాబాద్ నగరానికి సంబంధించి సిటీలో ఉండి నేరాలు చేసే వారు 31వేల మంది నేరస్తులు ఉన్నారు. ఇక్కడ ఉండి ఇతర జిల్లాల్లో నేరాలు చేసే వారి సంఖ్య 9వేల మంది ఉన్నారు. బయటి నుంచి ఇక్కడికి వచ్చి నేరాలు చేసే వారి సంఖ్య 7వేలు అని, ఇతర రాష్ట్రాల్లోకి వెళ్లి చేసే నేరస్తుల సంఖ్య 3500 మంది ఉన్నట్లు సీపీ వివరించారు. ఆయా నిందితుల ఇళ్లకు వెళ్లి వారి ఫోటోలు, ఫింగర్‌ప్రింట్లు సేకరించడంతో పాటు వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. నేరాలు చేస్తూ ఉంటే నేరస్తులుగా పరిగణిస్తామని... నేరాల బాట వదిలితే వారిపై ఉన్న నేరస్తుడు అనే మార్కును తొలగించే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారు. నగరంలో ఉన్న 60పోలీస్ స్టేషన్ల పరిధుల్లో దాదాపు 400 టీంలు నేరస్తుల సమగ్ర సర్వేలో పాల్గొంటున్నారని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం మరో 10రోజుల వరకు కొనసాగవచ్చన్నారు. ఇక్కడి నిందితులతో పాటు ఇతర రాష్ట్రాలలో నేరాలు చేసిన నేరస్తుల వివరాలు కూడా రాబడుతున్నామన్నారు. నిందితుల్లో అత్యధికంగా పశ్చిమ మండలం, దక్షిణ మండలంలో 10వేలకు పైగా ఉన్నారని... మిగతా జోన్లలో నేరస్తుల సంఖ్య తక్కువగానే ఉందన్నారు.

రాచకొండలో : రాచకొండ పరిధిలో జరిగిన సమగ్ర నేరస్తుల సర్వేలో అడిషనల్ డీజీపీ అంజనీ కుమార్‌తో కలిసి సీపీ మహేశ్ మురళీధర్ భగవత్ నాగోల్, సరూర్‌నగర్, బాలాపూర్, పహాడిషరీఫ్ తదితర ప్రాంతాల్లో సర్వేలో పాల్గొన్నారు. ఇతర పోలీస్‌స్టేషన్లలో రాచకొండ డీసీపీలు, ఏసీపీలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గురువారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలిరోజు నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను పోలీసులు వెల్లడించారు.

కమిషనరేట్ పరిధిలో మొత్తం 15970 మంది నేరస్తులు ఉన్నారని... వారిలో తొలిరోజు 5638 మంది నేరస్తుల అడ్రస్‌లకు వెళ్లగా 3583మంది ఆయా చిరునామాల్లో ఉన్నట్లు గుర్తించారు. మిగతా వారి చిరునామాలు కూడా ప్రయత్నిస్తున్నామని సీపీ చెప్పారు. వారిలో ఒకరు జైల్లో ఉన్నారని.. 9 మంది మృతి చెందినట్లు గుర్తించారు. మరోవైపు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సీపీ సందీప్‌శాండిల్యతో పాటు ఇతర అధికారులు సర్వేలో పాల్గొన్నారు. 20 వేలమందికి పైగా నేరస్తులున్నారని... వారిలో దాదాపు 5 వేలమంది నేరస్తుల సర్వే పూర్తయినట్లు అధికారులు చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

ఇక సుప్రీం కోర్టుకే



అట్టడుగున వుందని, దీనికి కారణం విభజనతో తలెత్తిన కష్టాలేనని ముఖ్యమంత్రి అన్నారు. అసంబద్ధ విభజనతో ఐదు కోట్ల మంది నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలకు అన్యాయం జరిగిందే తప్ప, తలసరి ఆదాయం తగ్గడానికి ఇక్కడ ప్రజలకు సామర్థ్యం లేకపోవడం వల్ల కాదని స్పష్టం చేశారు. విభజన గాయం నుంచి కోలుకోవడానికి నవ నిర్మాణ దీక్ష, మహాసంకల్పంతో అందరిలో చైతన్య స్ఫూర్తి రగిలించామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇప్పుడిప్పుడే రాష్ట్రం సమస్యల నుంచి బయటపడుతోందని, మిగిలిన రాష్ట్రాలతో పోటీ పడేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు. పోటీపడే స్థాయికి చేరాలంటే ముందు నిలదొక్కుకోవాల్సి వుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సామర్థ్యం లేక తలసరి ఆదాయం తగ్గలేదు, అసంబద్ధ విభజనతో 5 కోట్ల మంది ప్రజలకు అన్యాయం చేశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిబ్రవరి మొదటివారంలో 2.5 లక్షల ఇళ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సంక్రాంతి సమయంలో ముహూర్తం సరిగా లేనందున ఫిబ్రవరి మొదటి వారంలో సామూహిక గృహ ప్రవేశాలు చేద్దామని వ్యాఖ్యానించారు. అక్టోబర్‌లో మరో విడత గృహ ప్రవేశాలు నిర్వహిస్తామని స్పష్టం చేసారు. 18 లక్షల ఇళ్ళను 2019 జనవరికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. కేంద్రం నుంచి మరిన్ని ఇళ్లను సాధించాల్సి ఉందన్నారు. రాజకీయంగానూ పార్లమెంటులో ప్రస్తావించి సాధించుకోవాలన్నారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం కింద 2017-18లో మంజూరు చేసిన ఇళ్ల సంఖ్య రెండు లక్షలు కాగా ఇప్పటివరకు 1,88,559 (94శాతం) ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సు రెండోరోజు గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తర్లు నిర్వహించడంలో హౌసింగ్ శాఖ దారుణంగా విఫలం అయ్యిందని పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు ఆరోపించారు. దీనిపై స్పందించిన హౌసింగ్ శాఖ కార్యదర్శి కాంతి లాల్ దండే నిధులకు సంబంధించిన వివరాలను అందించటంలో పంచాయతీ రాజ్ శాఖ విఫలమైందని పరస్పర ఆరోపణలు చేశారు. రెండు ప్రభుత్వ శాఖలు ఆరోపణలు చేసుకోవడం సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు సర్దిచెప్పారు. 2019 జనవరి కల్లా ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ కింద 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 2019 జనవరి కల్లా 18 లక్షల ఇళ్లు ఎట్టిపరిస్థితుల్లో పూర్తి చేయాల్సిందేనని, దీనికోసం రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎమ్మార్వో, ఆర్డీవోలతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి పేదల ఇళ్ల స్థలాలకు సంబంధించి అర్హులైనవారికి వారసత్వ హక్కులు కల్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వానికి అందుకే చెడ్డపేరు...

అర్హులైన లక్షా 20 వేల మందికి మార్చి నుంచి రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రెండో రోజు శుక్రవారం కలెక్టర్ల సమావేశంలో సీఎం మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు, ప్రజా సాధికార సర్వేను అనుసంధానం చేయాలని అన్నారు. ఒకే కుటుంబంలో అవసరం అనుకుంటే ఇద్దరికి మించి ప్రయోజనం పొందినా పర్వాలేదుకానీ, ఎక్కడా అవకతవకలు జరిగేందుకు అవకాశం లేకుండా చూడాలని సీఎం అన్నారు. రేషన్, పీడీఎఫ్ ఇస్తున్నామని, అయినా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, దానికి కారణం ఇలాంటివేనని చంద్రబాబు అన్నారు. ప్రొసీజర్, సూపర్‌వైజింగ్ సరిగాలేదని ఆయన అన్నారు. 2019 జనవరి నాటికి ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్ కింద 5 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో గ్రామాల్లో 2 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో మరో 10 వేల ఇళ్లల్లో గృహప్రవేశాలు జరగనున్నాయని అన్నారు. పేదల ఇళ్ల స్థలాల వారసత్వ హక్కులు అర్హులకు ఇవ్వాలని అన్నారు.

జగన్ బీసీ బాట



టీడీపీ సర్కార్ బీసీలకు అనేక హామీలను ఇచ్చినట్లు వైసీపీ పేర్కొంటోంది. వాటిలో అనేక హామీలు అమలు జరగకపోగా ఈ వర్గాలకు సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం, వివిధ సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు చేయడంలేదని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకాల అమలుపై ప్రభుత్వం అవలభిస్తున్న వైఖరిపై పార్టీలోని బీసీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు సమాచారం. అలా సకేరించిన సమాచారం ఆధారంగా బీసీ సమస్యలపై ఎలాంటి పోరాటం చేయాలి అన్న దిశగా కార్యచరణను రూపొందించనున్నట్లు తెలుస్తోంది.

ఇదిలావుంటే గత ఏడాది అక్టోబర్ నెలలో బీసీ సమస్యలపైనా, బీసీలకు దగ్గరయ్యే విషయంలో వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన పార్టీ బీసీ నేతలతో సమావేశమయ్యారు. బీసీలకు టీడీపీ చేయని మేలును మనం చేసి చూపితేనే బీసీలు నమ్ముతారని జగన్‌కు వైసీపీ బీసీ నేతలు చెప్పారు. జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చేసిన అసెంబ్లీ తీర్మానం కేంద్రంలో ఆమోదం పొందేలా మోడీ సర్కార్‌పైనా మీరు ఒత్తిడి తీసుకురావాలని జగన్‌తో బీసీ నేతలు అన్నారు. అప్పుడే వైసీపీని బీసీలు నమ్ముతారు, అక్కున చేర్చుకొంటారని వారు పేర్కొన్నారు. వీటితోపాటు బీసీ నేతలకు పార్టీలోనూ సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, బీసీ డిక్లరేషన్‌లో అన్ని బీసీ కులాల సమస్యల పరిష్కారం చూపాలని వైసీపీ బీసీ నేతలు కోరారు. ఇలా తమ పార్టీ బీసీ నేతలు సూచించిన అంశాలను ఆచరణలో అమలుచేయాలని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపు విషయంలోనూ బీసీలకు న్యాయం చేస్తామని తన పార్టీ బీసీ నేతలకు ఇప్పటికే జగన్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

టీడీపీ హామీలపై ప్రధాన దృష్టి...? : తన ఎన్నికల మ్యానిఫెస్టోలో బీసీలలోని వివిధ కులాలకు, వృత్తిదార్లకు టీడీపీ పలు హామీలను ఇచ్చిన విషయం తెలిసిందే. ఇలా కులాలు, వృత్తుల ఆధారంగా ఏఏ హామీలు అమలు కాకుండా ఉన్నాయి, వాటిపై ఆయా వర్గాలను కూడగట్టి ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తేవాలి అన్నది వైసీపీ ముఖ్యవుద్దేశంగా కనిపిస్తోంది. అవసరమైతే ఈ సమస్యలపై బీసీలలోని వివిధ కులాలు, వృత్తుల వారిని కూడగట్టి వారి వారి సమస్యలపై వేర్వేగా ఉద్యమాలు చేపట్టే దిశగా కూడా వైసీపీ సమాలోచనలు చేస్తోంది.

కాపు రిజర్వేషన్లపై జాగ్రత్తగా అడుగులు? : రాష్ట్రంలోని కాపు రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బీసీ రిజర్వేషన్లకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ముందు డిమాండ్ పెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాపు రిజర్వేషన్లను ఇస్తానని హామీ ఇచ్చి టీడీపీ అధికారంలోకి వచ్చినందున బీసీలకు అన్యాయం జరగకుండా కాపు రిజర్వేషన్ల కల్పన చేపట్టాలన్న డిమాండ్‌ను తెరపైకి తెవ్వాలన్నది వైసీపీ వ్యూహంగా ఉన్నట్లు సమాచారం.

పాదయాత్రలో బీసీ సమస్యలకు ప్రాధాన్యత? ఎన్నికలనే లక్ష్యంగా చేసుకొని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టే పాదయాత్రలో బీసీ సమస్యలపై ప్రసంగాలు, పరిష్కార హామీలు, అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామన్న ధీమా బీసీ సమాజంలో కలిగించే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తాను పాదయాత్ర చేసిన పలు చోట్ల బీసీ ఆత్మీయ సదస్సులను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన విషయం తెలిసిందే. కర్నూలు, అనంతరపురం జిల్లాలలో ఏదో ఒక చోటు ఎంపీ స్థానం బీసీలకు కేటాయిస్తామని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటించిన విషయం తెలిసిందే. బీసీలకు ప్రత్యేక సబ్‌ప్లాన్, బీసీ విద్యార్థులకు ఉచిత ఉన్నత చదవులు, ఉద్యోగాల కల్పన వంటి వాటిపై జగన్ తనదైన శైలిలో హామీలు ఇస్తూ ముందుకెళ్తున్నారు.

బీసీ సబ్‌ప్లాన్‌పైనా ప్రధాన దృష్టి? : బీసీలకు బడ్జెట్‌లో కేటాయించే నిధులు సరిగ్గా మంజూరు కాకపోవడం, ఆ నిధులు దారిమళ్లుతున్న నేపథ్యంలో బీసీ సబ్‌ప్లాన్ అమలు చేయాలని గత దశాబ్దకాలంగా బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ బీసీ సబ్‌ప్లాన్‌పై కూడా టీడీపీ ఎన్నికలకు ముందు పలుసార్లు ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో బీసీ సబ్‌ప్లాన్ చట్టం కోసం వైసీపీ తరపున పెద్ద ఎత్తున్న పోరాటం చేయాలని, ఆ దిశగా భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవాలని వైసీపీ సమాలోచనలు చేస్తోంది.

పాదయాత్ర తరువాత బీసీ గర్జన? : పాదయాత్రలో అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలవడంతోపాటు వచ్చే ఎన్నికల్లో తాము చేసే వాటిని వివరించడానికి ప్రాధాన్యత ఇచ్చిన బీసీల సమస్యలు, హామీల విషయంలో బీసీ గర్జన నిర్వహిస్తామని వైసీపీ నాయకత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. పాదయాత్ర తరువాత ఈ బీసీ గర్జను ఏర్పాటుచేయనున్నారు. ఈ గర్జనలోనే బీసీ డిక్లరేషన్ ప్రకటించడంతోపాటు అధికారంలోకి వస్తే వాటిని అమలు చేస్తామన్న హామీ బీసీ సబ్‌ప్లాన్ అమలు, బీసీలకు ప్రాధాన్యత వంటి కీలక హామీలు ఈ బీసీ గర్జన ద్వారా ఇవ్వాలని వైసీపీ నిర్ణయించినట్లు సమాచారం.



ఆప్‌కు ఈసీ షాక్

ఆప్ ఎమ్మెల్యేలను అనర్హులుగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాజ్యాంగానికి విరుద్ధంగా లాభదాయక పదవుల్ని చేపట్టారని ఈసీ తేల్చి చెబుతూ రాష్ట్రపతికి నివేదికను పంపింది. అసలు విషయం.. నిబంధనల ప్రకారం కేజ్రీవాల్ సర్కార్‌లో ఏడుగురే మంత్రులు ఉండాలి. కానీ, కేజ్రీవాల్ మాత్రం 2015లో 21 మంది ఎమ్మెల్యేలను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించి వారికి కారు, కార్యాలయం, ఇతర వసతులు కల్పించారు. తద్వారా వారందరికీ కేబినెట్ హోదా ఇచ్చినట్లయింది. పరిపాలన సౌలభ్యానికే వీరిని పార్లమెంట్ కార్యదర్శులుగా నియమించినట్లు అప్పట్లో కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. పైగా వీరికి అదనంగా ఎటువంటి చెల్లింపులూ చేయబోమని చెప్పారు. దీనికి సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం పంపిన బిల్లును రాష్ట్రపతి ఆమోదించలేదు. ఎమ్మెల్యేలకు సంబంధించిన అంశం కావడంతో బిల్లుపై తేల్చాలని రాష్ట్రపతి ఎన్నికల సంఘానికి పంపారు. లాభదాయకమైన జోడు పదవులు అనుభవిస్తున్న కారణంగా ఈ 21 మందిని అనర్హులుగా ప్రకటించాలా వద్దా తేల్చాలని రాష్ట్రపతి ఎన్నికల సంఘాన్ని కోరారు. దీనికి సంబంధించి ఎన్నికల సంఘం కూడా 21 మంది ఎమ్మెల్యేలకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనికి వారు వివరణ కూడా ఇచ్చారు. తరువాతి పరిణామాల నేపథ్యంలో జర్నైల్ సింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేశారు. ఇక మిగిలిన 20 మంది ఎమ్మెలపై వేటు వేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. వేటు పడిన వారిలో అల్కా లాంబ, ఆదర్శ్ శాస్త్రి తదితరులు ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తీవ్రమైన రాజకీయ ప్రతికూలత ఏర్పడి కేజ్రీవాల్ సర్కార్ కుప్పకూలే పరిస్థితులు కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆప్ అనర్హత వ్యవహారంలో ట్విస్ట్ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న సంచలన నిర్ణయం చర్చనీయంగా మారింది. లాభాదాయక పదవుల వ్యవహారంలో 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని రాష్ట్రపతికి ఈసీ సిఫార్సు చేయడంతో దేశ రాజకీయాల్లో కలకలం రేగింది. రిటైర్మెంట్‌కు మూడు రోజులు ముందు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఏకే జ్యోతి ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆప్ అనుమానాలు వ్యక్తం చేసింది. హడావుడిగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించింది. ప్రధాని నరేంద్ర మోడీని ప్రసన్నం చేసుకుని, పదవీకాలం పొడిగించుకునేందుకు ఏకే జ్యోతి ఈ నిర్ణయం తీసుకున్నారని ఆప్ అధికార ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ ఆరోపించారు. కాగా, ఏకే జ్యోతి పదవీ కాలం సోమవారంతో ముగియనుంది. 23న ఆయన 65 ఏట అడుగుపెట్టనున్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలని ఆప్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేయాలని యోచిస్తున్నట్టు ఆప్ వర్గాలు వెల్లడించాయి. కోర్టుకు వెళ్లినా వెంటనే ఊరట లభించే అవకాశాలు లేవని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆప్, కేజ్రీవాల్ ఎన్నికలకు సిద్ధపడడమే మంచిదని సూచిస్తున్నారు.

కువిమర్శలను విస్మరించండి

- పార్టీ ఆశయాల కోసం పని చేయండి
- పవన్ అభిమానులకు, జనసేన విన్నపం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: జనసేన పార్టీని విమర్శలపాలు చేసేందుకు కొందరు పనిగట్టుకొని కువిమర్శలు చేస్తున్నారని, అలాంటి వారిని పట్టించుకోవద్దని పవన్ కళ్యాణ్ అభిమానులకు, తన పార్టీ శ్రేణులకు జనసేన పార్టీ విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బి.మహేందర్ రెడ్డి శుక్రవారంనాడొక ప్రకటనను విడుదల చేశారు. జనసేన పార్టీ నాలుగేళ్ల పసిప్రాయంలో ఉందని, అలాంటి పార్టీ ఎదగకుండా కొందరు ఇలా విమర్శల పాలుచేసేందుకు ప్రయత్నిస్తారని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ ఆశయాలను జనంలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలని పార్టీ శ్రేణులకు, పవన్ అభిమానులకు ఆయన విజ్ఞప్తిచేశారు. పార్టీ శ్రేణులు నడుచుకోవాల్సిన విషయంలో పవన్ కళ్యాన్ ప్రకటనలో సూచించిన సూచనలు పాటించాలని ఆయన కోరారు. పార్టీని విమర్శలపాలుచేయడం రాజకీయంలో ఓ భాగమని పేర్కొన్నారు. తెలుగు జాతి అండతో జనసేన పార్టీ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ప్రాంతీయ వాదం, కులం, మతం, భాషా వాదం విడనాడి జాతీయవాద సాధనకు కృషిచేయడం జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. కువిమర్శలపై స్పందించడం మాని పార్టీ ఆశయాల సాధనకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని ఆయన కోరారు.

హఫీజ్ సయీద్‌ను ఉరి తీయాల్సిందే

పాక్‌కు అమెరికా హెచ్చరిక!


హఫీజ్‌పై ఏ కేసూ లేదన్న పాక్ ప్రధాని



వాషింగ్టన్ : ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ముద్ర వేసిన హఫీజ్ సయీద్‌ను చట్టం ముందు నిలబెట్టి ఉరి తీయాల్సిందేనని అమెరికా వ్యాఖ్యానించింది. హఫీజ్‌పై ఎలాంటి కేసూ తమ దేశంలో నమోదు కాలేదని, ఆయనపై చర్యలు తీసుకునే అవకాశం లేదని పాక్ ప్రధాని షాహిద్ కఖాన్ అబ్బాసీ వ్యాఖ్యానించిన 24 గంటల తరువాత అమెరికా తీవ్రంగా మండిపడుతూ, పాక్‌కు హెచ్చరికలు జారీ చేసింది. హఫీజ్ సయీద్ ఉగ్రవాదేనని, గతంలో తమకు హామీ ఇచ్చినట్టుగా ఆయనను చట్టం ముందు నిలబెట్టి శిక్షించాల్సిందేనని యుఎస్ ప్రతినిధి హెదర్ న్యూవార్ట్ వ్యాఖ్యానించారు. 'యుఎన్‌ఎస్సీ 1267 ప్రకారం హఫీజ్ ఉగ్రవాది. ప్రపంచానికి ముప్పుగా పరిణమించిన లష్కరే తోయిబాకు అధినేత. ఎల్‌ఈటీని విదేశీ ఉగ్ర సంస్థగా మేము గుర్తించాం. ఎన్నో దేశాలు కూడా గుర్తించాయి. చట్ట ప్రకారం అతన్ని శిక్షించాల్సిందే' అని న్యూవార్ట్ మీడియాకు తెలిపారు. ఈ విషయంలో అమెరికా వైఖరిని ఇప్పటికే స్పష్టంగా చెప్పామని, ఈ వ్యక్తికి అత్యంత కఠినశిక్ష అమలవుతుందనే భావిస్తున్నామని అన్నారు.

గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా

కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి. అశోక్ గజపతిరాజు



విజయవాడ, సూర్య బ్యూరో: గన్నవరం విమానాశ్రయానికి అంతర్జాతీయ హోదా కల్పించనున్నామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి. అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. శుక్రవారం గన్నవరం నుంచి ముంబైకి నూతనంగా ఏర్పాటుచేసిన విమాన సర్వీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయంలో నెల రోజుల్లో కార్గో సేవలు ప్రారంభిస్తామన్నారు. సీ ఫ్లైట్స్, డ్రోన్లపై త్వరలో విధివిధానాలు రూపొందిస్తామన్నారు. అలాగే దేశ ఆర్థిక రాజధాని ముంబైతో అమరావతికి అనుసంధానం ఏర్పడిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

బ్లాక్ చైన్ క్యాపిటల్‌గా ఏపీ



ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందన్నారు. బ్లాక్ చైన్ టార్గెట్ 2019 లో భాగంగా బ్లాక్ చైన్ టెక్నాలజీ యూనివర్సిటీ ఏర్పాటుకు కోవలెంట్ ఫండ్ తో ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. 2019 లోపు 5000 మంది విద్యార్థులకు బ్లాక్ చైన్ టెక్నాలజీ లో ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్ చైన్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర యువతి యువకులకు కోవలెంట్ ఫండ్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు అందిపుచ్చుకునేలా చేయడమే ఈ ఒప్పందం లక్ష్యమని మంత్రి నారా లోకేష్ వివరించారు. రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నామని సమస్యలు అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు, సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి రాష్ట్రంలో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు. సీఎం కోర్ డ్యాష్ బోర్డ్ ద్వారా రాష్ట్రంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి తెలుసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వంలోని అన్ని శాఖలను అనుసంధానం చేస్తూ ఒకే చోట సమాచారం అంతా ఉండేలా ఈ ప్రగతి కోర్ ప్లాట్ ఫార్మ్ రూపొందించినట్లు తెలిపారు. ఏపీ ఫైబర్ నెట్ ద్వారా 149 రూపాయిలకే టెలివిజన్, వైఫై, టెలిఫోన్ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామని దీని వలన సైబర్ ఎటాక్స్ జరిగే ప్రమాదం కూడా ఉందని అందుకే బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సమాచారానికి రక్షణ కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. రాజధాని ప్రాంతంలో ల్యాండ్ రికార్డ్స్ టాంపరింగ్ జరగకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు.

5వేల మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యం : 2019లోపు 5వేల మందికి ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో మంత్రి సమక్షంలో బ్లాక్ చైన్ టెక్నాలజీ అభివృద్ధికి కోవలెంట్ ఫండ్, ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సమాచారానికి రక్షణ కల్పిస్తున్నామని, రాజధానిలో భూరికార్డుల ట్యాంపరింగ్ జరగకుండా చూస్తున్నామని తెలిపారు.



ఎస్సీ స్టడీ సర్కిల్స్‌కు కార్పొరేట్ స్థాయి : మంత్రి జగదీశ్‌రెడ్డి

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ : కార్పొరేట్ స్థాయిలో ఎస్సీ స్టడీ సర్కిల్స్‌ను అభివృద్ధి పరుస్తామని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రైవేటు స్టడీ సర్కిల్స్‌కు ధీటుగా ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసిందని, ఇప్పటివరకు సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఈ స్టడీ సర్కిల్స్‌లో మౌలిక సదుపాయాలతోపాటు వసతి మరియు భోజన సదుపాయాలను, స్టడీ మెటీరియల్‌తో పాటు మంచి ప్రతిభ గలిగిన బోధకులను నియమించామన్నారు. ఈ స్టడీ సర్కిల్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల గురించి నిర్వహించే పరీక్షలకు కావలసిన శిక్షణను ఇస్తారని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు బ్యాంకుకు సంబంధించిన ఉద్యోగాలకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణకు అర్హత పొందిన ప్రతీ విద్యార్థి శిక్షణ సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను అభివృద్ధిపథంలో నడిపించడానికి సహాయ పడాలని కోరారు. ఇప్పటివరకు ఈ శిక్షణ కేంద్రాల నుంచి 3500 మంది శిక్షణ పొంది సుమారు వంద మంది వివిధ స్థాయిల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన తెలిపారు. షెడ్యూల్ కులాల విద్యార్థులకు విదేశీ విద్యను అందించడానికి రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలు విజయవంతమైన ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని 30 రెసిడెన్సియల్ డిగ్రీ కాఏజీలను ప్రారంభించామని ఆయన తెలిపారు. షెడ్యూల్ సంబంధించిన పారిశ్రామిక వేత్తలకు టీఎస్ ఐపాస్ ద్వారా రూ.4 వేల కోట్ల నిధులను వినియోగించామన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ డైరెక్టర్ పి.కరుణాకర్, రంగారెడ్డి జిల్లా జాయింట్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- ఎంపిగానే పోటీ చేస్తా
- కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా పోటీ అనేది అబద్ధం
- మంత్రి కావాలనే కోరిక ఉన్నా అవకాశం లేదు
- 2019లో టిఆర్ఎస్‌దే అధికారం
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు
- సూర్యతో ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(సూర్యప్రతినిధి-ఖమ్మం) : కేసీఆర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటూ... రానున్న ఎన్నికల్లో ఎంపిగానే పోటిచేస్తానని ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మంలో 'సూర్యప్రతినిధి'తో మాట్లాడుతూ జిల్లా రాజకీయాలు, భవిష్యత్‌లో తన గమనం గురించి వివరించారు. ఇటీవల కాలంలో ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈసారి కొత్తగూడెం నుంచి అసెంబ్లీకి పోటిచేస్తారని ప్రచారం జరుగుతున్న నేపధ్యంలో దానికి తెరదించుతూ ఆయన తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు. కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా తాను పోటి చేస్తాననేది పచ్చ అబద్ధం. ఇది ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు. ఆ ఆలోచన తనకు లేదన్నారు. సింగరేణి ఎన్నికలసందర్భంగా ముఖ్యమంత్రి అప్పగించిన బాధ్యత మేరకు తాను కొత్తగూడెం ఇన్‌ఛార్జ్‌గా ఉండి అక్కడ యూనియన్ గెలుపుకు కృషిచేశానని అన్నారు. తనకు దగ్గరగా తిరిగి వాళ్లు కూడా నిజమే అని నమ్మేంతగా కొత్తూగూడెం నుంచి తాను పోటి చేయబోతున్నట్లు ప్రచారం జరిగింది. మంత్రి పదవి ఇస్తానంటే తప్ప అసెంబ్లీకి పోటిచేయను. తనకు మంత్రి పదవి కావాలనే కోరిక ఉన్నా, ఆవకాశం లేదు. కమ్మ సామాజికవర్గం రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాలో ఎక్కువగా ఉన్నందున వాళ్ళను కాదని వేరే వారికి మంత్రి పదవి ఇచ్చే చాన్సు లేదని కుండబద్దలు కొట్టారు. అయినా తాను టిఆర్‌యస్‌లో చేరే సందర్భంగా తిరిగి ఎంపిగానే అవకాశం కల్పిస్తామని కేసీఆర్ మాట ఇచ్చారని ఆయన మాట ఇస్తే తప్పే వ్యక్తి కాదన్నారు. కాలంలో తెలుగుదేశం, టిఆర్‌యస్ ఎన్నికల పొత్తు ఉంటే ఖమ్మం పార్లమెంట్ సీటు టిడిపికి కేటాయిస్తే నామా నాగేశ్వరరావు పోటిచేస్తారని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన దృష్టికి తీసుకుపోగా అవి అన్ని ఉహజనితమైనవి అంటూనే ఇప్పుడే ఏమి చెప్పలేమని అన్నారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందనేది ముందుగానే ఉహించటం సరైంది కాదన్నారు. అయినప్పటికి అన్నింటికి సిద్ధంగా ఉండాలని అంటూ రాజకీయసమీకరణలు, అవసరాలు, పార్టీ భవిష్యత్ దృష్ట్యా కొన్ని నిర్ణయాలు అధినేత తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఆయన నిర్ణయానుసారం నడుచూకుంటానని పొంగులేటి స్పష్టచేశారు. రాష్ట్రంలో టిఆర్‌యస్‌కు మంచి భవిష్యత్ ఉంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలు మెచ్చే పథకాలు ప్రవేశపెడుతున్నారు. సంక్షేమరాజ్యందిశగా ముందుకు వెళ్ళుతున్నాం. దేశంలోనే ఇంతమంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ఎవరులేరనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయలాంటి పథకాలను వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి చూస్తున్నారు. వారి రాష్ట్రాలలో కూడా తెలంగాణ రాష్ట్రంలో లాగా పథకాలు చేపట్టేందుకు సిద్ధపడు తున్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలనుంచి వచ్చిన వారు చివరకు కేంద్ర మంత్రులు కూడా కేసీఆర్ పాలన భాగుందని ప్రశంసిస్తున్నారు. నిరంతరం ప్రజల కోసం బడుగు బలహీనవర్గాల కోసం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారు. రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్నారు. అందువల్ల 2019 ఎన్నికల్లో అధికారం టిఆర్‌యస్‌దేనని దీమాగా చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో టిఆర్‌యస్‌కు దీటుగా నిలిచే పార్టీలేదని తమ బలం, బలగం అంతా కేసీఆరే నని అన్నారు. ఎంతో దూరదృష్టితో రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయటంతోపాటు కొత్తప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరు ఇవ్వాలనేది కేసీఆర్ కోరిక అందుకు అణుగుణంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఖమ్మంజిల్లాలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తిచేయటంతోపాటు సీతారామప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చర్యలు చేపట్టజరిగిందన్నారు. గతంలో ఎప్పుడు ఇంత వేగంగా పనులు జరగలేదు. రానున్న కాలంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషిజరుగుతుందని అన్నారు.

జిల్లాలో గ్రూపులు లేవు అంతా కేసీఆర్ గ్రూపే

జిల్లా టిఆర్‌యస్‌లో గ్రూపుల గురించి ప్రస్తావించగా ఏలాంటి గ్రూపులు లేవు. అంతా కేసీఆర్ గ్రూపేనన్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపిలు అందరం కలిసే పనిచేస్తున్నామని, మంత్రితో కలిసే అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని పొంగులేటి పేర్కొన్నారు. తమకు గ్రూపులు కట్టాల్సిన పనిలేదని ఎవరైనా గ్రూపులు కడితే కేసీఆర్ ముందు ఆటలు సాగవని అన్నారు. టిఆర్‌యస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి రాకపోవటానికి ప్రత్యేక కారణమేది లేదని ఆరోజు ఢిల్లీలో పని ఉన్నందున రాలేకపోయానన్నారు. ప్రతిదానికి రాద్ధంతం చేయటం సరైందికాదని అన్నారు. జిల్లాలో టిఆర్‌యస్‌కు మంచి ఆవకాశాలు ఉన్నాయి. కేసీఆర్ ఆలోచనల మేరకు జిల్లాలో టిఆర్‌యస్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఒకవేళ పార్టీలో ఎవరైనా మరొకరికి నష్టం జరిగే విధంగా ప్రవర్తించే ఆవకాశమేలేదని, కేసీఆర్ ముందు ఆపప్పులు ఉడకవని అన్నారు. తనకు వచ్చిన ఆవకాశం మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూస్తున్నానని అన్నారు.

రాహుల్ పోటీచేసినా గెలుపు నాదే : పొంగులేటి

రానున్న ఎన్నికల్లో కూడా విజయం తమదేనని చివరకు రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చి పోటీచేసినా తనను ఓడించలేరనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలు చైతన్యవంతులు తాను మొదటిసారి పోటీచేసినప్పటికి ఆదరించి గెలిపించారు. భవిష్యత్‌లో కూడా ఇదే ఆదరణ ఉంటుంది. అందులో సందేహం లేదని పొంగులేటి అన్నారు.

డిజిపి మహేందర్‌రెడ్డి పర్యటన రద్దు



వికారాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర డిజీపీ ఎం. మహేందర్‌రెడ్డి వికారాబాద్ పర్యటన సమయభావం లేని కారణంతో రద్దయింది. దీంతో జిల్లా పోలీసులు నైరాశ్యం చెందారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర డిజీపీ ఎం. మహేందర్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించేందుకు సమయాన్ని ఇచ్చారు. డిజిపి వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి మొట్టమొదటిసారిగా రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ టి. అన్నపూర్ణ ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందరంగా తయారు చేశారు.జిల్లా ఎస్పీ కార్యాలయం గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికి ఆమె ప్రత్యేక దృష్టి వహించి కార్పోరేట్ స్థాయిలో జిల్లా పోలీస్ కార్యాలయానికి మెరుగులు దిద్దారు. అదేవిధంగా డిజిపి చేతులమీదుగా ప్రారంభించేందుకు మహిళ 'భరోసా' కేంద్రాన్ని, సైబార్ ల్యాబ్‌లను సిద్దం చేశారు. డిజిపికి ఆలస్యం కావడంతో వికారాబాద్ జిల్లా పర్యటన చివరి నిమిషంలో వాయిదా వేసుకున్నారు. దీంతో డిజిపి రాక కోసం జిల్లా ఎస్పీ ఫరేడ్ గ్రౌండ్‌లో వేచివున్న జిల్లా పోలీస్ యంత్రంగం డిజిపి పర్యటన రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అంతే కాకుండా డిజిపి పర్యటన రద్దుతో జిల్లా ఎస్పీ టి.అన్నపూర్ణ కూడా మదనపడినట్లు సమాచారం. గత 15 రోజుల నుంచి ఎంతో శ్రమించి డిజిపి రాక కోసం అన్ని ఏర్పాట్లు చేస్తే డిజిపి పర్యటన రద్దు కావడంతో జిల్లా పోలీసులు పూర్తిగా నైరశ్యంలో మునిగిపోయారు. రాష్ట్ర డిజిపి సంగారెడ్డి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వికారాబాద్ ఎస్పీ కార్యాలయం ఫరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన హెలిఫ్యాడ్ చూట్టు తిరిగి మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి వెళ్లారు. హెలికాప్టర్‌కు సాంకేతిక ఇబ్బందులు తలెత్తుతాయని భావించి డిజిపి పర్యటనను రద్దు చేసినట్లు తెలిసింది.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపాన్యాస పోటీలు

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వయో వృద్ధులకు సంరక్షణ, భారత దేశంలో జనాభా సరళి, సమాజం యెక్క బాధ్యత మరియు యువత పాత్ర అనే అంశముపై సూర్యాపేట స్దానిక ప్రభుత్వ జూనియర్ కళా శాల నందు ఈ నెల 23 మధ్యాహ్నం 1.30 గంటలకు మహిళా, శిశు, దివ్యాంగుల,వృద్దుల శాఖ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంటర్, డిగ్రి, పీజీ, కళాశాల స్థాయి విద్యార్ధిని, విధ్యార్ధులకు ఉపన్యాస పోటీలు నిర్వహించబడునని ,స్త్రీ, శిశు, సంక్షేమ అధికారి మున్నయ్య, సూర్తి క్లబ్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతి ఒక ప్రకట నలో తెలిపారు. ఇట్టి అంశంపై జిల్లా నందు గల ఇంటర్, డిగ్రి, పీజీ కళాశాలల నుండి అమ్మాయిల విభాగంలో ప్రధమ,ద్వితియ, తృతీయ స్ధానాలు, అబ్బాయిల విభాగంలో ప్రధమ,ద్వితియ, తృతీయ స్ధానాలలో నిలి చిన విజేత ల వివరాలను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అదికారికి, సూర్పి క్లబ్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతికి గాని అందించాలని వారు కోరారు. ఈ నెల 23 న కళాశా లలో గెలుపొందిన విద్యార్ధిని, విధ్యార్ధులకు సూర్యాపేట ప్రభుత్వ కళాశాలలో తేది మధ్యాహ్నం1.30 గంటలకు ఇదే అంశంపై ఫైనల్ పోటీలలో పాల్గొనాలని వారు కోరారు. ఉపన్యాస పోటీలలో గె లుపొందిన విద్యార్థిని విద్యార్ధులకు ఈ 26న గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతుల మీదు గా బహుమ తులు, ప్రశాంసా పత్రాలు అందజేయబడునని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ 9948407124, 9494854468 కు సంప్రదించాలని వారు తెలిపారు.

'డయల్ యువర్ ఎస్పీ'కి స్పందన



సూర్యాపేటక్రైమ్, మేజర్‌న్యూస్: ప్రజల సౌకర్యార్థం జిల్లా యస్పీ కార్యాలయం నందు డయల్ యువర్ యస్పీ కార్యక్రమం నిర్వహిస్తుమని, ఈ కార్యక్రమానికి 4 గురు ఫిర్యాదు దారులు ఫోన్ ద్వారా సమస్యలు తెలిపారు. వెంటనే ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నివాస స్థలాలు, వ్యవసాయ భూములు విషయములో తగాదులు ఉంటే సంబందిత అధికారుల ద్వారా సర్వే నిర్వహించుకొని సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. నేరాలకు వల్ల జీవితాన్ని జైలుపాలు చేసుకోవద్దని, కుటుంబాన్ని దిక్కులేనిదిగా చేయవద్దని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్‌యువర్ ఎస్పీ కార్యక్రమానికి 08684254100 కు తెలియజేయాలన్నారు.

కోతల కార్పొరేట్

- అవసరం లేకపోయినా ఎడాపెడా ఆపరేషన్లు
- జబ్బును కాదు.. జేబును చూసి వైద్యం
- ఎడాపెడా కోసేస్తున్న ఆసుపత్రులు
- డాక్టర్లకు నెలవారీ టార్గెట్లు తప్పనిసరి
- పరీక్షలు, ఆపరేషన్ల పేరిట డబుల్ వాయింపు



కరీంనగర్ -సూర్యప్రతినిధి : కడుపు నొప్పా.. ఉండుకం తీసేయ్.. మోకాళ్ల నొప్పులా మోకీలు మార్పిడి చేసేద్దాం.. రొమ్ములో గడ్డలా.. బ్రెస్ట్ కేన్సర్ కావోచ్చు గడ్డలున్న రొమ్ము తొలగించేయ్, గొంతు నొప్పా టాన్సిల్స్ తొలగించేస్తే సరి అవసరం లేకున్నా సిజేరియన్లు చిన్న చిన్న సమస్యలకే గర్భసంచి తొలగింపు కాదేది ఆపరేషన్‌కు అనర్హం. ఇది ఇప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు కార్పోరేట్ ఆసుపత్రుల తీరు ఒకటి రెండు తప్ప మిగిలినవన్నీ పక్కా కమర్షియల్ అవి జబ్బును చూసి కాదు జేబును చూసి వైద్యం చేస్తున్నాయి. రోగి వస్తేచాలు ముందు పరిక్షలు, తర్వాత ఆపరేషన్ అంటు వాయిం చేస్తున్నాయి. ఇక సిజేరియన్ ఆపరేషన్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ప్రతి నెలా ఇన్ని ఆపరేషన్లు చేయాలంటు డాక్టర్లకు టార్గెట్లు ఇటీవలి కాలంలో అనవసర శస్త్ర చికిత్సలు బాగా పెరిగి పోతున్నాయని స్వయంగా వైద్యులే ఒప్పుకొంటున్నారు. అవసరం లేదంటూ అవయ వాలు తొలగించే దోరణికి కారణం డబ్బు మాత్రమే కాదు.

వైద్యుల ఆలోచనా ధోరణిలో వచ్చిన మార్పులు కూడా ఇందుకు కారణమవుతున్నాయి. ఏదైనా సమస్య వస్తే విచ్చల విడిగా మందులు రాయడం, శస్త్ర చికిత్స చేయడం, గర్భాశయం లాంటి అవయవాలను తొలగించేస్తే ఒక పని అయిపోతుందనడం మొదలైంది.

రోగులు మారాలి

అనవసర శస్త్రచికిత్సలు, చికిత్సలకు సంబంధించి వైద్యుల ఆలోచనా దోరణి మాత్రమే కాదు. రోగాలు వైఖరిలోను మార్పులు రావాల్సిన అవసరం ఉంది. ఆపరేషన్ చేయించుచేసుకుంటే పోతుంది. అనే దోరణి తగ్గాలి. ఒకవేళ వైద్యులు అలా ఏదైనా చెప్తే మరో ఇద్దరు, ముగ్గురు వైద్యుల సలహా తీసుకోవాలి. అందులో తప్పేమీ లేదు. అలాగే గతంలో ఏదైనా అనారోగ్యం, వస్తే కుటుంబ వైద్యుడి వద్దకు వెళ్లేవారు. వారు అనవసర పరీక్షలు చేయించే వారు కాదు. తప్పనిసరి సంద ర్భాల్లో స్పెషలిస్టులకు సిపారసు చేసే వారు. కానీ ఇపుపడు తలనొప్పి రాగానే న్యూరా లిజిస్టు దగ్గరకు, గుండెల్లో మంటగా అనిపిస్తే కార్డియాలజిస్టు దగ్గరకు ఇలా నేరుగా స్పెషలిస్టుల వద్దకు వెళ్లడం పెరిగింది.

కేన్సర్ లేదు... రొమ్ము తీసేశారు

కొన్ని కార్పోరేట్ ఆసుపత్రులు ఇటివల అనవసర సర్జరీలు ఏడాపెడా చేసేస్తోంది. రొమ్ములో గడ్డలున్న ఓ మహిళ సదరు ఆసుపత్రికి వెళితే బ్రెస్ట్ క్యాన్సర్ అని భయపెట్టి ఆపరేషన్ చేసి రొమ్ము తీసేశారు. తీరా, సెకండ్ ఒపినియన్ తీసుకుంటే, అసలు ఆమెకు రొమ్ము కేన్సరే లేదని తేలింది.

అనవసరమని తీసేయడం సరికాదు

శరీరంలో పనికిరాని అవయం అంటు ఉండదు. అవసరమనుకుంటేనే ఆపరేషన్ చేయాలి. ప్రస్తు తం బిజినెస్ పీపుల్ వైద్య రంగంలోకి వచ్చారు. ఎథిక్స్ బాగా తగ్గాయి. వైద్యులు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. పైగా నెల తిరిగే సరికి కార్పోరేట్ ఆసుపత్రుల్లో టార్గెట్లు తప్పని సరి, ఇక నేటితరం డాక్టర్లకు క్లినికల్ నాలెడ్జ్ బాగా తగ్గింది. పూర్తిగా యంత్రాలపైనే ఆధారపడు తున్నారు.

వైద్యం వ్యాపారం..

వైద్యం పూర్తి స్థాయిలో వ్యాపారమవ్వడం ఎక్కువైంది. నిజానికి ఆపరేషన్ లేకుండా సాధ్యమైనంతా వరకు మందులతో రోగి జబ్బును నయం చేయాలి కాని ఇప్పుడు శస్త్ర చికిత్సలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. అవసరం లేకపోయినా పరీక్షలు, మందులు, శస్త్ర చికిత్సలు చేయడం అనైతికం.

కమీషన్ ఏజెంట్ల నియామకం

పల్లె ప్రాంతాల్లో ఆర్ఎంపి వైద్యులను ఉమ్మడి జిల్లాలోని పలు కార్పోరేట్ ఆసుపత్రుల వారు కమీషన్‌లపై ఏజెంట్లుగా నియమించుకుంటు న్నారు. వారివారి గ్రామాల్లో అమాయకులైన ప్రజ లకు ఏదైనా రోగం వస్తే ఆ ఆర్ఎంపి దండుకున్న కాడికి దండుకుని, రోగం నయం కావడం లేదని కార్పోరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తుంటారు. ఆ ఆర్ఎంపి వైద్యుడు అతనికి ఉన్న కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలలో స్వయాన ఆయన ఆసుపత్రికి తీసుకువెళ్లి రోగికి వైద్య పరిక్షలు దగ్గరుండి చేయించి రోగి బంధువుల నుండి మార్కులు కొట్టేస్తాడు. గ్రామంలో ఆయనకు మంచి పేరుతో పాటు ప్రజల్లో నమ్మకం కూడా పెరుగుతుంది.

ఈ నమ్మకంతో ప్రతి రోగిని ఆయన చేసిన వైద్యానికి నయం కాక పోతే కమిషన్ కోసం ఆయనకు కావాల్సిన కార్పోరేట్ ఆసుపత్రికి తరలిస్తు రూ. 2 వేల నుండి 5 వేల వరకు కమిషన్ జేబు లేసుకుంటున్నారు.

ఇలా ఆర్ఎంపి వైద్యులతో పాటు కార్పోరేట్ వైద్యులు కూడా రోగికి అవసరం లేకున్నా ఆపరేషన్లు చేస్తు వేలాది రూపాయాలను నుండి లక్షలాది రూపాయలను దండుకుంటున్న సంఘట నలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రోజు జరుగుతునే ఉన్నాయి.

సీఎం సొంత జిల్లాలోనే రైతు ఆత్మహత్యలు

- రైతులవి ఆత్మహత్యలు కావు ప్రభుత్వం చేయిస్తున్న బలవంతపు హత్యలు
- సీఎం కేసీఆర్ కేవలం ప్రగతి భవన్‌కే పరిమితం
- సంగారెడ్డి రైతు ధర్నా సభలో మండిపడ్డ రాష్ట్ర మాజీ విప్ , సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



సంగారెడ్డి, మేజర్‌న్యూస్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ స్వంత ఉమ్మడి జిల్లా మెదక్‌లో రైతుల ఆత్మహత్యలు అధికమయ్యాయని రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం తోకముడిచిందని, దీంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని రాష్ట్ర మాజీ విప్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి మండిపడ్డారు. రైతులవి ఆత్మహత్యలు కావని, ప్రభుత్వం చేయి స్తున్న బలవంతపు హత్యలుగా మారాయని ఘాటుగా స్పందించారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహాధర్నాలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తమ పంటలను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ కేవలం హైద్రాబాద్‌లోని ప్రగతిభవన్‌కే పరిమితమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు రైతుల వద్దకు వచ్చి మాట్లాడే ధైర్యం లేద న్నారు. రైతుల వద్దకు వస్తే రైతుల సమస్యలు, గోడు తెలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలిచే నమ్మకం లేక పెట్టుబడి రాయితీని ప్రకటించిన సీఎం రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేస్తున్న మందకృష్ణను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. సోనియా భిక్షతో సీఎం అయిన కేసీఆర్ తెలంగాణలో కుటుంబ పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

రాబోవు ఎన్నికల్లో రైతులు టీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆకాంక్షించారు.

బిందు-తుంపర సేద్య పరికరాల ప్రదర్శన



సూర్యాపేట, మేజర్‌న్యూస్: బిందు-తుంపర సేద్య పరికాల ప్రదర్శన నిర్వహణ మరియు యాజమన్యం పై జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమశాఖ సూర్యాపేట జిల్లా ఆద్వర్యంలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్స్ లి. కంపెనీ ప్రదర్శన వాహనము శుక్రవారం జిల్లా కేంద్రాన్ని చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 8రోజుల నుండి జిల్లాలోని వివిధ గ్రామలలో సంచార వాహనంలో బిందు మరియు తుంపర సేద్య పరికరాల ప్రదర్శన నిర్వహణపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సమికృత భవన సముదాయం నందు పరికరాల ప్రదర్శన ఉంచామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీని వినియోగించం కొని రైతులు బిందు-తుంపరసేద్య పరికరాలను తమ పోలాలలో బిగించుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీధర్, హెచ్‌ఓటి శ్యాంసుందర్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్, జయప్రకాష్‌రెడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బోర్డు తిప్పేసిన సేవా చి(ఛీ)ట్‌ఫండ్స్

రూ.40 కోట్లకు పైగా సభ్యులకు కుచ్చుటోపీ



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లాలోని కోదాడ పట్టణంలో 20 సంవత్సరాలుగా సేవా చిట్ ఫండ్స్ పేరుతో నమ్మకంగా సేవలందిస్తూ రూ. 50 వేల నుంచి రూ.25 లక్షల వరకు 33 గ్రూపులతో రూ.40 కోట్లకు పైగా ప్రజల వద్ద నుంచి చిట్ ఫండ్స్ రూపంలో సేకరించి బోర్డు తిప్పేసిన ఉదంతం శుక్రవారం కోదాడలో వెలుగులోకి వచ్చింది. మందడపు కోటేశ్వరరావు కోదాడలో ఆదర్శ పాఠశాలను నిర్వహిస్తూ సేవా చిట్ ఫండ్స్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజుల క్రితం హఠాత్తుగా కన్పించకుండాపోయి 2 రోజుల్లో మళ్లీ ప్రత్యక్షమై తనకు ఆస్తులున్నాయని, అందరికీ డబ్బులు చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. ఖమ్మం జిల్లాలో తనకున్న ఆస్థులను ఇతరుల పేర్లతో విక్రయ రిజిస్ట్రేషన్ చేసి గురువారం నుంచి ఇంటికి తాళం వేసి, సెల్ స్విచాఫ్ చేసి ఉండడంతో ప్రజలు లబోదిబోమంటూ సేవా చిట్స్ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని వాపోయారు.

స్వర్ణపుష్పాలసేవ జాడ ఏదీ!

కనుమరుగవుతున్న దాతల ఆశయాలు?



అన్నవరం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోన్న తూర్పుగోదావరి జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్యానారాయణ స్వామివారి ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రతీ ఏకాదశి పర్వదినమున స్వర్ణపుష్పాలతో సేవచేసే భాగ్యాన్ని కలిగించమని ఓదాత 108 స్వర్ణపుష్పాలను చేయించి 2015 లో అప్పటి దేవస్దానం ఇన్‌చార్జి ఈఓ జగన్నాధరావు సమక్షంలో అధికారులకు అందజేశారు. దాత ఆశయానికి అనుగుణంగా స్వర్ణపుష్పాలతో అప్పట్లో సేవను మొదలుపెట్టిన అర్చకులు కమర్షియల్‌గా ఆలోచన చేసి స్వర్ణపుష్పార్చన సేవ పేరుతో భక్తులు పాల్గొనేలా చేస్తే బాగుంటుందని అధికారులకు తెలియపరచడంతో స్వర్ణపుష్పార్చనసేవ కార్యక్రమాన్ని అధికారులు రూపొందించారు. తెల్లవారుజామున 3గంటలకు జరిగే స్వర్ణపుష్పార్చనసేవలో పాల్గొనదలిచే దంపతులు రూ.3వేలు చెల్లించి పూజలో పాల్గొనవచ్చునని ప్రచారాన్ని విస్త్రతం చేశారు. దీంతో భక్తుల నుంచి అనూహ్యస్పందన రావడంతో అధికారులు అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేశారు. ప్రతీ ఏకాదశి పర్వదినాన జరిగే ఈ సేవను ముఖ్యమైన పర్వదినాల్లో కూడా చేసేలా మార్పులు చేశారు. దీంతో రానురాను ఈ సేవలో పాల్గొనేందుకు భక్తుల నుంచి ఆశక్తి కనిపించకపోవడంతో అధికారులు కూడా నిర్లక్ష్యం వహించి కార్యక్రమానికి స్వస్తి పలి కారు. దాతల ఆశయాలను కూడా అధికారులు నీరు గారు స్తున్నారన్న విమర్శలు కూడా ఎక్కువగా వినిపిస్తున్నాయి. దాతల కోసం వెంపర్లాడే అధికార యంత్రాంగం దాతలు ముందు కొచ్చి విరాళాలు అందించిన తరువాత వారి ఆశయా లకు తూట్లు పొడుస్తుండడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా స్వర్ణపుష్పార్చన సేవ ఎలా ఉన్నా స్వామివారి సేవలో కూడా ఉపయోగించని స్వర్ణపుష్పాలు అసలు ఉన్నా యా? లేవా? అనేది ఆలయంలోని అర్చకులను మీమాంసలో పడేసింది.

'గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి'



సూర్యాపేట, మేజర్‌న్యూస్: ఈ నెల 25 వరకు నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ల తో, అధికారులతో హరితహారం, రెవెన్యూ భూ ప్రక్షాళన, నూతన గ్రామ పంచాయితీ, హరిత హారంపై ఏర్పాటు చేసిన మీడియో కాన్సరెన్స్‌లో మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్ధం నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటులో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై సమీక్షించారు. ఏర్పాటుకొరకు అన్ని జిల్లాలో ప్రతిపాదనలు సిద్ధం చేసి చేయాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీల మ్యాప్‌లను తయారీలు సర్వే నెంబర్లు, గ్రామ పంచాయితీ వార్డులు, తదితర వివరాలను సూచించిన నమూనా నివేదికలో పొందుపర్చాలని అన్నారు. ఈ వీడి యో కాన్సరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి, డిఆర్ డిఎ, పిడి కిరణ్ కుమార్, డిఎఫ్ఓ ప్రవీణ్, వ్యవసాయ శాఖ అధికారి జ్యోతి ర్మయి, డిపిఓ రామ్‌మోహన్‌రావు, ఆర్‌బబ్యూస్ ఈఈ, మోహన్‌రరెడ్డి, ఉద్యానవనశాఖ అధికారి శ్రీధర్‌లు పాల్గొన్నారు.

ఆయేషా హత్య కేసు మళ్లీ దర్యాప్తు

ఏపీ హైకోర్టు కీలక తీర్పు

హైదరాబాద్, సూర్య బ్యూరో : ఆయేషా హత్య కేసులో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు సంచలన తీర్పు చెప్పింది. ఈ కేసును మళ్లీ దర్యాప్తు చేయాల్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. దర్యాప్తు నివేదికను ఏప్రిల్ 20లోగా నివేదిక సమర్పించాలని పోలీసు శాఖను ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని, పూర్తయ్యేంత వరకు విచారణలో పాల్గొనే పోలీసు అధికారులను మార్చవద్దని స్పష్టంచేసింది.

తీర్పును స్వాగతిస్తున్నాం :

తమ కుమార్తె హత్యకేసులో అసలు దోషిని పట్టుకునేందుకు కేసును పునర్విచారణ జరపాలన్న హైకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆయేషా మీరా తల్లి శంషాద్ బేగం అన్నారు.

తన కూతుర్ని చంపిన అసలు దోషులు ఇప్పటికీ తప్పించుకు తిరుగుతున్నారని, హైకోర్టు ఆదేశాలతో వారికి తప్పక శిక్ష పడుతుందన్న విశ్వాసం తమకుందన్నారు. ఆయేషా హత్యకేసులో సత్యంబాబుకు సంబంధం లేదని తాము తొలి నుంచి చెబుతున్నా ఎవరూ వినిపించుకోలేదని, అమాయకుడిని దోషిగా తేల్చే ప్రయత్నం చేశారని అన్నారు. కేసు విచారణలో జోక్యం చేసుకున్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అసలు నేరస్తులను తప్పించిందని ఆరోపించారు. ఆయేషా హత్య కేసులో అసలు ముద్దాయిలను వెంటనే అరెస్టుచేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.



2019 కల్లా సంపూర్ణ అక్షరాస్యత

- **మార్చి 15లోగా 4 వేల వర్చువల్ తరగతి గదులు సిద్ధం**
- **నాలెడ్జ్ హబ్ నా లక్ష్యం : ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,సూర్య ప్రధాన ప్రతినిధి : 2019 నాటికి ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా అవతరించేలా చూడాలని జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో అన్నారు. పాఠశాలకు వెళ్లే వయసున్న ప్రతి చిన్నారి కచ్చితంగా చదువుకునేలా ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని, నూతన విద్యా సంవత్సరానికి ఇంకా ఆరు నెలలే సమయం వుందని చెప్పారు. ఈ విషయంలో నూరు శాతం నమోదయ్యేలా విద్యాశాఖ లక్ష్యం పెట్టుకోవాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మలచాలన్న తన లక్ష్య సాధనకు జిల్లా కలెక్టర్లు తోడ్పడాలని ముఖ్యమంత్రి సూచించారు. లెర్నింగ్, ఈ లెర్నింగ్ నిరంతర ప్రక్రియగా వుండాలని చెప్పారు. 60 పాఠశాలలు ఒక గ్రూవుగా ఏర్పాటుచేసి మొత్తం నాలుగు వేల క్లౌడ్ ఆధారిత వర్చువల్ తరగతులను మార్చి 15లోగా ప్రారంభించాలని నిర్దేశించారు. అత్యుత్తమ అధ్యాపకులను గుర్తించి వారి చేత కంటెంట్ రూపొందించాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో వర్చువల్ విద్యాలయాలు ఉంటే వాటిని పరిశీలించి బెస్ట్ ప్రాక్టీసెస్ అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. వర్చువల్ క్లాస్ రూములు రాష్ట్రంలో ఏర్పాటు చేయడం విప్లవాత్మకం అని వర్ణించిన ముఖ్యమంత్రి ప్రతి శాఖలో ఐవోటీ సమన్వయకర్తలను నియమించుకుని సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలన్నారు.





అన్ని జిల్లాలలో ఐటీ టవర్లు...

అన్ని జిల్లాలలో ఐటీ టవర్లు నిర్మించడంపై జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలను ఐటీ హబ్‌లుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో ఆర్టీజీ సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను కేటాయించడంలో జిల్లా కలెక్టర్లు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రెండు నెలల్లో అన్ని జిల్లాలలో ఆర్టీజీ కేంద్రాల నిర్మాణం పూర్తవ్వాలని ఆదేశించారు.

డ్రోన్-మేడిన్ ఏపీ...

ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్స్ సొసైటీ, ఓమ్ని ప్రెసెంట్ సంయుక్త భాగస్వామ్యంతో రూపొందించిన డ్రోన్‌ను జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. డ్రోన్ విశిష్టత, పనితీరును ముఖ్యమంత్రికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. విశాఖలో డ్రోన్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పిన తర్వాత తయారైన మొదటి డ్రోన్ ఇదే కావడం విశేషం. సాంకేతికతంగా ఉన్నత శ్రేణికి చెందడమే కాకుండా, మార్కెట్లో మిగిలిన డ్రోన్లు కన్నా తక్కువ ధరకు అందుబాటులో లభిస్తోంది. డ్రోన్ల వినియోగం క్రమక్రమంగా పెరుగుతోందని, వినూత్న ఆలోచనలతో డ్రోన్ల ద్వారా ఇంటింటికీ ఆహారం సరఫరా చేసే ఎంటర్‌ప్రెన్యూర్ తిరుపతిలో ఉన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.


జూలై 1 నుంచి ముఖ గుర్తింపుతో ఆధార్



విజయవాడ, సూర్య బ్యూరో : అరిగిపోయిన వేలిముద్రల వల్ల 'ఆధార్'లో పొందుపర్చిన వివరాలతో బయోమెట్రిక్ జత కలవక ఇబ్బంది పడుతున్న వారి కష్టాలు త్వరలోనే తొలగిపోను న్నాయి. ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) సదుపాయాన్నీ విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) అందు బాటులోకి తీసుకురానుంది. వయసురీత్యా, కష్టమైన పనులు చేయటం వల్ల కొందరికి వేలిముద్రలు అరిగి పోతుంటాయి. అటువంటి వారు ఆధార్ సంఖ్యను తెలిపినప్పటికీ ఉడాయ్ వద్ద నిక్షిప్తమై ఉన్న వివరాలతో సరిపోల్చుకోవటానికి సాధ్యం కావటంలేదనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిని పరిష్కరించేందుకు జులై 1వ తేదీ నుంచి ముఖ గుర్తింపునకూ అనుమతిస్తున్నామని ఉడాయ్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, ముఖ గుర్తింపుతో పాటు కంటి పాప (ఐరిస్), ఓటీపీ(వన్‌టైమ్ పాస్‌వర్డ్) లలో ఏదో ఒకటి కూడా జత కలవాల్సి ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది. పౌరులు దీనికోసం మళ్లీ ఫొటోలు దిగాల్సిన అవసరంలేదు. ఆధార్ సంఖ్య జారీ కోసం బయోమెట్రిక్, తదితర వివరాలతోపాటు ఫొటోలు కూడా సంస్థ సేకరించిన నేపథ్యంలో అవే సరిపోతాయని, దీనికి అవసరమైన అదనపు సాంకేతికతను సమకూర్చుతామని ఉడాయ్ స్పష్టం చేసింది.

ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడలో మొట్టమొదటిగా అసోసియేషన్ ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం విజయవాడలోని తుమ్మపల్లి కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. సభాధ్యక్షులుగా తుర్లపాటి కుటుంబరావు వ్యవహరించగా ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ బుద్దావెంకన్న, ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, మేయర్ కోనేరు శ్రీధర్, డిప్యూటీ మేయర్ గోగుల రమణ, మునిసిపల్ కమీషనర్ జె.నివాస్, టీడీపీ నాయకులు దేవినేని అవినాష్, దేవినేని చందు, కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు తదితరులు హాజరై అసోసియేషన్ వారిని అభినందిస్తూ వీరు చేస్తున్న కార్యక్రమాలు తోడ్పాటు ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. నగరంలో వున్న ఫొటో, వీడియోగ్రఫీ, అనుబంధ సంస్థలకు అభినందనలు తెలియజేశారు. ప్రెసిడెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ తమ వృత్తిలో నిష్ణాతులుగా తీర్చిదిద్ది కోచింగ్ ఇచ్చేందుకు ప్రత్యేక కేంద్రం కొరకు ప్రభుత్వం స్థలం కేటాయిస్తే బాగుంటుందని, ఇన్సూరెన్స్, వైద్యసదుపాయం, ఇళ్ళస్థలాల కేటాయింపు, రుణసదుపాయాలు తదితర సంక్షేమ పథకాల ద్వారా తమను ఆదుకోవాలని ఎన్నోవందల కుటుంబాలు దీనిపై ఆధారపడి వున్నాయని వారి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారికి జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డి.వెంకటరావు, ఎగ్జిక్యూటివ్ హెడ్గ జగదీష్, జాయింట్ సెక్రటరీ శ్యాం, వైస్ ప్రెసిడెంట్స్ పి.రత్నకుమార్, మూర్తి, మధు, ట్రెజరర్ బాబు, రాజు, వేముల వెంకట్రావు, పిఆర్‌ఓ బుజ్జి, కమిటీ సభ్యులు సిద్దు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆప్కోలో అధునాతన డిజైన్ల వస్త్రాలు, జ్యూయలరీ అమ్మకాలు

మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో ఆప్కో షోరూంలను ఆధునీకరించి వినియోగాదారులను ఆకట్టుకునే రీతిలో అధునాతన డిజైన్లలతో కూడిన వస్త్రాలతోపాటు జ్యూయలరీ అమ్మకాలను నిర్వహించేలా ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర చేనేత బిసి సంక్షేమం రవాణా శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. నగరంలో అత్యాధునిక హంగులతో రూపొందించిన ఆప్కో అమరావతి హ్యాండ్‌లూమ్ హౌస్ ఎసి షోరూంను ప్రారంభించిన మంత్రి సందర్భంగా మాట్లాడుతూ చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి పరిచి నేత కళాకారులకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహాత్మాగాంధీ గుణకర్ భీమా యోజన పథకం ద్వారా చేనేత కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ షోరూంలకు ధీటుగా ఆప్కో షోరూంలను ఆధునీకరించి వస్త్రాభిమాను అభిరుచులకు అనుగుణంగా ఆధునాతన డిజైన్లలు గల వస్త్రాలను అమ్మకాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆప్కో షోరూమ్‌లలో కేవలం వస్త్రాల అమ్మకాలకే పరిమితం కాకుండా జ్యూయలరీ అమ్మకాలను కూడా నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రజలు చేనేత వస్త్రాలు ధరించడంవల్ల దేశ ఆర్థిక పరిపుష్టికి దోహదపడుతుందని భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు చేనేత వస్త్రాల వినియోగం పై మరింత మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆప్కో డివిజనల్ మేనేజర్ టి.నరసింహామూర్తి మాట్లాడుతూ నూతన షోరూంలో ఆధునాతన డిజైన్లలతో కూడిని ఉప్పాడ, వెంకటగిరి, ధర్మవరం, బందరు, రాజమండ్రి, మంగళగిరి, పోచంపల్లి, గద్వాల్ చీరలు బెడ్‌షీట్స్, టవల్స్, లుంగీలతోపాటు రెడిమేడ్ వస్త్రాలను విక్రయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, ఎమ్ఎల్‌సి పోతుల సునీత, ఆప్కో ఛైర్మన్ గుజ్జుల శ్రీను, మేనేజింగ్ డైరక్టర్ ఐ.శ్రీనివాస నరేష్, జనరల్ మేనేజర్ కె.ఎం.నాయుడు, మార్కెటింగ్ అధికారులు ఎల్. రమేష్, పి.జె.కె రాజేశ్వరరావు, షోరూం మేనేజర్లు వై. గోపాలకృష్ణ, డి. వెంకటేశ్వర్లు, ఆప్కో డైరెక్టర్లు ఎమ్.నరసింహారావు, ఎమ్. సత్యనారాయణ, డి.వెంకటరమణ, పి. నాగలక్ష్మయ్య, పి.చెంచలరావు, పి.



శ్రీనివాసులు, డి. సత్యనారాయణ, ఎం. వీరరాజు, మాజీ ఛైర్మన్ ఎం. హనుమంత రావు, ఆప్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన స్పీకర్




గుంటూరు, సూర్య బ్యూరో : కోటప్పకొండలో జరుగు తున్న ఆయా అభివృద్ధి పనులను శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రీనరీ, అటవీ సహజ లక్షణాలు కోల్పో కుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారు లను స్పీకర్ ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనుల నిర్వహ ణలో ఎలాంటి అవకతవకలు జరగరాదన్నారు. స్పీకర్ కోడెల వెంట ఆయా శాఖల అధికారులున్నారు.

గన్నవరం విమానాశ్రయానికి మహర్దశ



విజయవాడ, సూర్యబ్యూరో : గన్నవరం విమానా శ్రయానికి అంతర్జా తీయ హోదా కల్పించనున్నా మని కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి పి. అశోక్ గజపతి రాజు పేర్కొ న్నారు. శుక్రవారం గన్న వరం నుంచి ముంబైకి నూతనంగా ఏర్పాటుచేసిన విమాన సర్వీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయంలో నెల రోజుల్లో కార్గో సేవలు ప్రారంభిస్తామన్నారు. సీ ఫ్లైట్స్, డ్రోన్లపై త్వరలో విధివిధానాలు రూపొంది స్తామన్నారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైతో అమరావతికి అనుసంధానం ఏర్పడిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

విజయవాడ నుంచి ముంబయికి విమాన సర్వీసు



విజయవాడ, సూర్య బ్యూరో : గన్నవరం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబై కి విమాన సర్వీసు శుక్రవారం ప్రారంభమైంది. కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు ఈ విమాన సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఈ విమాన సర్వీసు వల్ల ముంబై వెళ్ళే వారు ఇక నేరుగా ప్రయాణం చేయవచ్చన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వల్లభనేని వంశీమోహన్, బోడె ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. వీరిలో టిడిపి ఎమ్మెల్యే బొండా ఉమ, గద్వాల్ ఎమ్మెల్యే డి.కె.అరుణ, ఎమ్మెల్సీ గాలి ముద్దుక్రిష్ణమనాయుడు, బిఎస్ఎఫ్ అడిషనల్ డిజి పి.ఎస్.నందు, ఎమ్మెల్యే సుగుణమ్మ, నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు బీదా రవిచంద్ర, ప్రముఖ సినీనటుడు చిరంజీవి కుమార్తె శ్రీజ దంపతులు తదితరులు ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు.

రథసప్తమిన ఫేస్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘా

తిరుమల, సూర్య ప్రతినిధి : తిరుమలలో జనవరి 24న రథసప్తమినాడు ఫేస్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘా ఉంచుతామని, మొత్తం 600 మంది నిఘా, భద్రతా సిబ్బందితో భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని టిటిడి సివిఎస్‌వో ఆకే రవికృష్ణ తెలిపారు. తిరుమలలోని పిఏసి-4లో గల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం సివిఎస్‌వో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిఎస్‌వో మాట్లాడుతూ రథసప్తమినాడు ఏడు వాహనాలపై స్వామివారు మాడ వీధుల్లో విహరిస్తారని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతప్తికరంగా వాహనసేవలను భక్తులు దర్శించుకునేలా భద్రతా ఏర్పాట్లు చేపడతామని చెప్పారు. ఫేస్ ట్యాగర్ అనే సంస్థ సహకారంతో 200 మంది భద్రతా సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సెక్యూరిటీ యాప్‌పై శిక్షణ ఇప్పిస్తామన్నారు. దర్శనం, గదులు, లడ్డూ దళారులు, జేబుదొంగల ఫొటోలను ఈ యాప్‌లో పొందుపరిచామని తెలిపారు. ఇలాంటి వారిని ఫొటో తీస్తే ఈ యాప్ ద్వారా వారి గతాన్ని తెలుసుకోవచ్చున్నారు. మాడ వీధుల్లోని 11 గేట్ల నుంచి భక్తులను గ్యాలరీల్లోకి అనుమతిస్తా మన్నారు. ప్రతి గ్యాలరీలో భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. తిరుమలలో మొదటి దశలో జరుగుతున్న సిసిటివిల ఏర్పాటు పనులు ఫిబ్రవరి మొదటివారంలో పూర్తవుతాయని సివిఎస్‌వో వివరించారు. మీడియా సమావేశంలో విఎస్‌వోలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి, ఎవిఎస్‌వోలు, విఐలు పాల్గొన్నారు.

ప్లానింగ్‌తో కూడిన విద్యనందిస్తే విజయం తథ్యం




విజయవాడ, సూర్య బ్యూరో : ప్లానింగ్‌తో కూడిన విద్యను అందిస్తే విద్యార్థులకు విజయం తథ్యమని గురుకుల్ విద్యా సంస్థ డైరెక్టర్లు వెంకట శేఖర్, కాశీ వెంకటరెడ్డి, వినోద్‌కుమార్, అరుణ్‌కుమార్, సంపత్‌రావులు అన్నారు. ఈ సంవత్సరం ప్రకటించిన సీఏ, సిపిటి ఫలితాలలో తమ విద్యార్థిని టివిఎస్ కోటేశ్వరి 192/200 మార్కులతో భారతదేశంలోనే టాపర్‌గా నిలిచి 90 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచిన సందర్భంగా ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఏ, సీఎంఏ కోర్సులతోపాటు ఇంటర్మీడియట్ ఎంఇసి గ్రూప్‌లకు శిక్షణనిస్తామని తెలిపారు. ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నామన్నారు. దీనికి కారణం ప్లానింగ్‌తో కూడిన విద్యనందిస్తూ విద్యార్థులను పరీక్షలకు తయారు చేయడానికి అత్యుత్తమ అధ్యాపకులు కలిగి వుండటమేనని తెలిపారు. మా కోచింగ్‌తోపాటు విద్యార్థులలో ఇంట్రెస్ట్ అవసరమన్నారు. మామీద విద్యార్థుల తల్లిదండ్రులు పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను తీర్చిదిద్దడానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో

గుంటూరు జిల్లా అగ్రస్థానం

- **సంక్షేమ పథకాల ఫలాలు లబ్ధిదారులకు చేరాలి**
- **జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



అమరావతి, సూర్యబ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను పకడ్బందీగా అమలుచేయడంలో గుంటూరు జిల్లాను అగ్రస్థానంలో నిలిపినందులకు జిల్లా యంత్రాగాన్ని అభినందిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండో రోజైన శుక్రవారం ముఖ్య మంత్రి నివాసం సమీపంలో గ్రీవెన్స్ హాలులో జరిగిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధి కారుల, 13 జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య ఆరో గ్యం, గృహ నిర్మాణం, పౌర సరఫరాలు, మహిళా శిశు సంక్షేమం, సాంఘిక, గిరిజన సంక్షేమం, పంచాయితీ రాజ్, తదితర శాఖల అమలుతీరుపై సమీక్షిం చారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఎదురౌతున్న సమస్యలను సమర్ధవంతంగా అధిగమించి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. గృహ నిర్మాణం కార్యక్రమం క్రింద చేపడుతున్న వివిధ పథకాల అమలు నేపథ్యంలో 2019, జనవరి నాటికి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలను అనుసరించి పనులను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజా పంపిణి వ్యవస్థ క్రింద చేపడుతున్న నిత్యావసర సరుకుల పంపిణిలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అమలు చేస్తున్న వివిధ పథకాలను పకడ్బందీగా నిర్వహించడంలో గుంటూరు జిల్లా అగ్రస్థానంలో ఉన్నందుకు అభినందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమ పథకాల ఫలాలు లబ్దిదారులకు చేరాలని ఆయన స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఏ కార్యక్రమాలైనా ప్రజా సాధికార సర్వే ఆధారంగా లబ్దిదారులకు చేరాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కోన శశిధర్ మాట్లాడుతూ, మాహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులను, నిర్వహించిన రికార్డులను ఇటీవల జిల్లాలో పర్యటించిన కేంద్ర బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిందని సీఎం నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జింఖాన ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనానికి నిధులు విడుదల చేయవలసినదిగా కలెక్టరు కోన శశిధర్ ముఖ్యమంత్రిని కోరారు.


కృష్ణా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా శ్రీధర్‌రెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో : ఇండి యన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కృష్ణా జిల్లా శాఖ ఛైర్మన్‌గా మరోసారి ప్రముఖ దంత వైద్యులు, భారత రాష్ట్రపతి బంగా రు పతాక గ్రహీత డా॥ ఎ. శ్రీధర్‌రెడ్డి ఎన్నిక య్యారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కృష్ణా జిల్లా రెడ్‌క్రాస్ సర్వ సభ్య సాధారణ సమావేశం జరిగింది. కృష్ణా జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు బి. లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు డిఆర్‌ఓ బి.ఆర్.అంబేద్కర్ సమా వేశానికి అధ్యక్షత వహించి నూతన సభ్యులకు, ఛైర్మన్‌కు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సాధారణ సమావేశంలో పాల్గొని తనను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఛైర్మన్ బాధ్యతలు అందించిన సభ్యు లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవలు అందించడానికి కంకణ బద్ధుడనై వుంటానని తెలియ జేశారు. కృష్ణాజిల్లా రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుల నియామకానికి సభ్యు లందరూ ఏకగ్రీవంగా 15 మంది సభ్యులను ఎన్నుకున్నారు. రాబోయే మూడు సంవత్సరాలకు ఈయనే ఛైర్మన్‌గా కొనసాగుతారు. ట్రెజరరీ, గౌరవ జనరల్ సెక్రటరీ డా॥ ఇళ్ళ రవి ఆడిటెడ్ ఎక్కౌంట్స్ సమర్పించగా సభ్యులు ఆమోదిం చారు. వైస్ ఛైర్మన్‌గా ఎ.బి.కోటేశ్వరరావు ఎన్నిక కాబడ్డారు.

95శాతం నాయకులు రాస్కెల్స్

సినీనటుడు మోహన్‌బాబు



హైదరాబాద్, సూర్య ప్రతినిధి : 95 శాతం మంది రాజకీయ నాయకులు రాస్కెల్స్ అని ప్రముఖ నటుడు మోహన్‌బాబు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం ఇండియా టుడే నిర్వ హించిన కాన్‌క్లేవ్ రెండోరోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన సెషన్‌లో మోహన్‌బాబు, ఆయన కుమార్తె మంచు లక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు సినిమాలు, రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ సినిమాలు వేరు.. రాజకీయాలు వేరు. నా స్నేహితుడు, అన్నయ్య తారక రామారావు నిజాయతీపరుడు. అతడికి లంచం అంటే ఏంటో కూడా తెలియదు. 95 శాతం మంది రాజకీయ నాయకులు రాస్కెల్స్. ఎన్టీఆర్ నన్ను రాజ్యసభకు పంపించారు, ఎటువంటి ఫిర్యాదులు లేకుండా తిరిగి వచ్చా. ప్రజలకు నాయకులు అనేక వాగ్దానాలు చేస్తారు. కానీ వాటిని నిలబెట్టుకున్న వారు ఎవరు? నిజంగా వాళ్లు తమ ప్రమాణాలను నిలుపుకుని ఉంటే భారతదేశం ఇంకా బాగుండేది. అని డైలాగ్ కింగ్ అన్నారు. అనంతరం ఆయన తన సినీ కెరీర్ ఆరంభం, కమల్-రజనీలతో బంధం గురించి పంచుకున్నారు. మా నాన్న టీచర్. నేనూ టీచర్ అవ్వాలని నన్ను పదో తరగతి వరకు చదివించారు. ఇదే సమయంలో నన్ను పొలానికి కూడా పంపారు. ఆ తర్వాత నేను పై చదువుల కోసం చెన్నై కి వెళ్లా. చదువుకుంటూనే సినిమాల్లో నటించడానికి ప్రయత్నించా. రోజూ పని మీద సినిమా సెట్స్‌లో దర్శకులను కలవడానికి వెళ్లేవాడ్ని. కానీ నన్ను చాలా సార్లు బయటికి పంపించేశారు. 1975లో నా జీవితం మారిపోయింది. నాకు పెళ్లైన తర్వాత తొలి సినిమాలో నటించా. అది సూపర్ హిట్ అయ్యింది. ఆ తర్వాత ప్రతినాయకుడిగా, హాస్యనటుడిగా, కథానాయకుడిగా నటించా. అప్పట్లో సినీ పరిశ్రమలో ఎన్ని రోజులు ఉంటానో నాకే తెలియదు కాబట్టి రోజులో మూడు షిఫ్ట్‌లు పనిచేసేవాడ్ని. రజనీకాంత్, కమల్‌హాసన్ నాతో కలిసి పనిచేశారు. ఆయన నాకు మంచి మిత్రుడు. కమల్‌తోనూ నాకు మంచి అనుబంధం ఉంది. అని ఆయన చెప్పారు. తన తండ్రి గురించి మంచులక్ష్మి మాట్లాడుతూ ఆయన కింగ్‌మేకర్. రాజకీ యాల్లోకి వెళ్లే నటుల తరపున ప్రచారం చేస్తారు, ఎవరూ ఆయనకు తెలియ దని, అయినా ఆయన తన అభిప్రాయాల్ని పంచుకోవడానికి భయపడరని పేర్కొన్నారు.

వరాలనిచ్చే వసంత పంచమి



చైత్ర మాసంలో ఆరంభమయ్యే వసంతరుతువు మాఘమాసంలోనే అందుకు కావలసిన రూపురేఖలను సంతరిం చుకుంటుంది. ఆ విషయాన్ని సూచిస్తూ వసంతపంచమి జరుపుకోవడం జరుగుతుంది. విద్య , విజ్ఞానం, వివేకం వల్లనే ఏ రంగం లోనైనా రాణించడం జరుగుతుంటుంది. ఈ మూడూ మనిషికి తేజస్సును యశస్సును తీసుకువస్తాయి. విద్యార్థినీ విద్యా ర్థులకు ఇవి సహజ అలంకారాలుగా మారాలంటే, అందుకు సరస్వతీ దేవి అనుగ్రహం వుండాలి. ఆ అనుగ్రహమే దక్కా లంటే ఆమెను భక్తి శ్రద్ధలతో పూజించాలి. భక్తులకు ఆ అవకాశాన్ని కలిగించేదే శ్రీ పంచమి. సరస్వతీ దేవి జయంతి ఈ రోజే కావడం వలన దీనిని శ్రీ పంచమి అని అంటారు. ఈ రోజున ఆమెను ఆరాధించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. సరస్వతీ దేవి అభివృద్ధికి ఆధారమైన విద్యను ప్రసాదిస్తుంది. పాలనుంచి నీటిని హంస వేరుచేస్తుందని అంటారు. అలా అజ్ఞానం నుంచి జ్ఞానం వేరు చేయబడుతుందనడానికి సూచనగా ఆమె హంసను వాహనంగా చేసుకుని కనిపిస్తుంది.

వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని కూడా అంటారు. ప్రకృతిలో జరిగే మార్పులకి సూచనగా మనకి కొన్ని పండుగలు ఏర్పడ్డాయి .అలాంటివాటిలో శ్రీ పంచమి ఒకటి . మాఘ శుద్ధ పంచమి నాడు ఈపండుగను జరువు కొంటా రు . దీనిని సరస్వతీ జయంతి,మదన పంచమి,వసంత పంచమి అనికూడా అంటారు . ఇది రుతు సంబంధమైన పర్వం.వసంత రుతువుకి స్వాగతం పలికే పండుగగా శాస్త్రాలలో పేర్కొనబడింది. శ్రీ పంచమిని విద్యారంభదినం గా భావిస్తారు . మన రాష్ట్రములోని బాసర క్షేత్రం లోనూ మరియూ ఇతర సరస్వతీ దేవాలయాలలోనూ శ్రీ పంచమి నాడు పిల్లలకి అక్షరాభ్యాసాలు చేయిస్తారు..ఈ పండుగ ఉత్తర భారతదేశంలో విశేషముగా జరువుకుంటారు. ఈ రోజు లక్ష్మీదేవిని పూజ చేయవలెనని హేమాద్రి తెలిపెను. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానము చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయా మృతకారుడు తెలిపెను. అందువలన దీనిని వసంతోత్సవము అని కూడా అంటారు. మాఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభమగును. ఈనాడు విష్ణువును పూజింపవలెను. చైత్ర శుద్ధ పంచమి నాడు వలెనే బ్రాహ్మణులకు సంతర్పణ చేయవలెను అని వ్రత చూడామణిలో పేర్కొనబడినది.

వసంతరుతువు రాకను భారతదేశమంతటా వసంతపంచమి పండుగగా ఉత్సాహంగా జరువుకుంటారు. ఈ పండుగ మాఘ శుక్ల పంచమినాడు (జనవరి-ఫిబ్రవరి) వస్తుంది. తూర్పు భారతదేశంలో దీనిని సరస్వతీ పూజగా జరువుకుంటారు. జ్ఞానానికి అధిదేవత సరస్వతి. ఆమె జ్ఞానస్వరూపిణి. శాస్త్రం,



కళలు, విజ్ఞానం, హస్తకళలు మొదలైన వాటిని చదువుల తల్లి సరస్వతి అంశాలుగా మన పెద్దలు భావించారు. సృజనాత్మక శక్తికీ, స్ఫూర్తికీ కూడా వీణాపాణి అయిన సరస్వతిని సం కేతంగా చెప్పడం మన సంప్రదాయం.

సరస్వతీం శుక్లవర్ణాం సుస్మితాం సుమనోహరామ్
కోటిచంద్ర ప్రభా ముష్ట వుష్ట శ్రీయుక్త విగ్రహమ్
వహ్ని శుద్ధాంశుకాధానం వీణా వుస్తక ధారిణీమ్
రత్న సారేంద్ర నిర్మాణ నవ భూషణ భూషితామ్

జ్ఞానశక్తికి అధిష్ఠాన దేవత- సరస్వతీమాత. జ్ఞాన, వివేక, దూరదర్శిత్వ, బుద్ధిమత్తత, విచార శీలత్వా దుల్ని శ్రీవాణి అనుగ్రహిస్తుందంటారు. సత్త్వరజస్తమో గుణాలను బట్టి అమ్మల గన్నయమ్మ ముగ్గు రమ్మల మూలవుటమ్మ అయిన జగన్మాతను మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతిగా కీర్తిస్తారు. ఈ ముగ్గురిలో సరస్వతీదేవి పరమ సాత్వికమూర్తి, అహింసాదేవి. ఆమెకు యుద్ధంచేసే ఆయుధాలు ఏమీ ఉండవు. బ్రహ్మవైవర్త పురాణం సరస్వతీదేవిని అహింసకు అధినాయికగా పేర్కొంటోంది. ధవళమూర్తిగా పద్మంపై ఆసీనురాలె ఉన్న వాగ్దేవి మందస్మిత వదనంతో కాంతులీనుతూ ఆశ్రిత వరదాయినిగా దర్శనమిస్తుంది. మాఘశుద్ధ పంచమిని శ్రీ పంచమిగా, మదన పంచమిగా, వసంత పంచమిగా, సరస్వతీ జయంతిగా జరువుకొంటారు. వసంత పంచమి నామాన్ని బట్టి దీన్ని రుతు సంబంధమైన పర్వదినంగా భావించాలి. మకర సంక్రమణం తరవాత, క్రమ క్రమంగా వసంత రుతువు లక్షణాలు ప్రకృతిలో గోచరిస్తాయి. మాఘమాసం వసంత రుతువుకు స్వాగత గీతికను ఆలపిస్తుంది. ఆ వసంత రుతువు శోభకు 'వసంత పంచమి' వేడుక శ్రీకారం చుడుతుంది.

సరస్వతి శబ్దానికి ప్రవాహం అనే అర్థం కూడా ఉంది. ప్రవాహం చైతన్యాని కి ప్రతీక. జలం జీవశక్తికి సంకేతం. నీరు సకల జీవ రాశికి శక్తిని అందిస్తుంది. ఉత్పాదకతను పెంపొందిస్తుంది. ఈ ఉత్పాదకత వసంత రుతువు నుంచి ఆరంభమవుతుంది. ఆ ఉత్పాదకశక్తికి ప్రతిఫలమే సరస్వ తి. ఉత్పాదకుడైన, సృష్టికర్త అయిన బ్రహ్మకు శారదే శక్తిదాయిని. కాబట్టి వసంత పంచమి వసంతా నికి ఆరంభ సూచకమైతే, ఈ రోజున సరస్వతీ పూజను నిర్వహించు కోవడం సహేతుకం. ఉత్తర భారతంలో ఈ పూజను అత్యంత వెభవంగా జరువుకొంటారు. ఈ పర్వదినానికే శ్రీ పంచమి అని పేరు. శ్రీ అంటే సంపద. జ్ఞాన సంపత్ప్రద అయిన సరస్వతిని ఈరోజున పూజించడం విశేష ఫలప్రదమని చెబుతారు.శ్రీపంచమినే రతికామ దమనోత్సవంగా వ్యవహరిస్తారు. మాఘ శుక్ల పంచమినాడు రతీదేవి కామ దేవ పూజ చేసినట్లు పౌరాణికులు చెబుతారు. రుతురాజు అయిన వసంతానికి కామదేవునికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. వసంతుడు సస్యదేవత, కాముడు ప్రేమ దేవత, రతీదేవి అనురాగదేవత. ఈ ముగ్గురినీ వసంత పంచమినాడు పూజించడంవల్ల వ్యక్తుల్లో పరస్పర ప్రేమానురాగాలు పరఢవిల్లుతాయనే లోకోక్తి కూడా ఉంది. ఇక ఈ రోజున వసంతుడితో పాటు రతీ మన్మథులను కూడా పూజిస్తూ వుంటారు గనుక, దీనిని మదనపంచమి అని కూడా వ్యవహరిస్తుంటారు.

ఇలాంటి ఎన్నో ఆంతర్యాల సమ్మేళనం- వసంత పంచమి పర్వదినం.

బాసరలో ఘనంగా ఉత్సవాలు

చదువుల తల్లి సరస్వతి వుట్టినరోజైన వసంత పంచమి వేడుకలను ఆదిలాబాద్ జిల్లాలోని బాసరలో ప్రతి ఏటా జరువుతారు వేకువజామున నుండే మంగళవాద్యసేవ, సుప్రభాత సేవలతో ఉత్స వాలు ప్రారంభం అవుతాయి. అనంతరం అమ్మవారికి మహాభిషేకం నిర్వహించి అలంకరణ, నివేదన, హారతి ఉంటాయి. రోజంతా చండీవాహనం, వేదపారాయణం, అమ్మవారికి మహాపూజ జరుగుతుంది. సాయంత్రం పల్లకీలో అమ్మవారిని వూరేగిస్తారు.

ఈ పంచమిని చిన్నారుల అక్షరాభ్యాసానికి శ్రేష్టమైన దినంగా భక్తులు భావిస్తారు. మన రాష్ట్రం నలుమూలలనుంచే కాక ఇతర రాష్ట్రాలనుంచి కూడా భారీగా భక్తులు తరలిరావటంతో బాసర కిటకిటలాడుతోంది. ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తారు . క్యూలైన్లు ఏర్పాటుచేసి పెద్ద వారికి నీరు, పిల్లలకు పాలు, బిస్కెట్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తారు . అన్నదానం, వైద్యసౌకర్యం, ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారు

ఆమె ఆవిర్భవించిన ఈ రోజున ఉదయాన్నే నిద్రలేచి తలస్నానం చేసి కొత్తబట్టలు ధరించాలి. వూజామందిరాన్ని శుభ్రపరిచి సరస్వతి అమ్మవారిని వూజించాలి. అమ్మవారికి ఇష్టమైన పాలు పెరుగు వెన్న పాయసం నైవేద్యంగా సమర్పించాలి. జ్ఞానాన్ని ప్రసాదించమని మనస్పూర్తిగా వేడుకోవాలి. ఇక ఈ రోజున వివిధ ప్రాంతాల్లోని సరస్వతీ ఆలయాలను భక్తులు విశేష సంఖ్యలో దర్శిస్తుంటారు. అమ్మవారికి తెలువురంగు అంటే ఇష్టం కనుక ఆమెకి తెల్లని వువ్వులు అంచుతో కూడిన తెల్లని వస్త్రాలు సమర్పిస్తుంటారు.



ఎన్నెన్నో నామాలు అమ్మవారికి...


రుధని భృకుటి నుండి అనగా కనుబొమలనుండి ఆవిర్భవించిన ఈ జ్ఞానశక్తి బ్రహ్మను అనుగ్రహించిందని శాస్త్రోక్తి .
తారిణి , తరళ , తార , త్రిరూపా , ధరణీరూపా , స్తవరూపా , మహాసాధ్వీ, సర్వసజ్జనపాలికా,
రమణీయా , మహామాయ , తత్త్వజ్ఞానపరా, అనఘా, సిద్ద లక్ష్మి , బ్రహ్మాణి , భద్రకాళి , ఆనందా ...
అనేవి తంత్రశాస్త్రాల ఆధారం గా ఇవి ఈ దేవతా దివ్య నామాలు .

అక్షరాభ్యాసాలు..

మాఘ మాసం (జనవరి-ఫిబ్రవరి), శుక్ల పక్షంలో ఐదవరోజును (పంచమి తిథి), వసంత పంచమి లేదా శ్రీ పంచమి అని జరువుకుంటారు. ఈ రోజు జ్ఞానానికి, సంగీతానికి, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని వూజిస్తారు. అయితే వీణాధరిని వూజించే మరొక పర్వ దినమైన సరస్వతీ పూజ దసరాలలో వస్తుంది. ముఖ్యంగా వసంత పంచమి నాడు ఎక్కువగా పిల్లలకు అక్షరాభ్యాసం జరువుతారు. హిందూ సంస్కారాలలో అక్షరాభ్యాసం ఒకటి. నామకరణం (బారసాల), అన్నప్రా సన, ముండనం (వుట్టు జుట్టు ఇవ్వడం), అక్షరాభ్యాసం (విద్యారంభం), ఉపనయనం, వివాహం మొదలయినవి అన్నీ సంస్కారాలే.

తమ పిల్లలకు అక్షరాభ్యాసం జరిపించడం కోసం తల్లిదండ్రులు ఈ రోజు కోసమే ఎదురు చూస్తుంటారు. అక్షరాభ్యాసం (అక్షర అభ్యాసం) అంటే అక్షరాలను సాధన చేయడం. దీన్ని ఈ దినం తొలిసారిగా దిద్దటం తో ప్రారంభిస్తారు. సాధారణంగా పిల్లలకు అయిదు సంవత్సరాల ప్రాయంలో అక్షరాభ్యాసం చేస్తారు. అక్షరం అంటే క్షరము లేదా క్షీణత లేనిది లేదా నశింప లేనిది; అభ్యాసం అంటే సాధన. ఇంకో విశేషం ఏమిటంటే అక్షరలో అ మొదలుకుని క్ష-ఱ తో ముగిసేవి కనుక అక్షఱములు అని చెప్పుకోవచ్చును. అక్షరాభ్యాసం చేసేటప్పుడు ఓం నమః శివాయ సిద్ధం నమః అని ముందుగా ఒక పళ్ళెంలో బియ్యం పోసి వేలితో వ్రాయించి తరువాత కొత్త పలక పై వ్రాయిస్తారు. ప్రతి సరస్వతి ఆలయంలోను ఈ రోజున అక్షరాభ్యాసాలు పెద్ద సంఖ్యలో జరుగుతుంటాయి. ఇక విద్యార్థినీ విద్యార్థులు తమ వుస్తకాలను పెన్నులను అమ్మవారి పాదాలచెంత వుంచి వూజ చేయిస్తారు. ఈ రోజున అమ్మవారి కంకణాలను ధరించడం ఎంతో శుభప్రదంగా భావిస్తుంటారు. అయితే పరిణామ క్రమం లో పలక-వుల్ల నుంచి వుస్తకం-పెన్సిల్/పెన్ను తదుపరి కంప్యూటర్ - మౌస్ కు మారాయనుకోండి. అయితే అక్షరాభ్యాస సమయంలో సరస్వతీ దేవిని ఇలా స్తుతిస్తారు.

సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ..
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్ భవతు మే సదా!



దైవం మంత్రాధీనం.. విజయం జైసింహాధీనం



నటసింహ బాలకృష్ణ, నయనతార కాంబినేషన్‌లో సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై 'నరసింహ' డైరెక్టర్ కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ నిర్మించిన చిత్రం 'జై సింహ'. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ అయ్యి సూపర్‌హిట్ టాక్‌తో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. 'మంత్రం బ్రాహ్మణాదీనం.. దైవం మంత్రాధీనం, ఆపరేషన్ వైద్యుడే చెయ్యాలి.. ఆలయ పూజ అర్చకుడే చెయ్యాలి.. భక్తి బ్రాహ్మణుల వృత్తి.. అది భగవంతుడు వాళ్లకిచ్చిన శక్తి' అంటూ నటసింహ బాలకృష్ణ చెప్పిన డైలాగ్స్‌కి బ్రాహ్మణుల నుండి మంచి స్పందన లభిస్తోంది. పండితులు, పూజారులు, పురోహితుల ఔన్నత్యాన్ని చాటుతూ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల నుండి తరలి వచ్చిన బ్రాహ్మణులు చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఈ వేడుక హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో నటసింహ బాలకృష్ణ, నిర్మాత సి.కళ్యాణ్, మాటల రచయిత ఎం.రత్నం, కెమెరామెన్ సి.రాంప్రసాద్, నటులు చలపతిరావు, కాళికేయ ప్రభాకర్, 'మా' అధ్యక్షుడు శివాజీ రాజా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు ద్రోణంరాజు రవికుమార్, తెలంగాణ బ్రాహ్మణుల సంఘ సమాఖ్య అధ్యక్షులు తులసి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర సమాఖ్య సంఘం అధ్యక్షులు హనుమంతాచార్య, కార్యదర్శి మల్లాది శర్మ, ఇతర పండితులు, పురోహితులు పాల్గొన్నారు. నటసింహ బాలకృష్ణ, నిర్మాత సి.కళ్యాణ్, మాటల రచయిత ఎం.రత్నంలను వేద మంత్రాలతో ఆశీర్వదించి శాలువా, గజమాలలతో సత్కరించారు.

మావాడు మెల్లమెల్లగా మెత్తబడుతున్నాడు

పుట్టినరోజు సందర్భంగా ప్రభాస్ పెళ్లిపై పెదవి విప్పిన పెదనాన్న



ప్రతి నాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా అగ్ర కథానాయకుడిగా అలరారి.. రాజకీయాల్లోని రాణించి కేంద్ర మంత్రి పదవిని అలంకరించిన వ్యక్తి కృష్ణంరాజు. 1966లో చిలకా గోరింకా చిత్రంతో మొదలైన ఆయన ప్రస్థానం... దిగ్విజయంగా 50 ఏళ్లకు చేరుకుంది. ఇవాళ తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పాత్రికేయులతో కృష్ణంరాజు ముచ్చటించారు.

'చిలకా గోరింకా' చిత్రంలో ఎస్వీ రంగారావు గారితో కలిసి నటించిన సన్నివేశం నా నటనకు తొలి అడుగు. చిలకా గోరింకాలో నటించాకే నాలో నటుడు ఉన్నాడనే ఆత్మవిశ్వాసం కలిగింది. మనం నటుడిగా ప్రయత్నించవచ్చు అని అనుకున్నాను. ఆ తర్వాత నేనంటే నేనే చిత్రంలో స్టైలిష్ విలన్‌గా నటించాను. ఆ చిత్రానికి పేరు రావడంతో ప్రతినాయకుడిగా పదికి పైగా సినిమాలు వచ్చాయి. కృష్ణవేణి చిత్రాన్ని రూపొందించడం ఆ కాలంలో కత్తి మీద సాము. కానీ మేమా ప్రయత్నం చేశాం. సినిమా చూస్తున్నంతసేపూ ప్రేక్షకులకు కూడా ఆ అమ్మాయి చేసిది సరైందా కాదా అనే అనుమానం వస్తుంటుంది. చివరకు ఆమె నిజాయితీ తెలుస్తుంది. మహాభారతం కథను ఒక ఊరికి ఆపాదిస్తూ... మనఊరి పాండవులు సినిమా కథను తయారు చేశారు బాపు రమణ. ఇది వేరే నిర్మాతలకు చెబితే చేయలేము అన్నారట. నాకు చాలా కొత్తగా అనిపించింది. సహజంగా ఉన్నట్లు తోచింది. గోపీకృష్ణ సంస్థలో చేద్దామన్నాను. కేవలం 30 రోజుల్లో సినిమా పూర్తయింది. సినిమా ఘన విజయం సాధించి... పాతిక వారాలు ఆడింది. అలా కొత్తదారిలో మన సినిమాను తీసుకెళ్లే ప్రయత్నం చేశాను. నా పుట్టిన రోజుతో పాటు 50 ఏళ్ల పండగను కూడా జరపాలని అనుకుంటున్నాం. అందుకే ఈ పుట్టిన రోజుకు అభిమానులను కలవడం లేదు. స్వర్ణోత్సవం సందర్భంలో అందరినీ కలుస్తాను. 30 - 40 ఏళ్లుగా నన్ను అభిమానిస్తున్నవాళ్లు ఇప్పటికీ ఉన్నారు. వాళ్లకు స్వర్ణోత్సవ వేడుకల్లో సన్మానం చేయాలని అనుకుంటున్నా. మరో రెండు మూడు నెలల్లో ఆ వేడుకను నిర్వహిస్తాము. రాబోయే ఎన్నికల కోసం నన్ను కర్నాటకతో సహా మరికొన్ని రాష్ట్రాలకు ప్రచార బాధ్యతలు ఇవ్వబోతున్నారు. ఎవడే సుబ్రహ్మణ్యం చిత్రంలో చిన్న పాత్ర నాది. కేవలం నాలుగైదు సన్నివేశాలుంటాయి. ఈ చిన్న పాత్రకు నేనెందుకయ్యా అని దర్శకుడిని అడిగితే...సార్ పాత్ర చిన్నదే కానీ మీరు నటిస్తే ఆ పాత్రతో కథ మరో స్థాయికి వెళుతుంది అన్నారు. దర్శకుడి మాటలు నచ్చాయి. చేస్తానన్నాను. అలా నన్ను సహజంగా చూపించే పాత్రలు వస్తే ఖచ్చితంగా నటిస్తాను. గతంలో పెళ్లి మాటెత్తితేనే వద్దనేవాడు ప్రభాస్. ఇటీవల కాస్త మెత్తబడుతున్నాడు. బాహుబలి తర్వాత చూద్దాం అన్నాడు. ఇప్పుడు సాహో అంటున్నాడు. ఏమైనా పెళ్లి విషయంలో అతని ఆలోచనలో మార్పు వచ్చింది. ప్రభాస్ సాహో తదుపరి సినిమా మా సంస్థలో ఉంటుంది.

బోయపాటి సినిమా బిగినయ్యింది



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో కొత్త చిత్రం రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో స్టార్ట్ అయ్యింది. శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి.ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్.ఎల్.పి బ్యానర్‌పై దానయ్య డి.వి.వి భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దానయ్య డి.వి.వి మాట్లాడుతూ – 'మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి కలయికలో సినిమా అనగానే అభిమానుల్లో, ప్రేక్షకుల్లో ఓ ఎక్స్‌పెక్టేషన్ ఉంటుంది. సినిమా ఎలా ఉంటుందోనని ప్రేక్షకులు భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. హీరోలను ఎక్స్‌ట్రార్డినరీగా తెరపై ఆవిష్కరించే దర్శకుడు బోయపాటి శ్రీను... అద్భుతమైన కథతో రామ్‌చరణ్‌ను సరికొత్త రీతిలో చూపించ నున్నారు. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో సినిమాను రూపొందించబోతున్నాం. బాలీవుడ్‌లో హీరోయిన్ కైరా అద్వాని ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ప్రశాంత్, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్‌లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం.. రిషి పంజాబి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు మొదటి షెడ్యూల్ చిత్రీకరణ జరుగుతుంది. ఫిబ్రవరిలో సెకండ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నాం. మెగాభిమానులు, ప్రేక్షకులు అంచనాలకు దీటుగా సినిమాను రూపొందిస్తాం" అన్నారు.

ప్రశాంత్, వివేక్ ఒబెరాయ్, స్నేహ, హిమజ, ప్రవీణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: ఎం.రత్నం, స్టిల్స్: జీవన్, ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వర రావు, ఆర్ట్: ఎ.ఎస్.ప్రకాష్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరామెన్: రిషి పంజాబీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వి.వై.ప్రవీణ్ కుమార్, కో– ప్రొడ్యూసర్: డి. కళ్యాణ్, నిర్మాత: దానయ్య డి.వి.వి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: బోయపాటి శ్రీను.

అల్లుడుగారి అల్లరి

రెగ్యులర్ షూటింగ్‌లో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 3



నాగ చైతన్య అక్కినేని, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో ప్రముఖ చలన చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నంబర్ 3 ఇటీవల ప్రారంభం కావడం తెలిసిందే. పి.డి.వి. ప్రసాద్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నిన్న మొదలైంది. గోపి సుందర్ సంగీతం అందిస్తోన్న ఈ సినిమాకు 'శైలజా రెడ్డి అల్లుడు' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. రమ్యకృష్ణ ఈ సినిమాలో నాగ చైతన్య అత్తగా నటిస్తోంది. తన ప్రతి సినిమాలో హీరో పాత్రకు మంచి ప్రాధాన్యం ఇచ్చే మారుతి ఈ సినిమాలో హీరోను ఇగో కలిగిన కుర్రాడి క్యారెక్టర్‌లో చూపించబోతున్నాడన్నది అనధికారిక వర్గాల భోగట్టా. లవ్ స్టోరీగా తెరకెక్కబోయే ఈ సినిమా చైతు కెరీర్లో మంచి హిట్ చిత్రం నిలువబోతోందని మారుతి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.


వెన్నెల కిషోర్, శరణ్య, పృథ్వీ, రఘుబాబు, రాహుల్ రామకృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరావు, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్, సినిమాటోగ్రఫర్: నైజర్ షఫీ, సమర్పణ: పి.డి.వి. ప్రసాద్, నిర్మాత: సూర్యదేవర నాగవంశీ, రచన–దర్శకత్వం: మారుతి!

జై బోలో ఛలో



ఛలో.. హిట్ కొట్టడానికి ఛల్ ఛలో.. ట్రైలర్ చూసిన తర్వాత అందరికీ అనిపించిన భావన ఇదే. ఇప్పటికే రిలీజ్ చేసిన ఛలో టీజర్, మెలొడీ సాంగ్, టీజింగ్ సాంగ్‌తో హల్ చల్ చేసి సూపర్ హిట్ సినిమా వైబ్రేషన్స్ సంపాదించుకుంది. ఇక ఇప్పుడు రిలీజ్ చేసిన ఛలో ట్రైలర్ కు కూడా సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. దర్శకుడు వెంకీ కుడుములకు తొలి సినిమానే అయినా కూడా గురువు త్రివిక్రమ్ తరహాలోనే పంచ్ డైలాగులను బాగా పేల్చాడు. బాషా.. బాహుబలి.. తని ఒరువన్.. ఇలా వరసగా అన్ని సినిమాలపై పంచ్‌లేసి క్యూరియాసిటీ పెంచారు. ట్రైలర్‌కు ఇవన్నీ అదనపు ఆకర్షణగా నిలిచి ఛలోను ట్రెండింగ్‌లో ఉంచేలా చేశాయి. ఈ నెల 25న మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌లో ఛలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా ఛలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

మందార మకరందం



అనుష్క ముఖ్య పాత్రలో తెరకెక్కించిన భాగమతి చిత్రం ట్రైలర్ సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. ఎవ్వడు పడితే వాడు రావడానికి ... ఎవ్వడు పడితే అవ్వుడు పోవడానికి ఇదేమన్నా పశువుల దొడ్డా...భాగమతి అడ్డా.... లెక్కలు తేలాలి... ఒక్కడ్ని పోనివ్వను.... అంటూ అనుష్క భాగమతి ట్రైలర్‌లో చెప్పిన హై పిచ్ డైలాగ్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. ఇక ఇప్పుడు సినిమాలోని మంచి మెలోడీ సాంగ్ రిలీజ్ చేశారు. మందారా మందారా... కరిగే తెల్లారేలా అంటూ సాగే ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అనుష్క, ఉన్ని ముకుందన్ మీద చిత్రీకరించిన ఈ ప్లెజెంట్ సాంగ్‌కు యూత్ ఫిదా అవుతున్నారు. ఈ అద్భుతమైన మెలోడీ సాంగ్‌ను స్వరపరిచింది ఎస్.ఎస్.తమన్. శ్రీజో సాహిత్యం అందించారు. శ్రీయా ఘోషల్ తన మధురమైన గొంతుతో పాటకు ప్రాణం పోశారు. పిల్ల జమిందార్ వంటి సూపర్ చిత్రం అందించిన అశోక్ భాగమతి చిత్రానికి దర్శకుడు. యువి క్రియేషన్స్ బ్యానర్లో ప్రమోద్, వంశీ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. జనవరి 26న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఆకాశం నీ హద్దురా.. అవకాశం వదలొద్దురా



తొలి చిత్రాన్ని సముద్రం నేపథ్యంలో రూపొందించి ఘన విజయం అందుకున్న సంకల్ప్ తన తదుపరి చిత్రం కోసం అంతరిక్షాన్ని నేపథ్యంగా ఎంచుకున్నాడు. 'ఘాజీ' అనంతరం సంకల్ప్ తెరకెక్కించే చిత్రంలో వరుణ్ తేజ్ హీరోగా నటించనున్నాడు. ఈ విషయాన్ని వరుణ్ స్వయంగా ధ్రువీకరించారు. ఇందుకోసం తాను కొన్ని రోజులపాటు విదేశాల్లో శిక్షణ తీసుకోబోతున్నానని కూడా అయన తెలిపారు. 'ఘాజీ' చిత్రాన్ని నిర్మించిన నిరంజన్ రెడ్డి–రాజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు!

ఆయన ఎనర్జీ ఈ చిత్రానికి కొండంత అండ

-విక్రమ్ సిరికొండ



బేబీ భవ్య సమర్పణలో లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి), వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'టచ్ చేసి చూడు'. పలు విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన యువ ప్రతిభాశాలి విక్రమ్ సిరికొండ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రాశీఖన్నా, సీరత్ కపూర్ నాయికలు. 'కిక్, రేసుగుర్రం, టెంపర్' వంటి సూపర్ హిట్ చిత్రాలకు కథ–స్క్రీన్ ప్లే అందించి 'నా పేరు సూర్య–నా ఇల్లు ఇండియా'తో దర్శకుడిగా పరిచయమవుతున్న వక్కంతం వంశీ అందించిన కథతో ఈ చిత్రం రూపొందడం విశేషం. స్వతహా రచయిత అయినప్పటికీ తొలి చిత్రంతో రిస్క్ తీసుకోవడానికి ఇష్టం లేని విక్రమ్ సిరికొండ.. 'టచ్ చేసి చూడు' చిత్రానికి శ్రీనివాస్ రెడ్డి, రవిరెడ్డి మల్లు, కేశవ్, దీపక్ రాజ్ వంటి మరికొందరి ప్రతిభను ఉపయోగించుకోవడం గమనార్హం. ఫిబ్రవరి 2న ఈ చిత్రం విడుదల కానుండడాన్ని పురస్కరించుకొని రైటర్ టర్న్‌డ్ డైరెక్టర్ విక్రమ్ సిరికొండ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

రవితేజ నుంచి అందరూ యాక్షన్ ఎక్స్‌పెక్ట్ చేస్తారు కాబట్టి 'టచ్ చేసి చూడు'లో కూడా యాక్షన్‌కి పెద్ద పీట వేశాం. అయితే ఈ చిత్రంలో లవ్‌కి, రొమాన్స్‌కి కూడా తగిన ప్రాధాన్యత ఇచ్చాం. సాధారణంగా రవితేజ సినిమాల్లో ఆయన క్యారక్టర్ హీరోయిన్ క్యారక్టర్‌ని డామినెట్ చేస్తూ ఉంటుంది. అయితే 'టచ్ చేసి చూడు' సినిమాలో అందుకు రివర్స్‌గా ఉండి ఆడియన్స్‌ని విపరీతంగా ఎంటర్‌టైన్ చేస్తుంది. అంతేకాదు ఈ చిత్రంలో హీరోయిన్స్ రాశీఖన్నా, సీరత్ కపూర్‌ల క్యారక్టర్స్‌కి కూడా ఇంపార్టెన్స్ ఉంటుంది. బుజ్జిగారు (నల్లమలువు బుజ్జి) నాకు దాదాపు పన్నెండేళ్ల నుంచి తెలుసు. ఆయనే పిలిచి మరీ నాకు ఈ సినిమా ఛాన్స్ ఇచ్చారు. అలాగే సినిమా మేకింగ్‌లో నాకు స్వేచ్ఛనిచ్చి 'టచ్ చేసి చూడు' సినిమా అద్భుతంగా రావడానికి కారకులయ్యారు. ఇక రవితేజ నటన గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ఆయన అదర గొట్టారు. ఆయన ఎనర్జీ ఈ చిత్రానికి కొండంత అండ. చోటా కె.నాయుడి సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ నిలుస్తుంది.

బస్ టికెట్లు కొట్టే కుర్రాడు అసెంబ్లీ టికెట్ ఎలా కొట్టేశాడు?



బగ్గిడి ఆర్ట్ మూవీస్ పతాకంపై బగ్గిడి గోపాల్ ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మిస్తోన్న బయోపిక్ 'బగ్గిడి గోపాల్'. రైటు రైటు టు అధ్యక్షా అనేది క్యాప్షన్. మహేష్, భవ్యశ్రీ, శ్వేతారెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తుండగా అర్జున్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం ఫిలించాంబర్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నివ్వగా, టిఎఫ్‌సిసి ఛైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ కెమెరా స్విచాన్ చేశారు. సాయి వెంకట్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, నటుడు, నిర్మాత బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ... 'ఒక సామాన్య ఆర్టీసీ కండక్టర్ అయిన నేను శాసన సభ్యుడుగా ఎలా ఎదిగాను అనేది ఒకటో పార్ట్‌గా చిత్రీకరిస్తున్నాం. ఆకలి తెలిసిన వాడు ఎమ్మెల్యే అయితే ప్రజలకు ఎలా సేవ చేస్తాడు, శాసన సభలో ఎదుర్కొన్న సవాళ్లు, కొంత మంది వల్ల నా ఫ్యామిలీ మెంబర్స్ ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అన్నది రెండో పార్ట్‌లో చూపిస్తున్నాం' అన్నారు.

కొణిజేటి రోశయ్య మాట్లాడుతూ... 'బగ్గిడి గోపాల్ లైఫ్ హిస్టరీతో వస్తోన్న ఈ చిత్రం బాగా ఆడాలని కోరుకుంటున్నా. బగ్గిడి గోపాల్ తొలి ప్రయత్నం ఫలించాలని ఆశిస్తున్నా. బగ్గిడి గోపాల్ శాసన సభ్యులుగా ఉన్నప్పుడు నేను కూడా శాసనసభ సభ్యుడిగా ఉండేవాణ్ని. తరచుగా కలిసేవాళ్లం' అన్నారు.

టిక్ టిక్ టిక్ ట్రైలర్‌కి టెర్రిఫిక్ రెస్పాన్స్




జయం రవి, నివేదా పేతురాజ్ హీరో హీరోయిన్లుగా చదలవాడ బ్రదర్స్ సమర్పణలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలింస్ బ్యానర్‌పై శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వంలో పద్మావతి చదలవాడ నిర్మాతగా వస్తోన్న చిత్రం 'టిక్ టిక్ టిక్'. ఇండియన్ సినిమా చరిత్రలో తొలి అంతరిక్ష సినిమాగా ఈ సినిమా తెరకెక్కడం విశేషం.త్వరలోనే సినిమా తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా....

సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ – 'టిక్ టిక్ టిక్' సినిమా ఇండియన్ స్క్రీన్‌పై రానటువంటి స్పేస్ కాన్సెప్ట్ సినిమాను దక్షిణాదిన నిర్మించడం చాలా గొప్ప విషయం. తమిళంలో ట్రైలర్ చూసిన నేను, దీన్ని తెలుగులో ఎవరు విడుదల చేస్తారా? అని ఆసక్తిగా ఎదురు చూశాను. అయితే నా మిత్రుడు లక్ష్మణ్ తెలుగు డబ్బింగ్ రైట్స్ తీసుకుని విడుదల చేస్తుండటం ఆనందంగా ఉంది. జయం రవి సహా చిత్ర యూనిట్‌కి, సాంకేతిక నిపుణులు, గ్రాఫిక్స్ టీంకి కంగ్రాట్స్. మంచి కంటెంట్ సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. మన సినిమాల్లోని రాని ఓ కొత్త కాన్సెప్ట్‌తో వస్తోన్న 'టిక్ టిక్ టిక్' సినిమా తెలుగులో తప్పకుండా పెద్ద సక్సెస్‌ను సాధిస్తుంది' అన్నారు.

లక్ష్మణ్ మాట్లాడుతూ – 'మా 'టిక్ టిక్ టిక్' సినిమా ట్రైలర్‌ను విడుదల చేసిన సాయిధరమ్ తేజ్‌కి థాంక్స్. తెలుగులో ఈ సినిమాను మా బ్యానర్‌లో విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. 'బిచ్చగాడు' సినిమాను తెలుగులో విడుదల చేసినప్పుడు ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో మమ్మల్ని ఆదరించారు. తర్వాత మా బ్యానర్‌లో చేసిన థ్రిల్లర్ మూవీ '16'ని కూడా ఆదరించారు. అలాంటి విలక్షణమైన సబ్జెక్ట్ ఇది. ఇండియన్ సినిమాలో తొలి స్పేస్ మూవీని ప్రేక్షకులకు అందిస్తున్నందుకు గర్వంగా ఉంది. అల్రెడీ విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ట్రైలర్‌ను, సినిమాను ఆదరిస్తారని నమ్మకంగా ఉన్నాం. త్వరలోనే సినిమాను విడుదల చేస్తున్నాం' అన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం 20
జనవరి 2018



ప్రముఖ న్యాయవాది సాల్వేకు బెదరింపులు

న్యూఢిల్లీ : ఒక్క రూపాయి ఫీజు తీసుకొని అంతర్జాతీయ న్యాయస్థానం (సీజేఐ)లో భారత నేవీ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్ కేసు వాదిస్తున్న ప్రముఖ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేకు బెదరింపు కాల్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఆయన బాలీవుడ్ చిత్రం 'పద్మావత్' తరపున సుప్రీం కోర్టులో వాదించారు. ఆ చిత్ర ప్రదర్శనపై పలు రాష్ట్రాలు నిషేధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో 'పద్మావత్' నిర్మాతల తరపున వాదించారు. ఈ నేపథ్యంలోనే సాల్వేని చంపేస్తామని, ఆయనపై దాడులు చేస్తామని పలువురు బెదరింపులకు దిగారు. కర్ణి సేనకు చెందిన కొందరు ఆయన కార్యాలయానికి ఫోన్లు చేసి బెదరిస్తున్నట్లు సాల్వే సిబ్బంది తెలిపారు. దీంతో ఢిల్లీ పోలీసులు సాల్వే కార్యాలయం ఎదుట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నాలుగు రాష్ట్రాల్లో 'పద్మావత్' చిత్రాన్ని నిషేధించడాన్ని వ్యతిరేకిస్తూ ఆ చిత్ర నిర్మాతలు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారించిన న్యాయస్థానం నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. చిత్రాన్ని ప్రదర్శించకుండా నిషేధించడం సరైనది కాదని, ఏదైనా సమస్య ఉంటే ట్రైబ్యునల్‌ను ఆశ్రయించి పరిష్కరించుకోవాలని సాల్వే గురువారం చిత్ర నిర్మాతల తరపున వాదించారు. బాలీవుడ్ నటులు దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలుగా నటించిన 'పద్మావత్' చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజ్‌పుత్ కర్ణి సేన సభ్యులు ఈ చిత్రం విడుదలకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

మళ్లీ 'జయలలిత కుమార్తె' వివాదం

- డీఎన్ఏ పరీక్షల కోసం సీసీఎంబీని ఆశ్రయించిన అమృత?
- వచ్చే నెల 2న కేసు విచారణ ప్రారంభం
- రక్తపు నమూనాలు తమకు రాలేదన్న సీసీఎంబీ
- కోర్టు ఆదేశాలపై మాత్రమే ఆ పరీక్షలు నిర్వహిస్తారు



చెన్నై : జయలలిత కుమార్తెగా చెప్పుకుంటున్న అమృత వ్యవహారం మరోమారు బయటకు వచ్చింది. తాను జయ కుమార్తెనంటూ తెరపైకి వచ్చిన అమృత ఆమధ్య సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాను జయ కుమార్తెనని నిరూపించుకునే అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. అత్యున్నత న్యాయస్థానం సూచన మేరకు ఆ తరువాత మద్రాస్ హైకోర్టుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 2న కేసు విచారణకు రానుంది. ఈ కేసులో అత్యంత కీలకమైనది, బలమైనది డీఎన్ఏ ఒక్కటే కాబట్టి అమృత హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ)ని సంప్రదించినట్టు తెలుస్తోంది. అయితే, ఈ విషయంలో తమకు ఇప్పటి వరకు ఎటువంటి నమూనాలూ అందలేని సీసీఎంబీ అధికార ప్రతినిధి తెలిపారు. నిజానికి సీసీఎంబీ ప్రైవేటు వ్యక్తుల నుంచి డీఎన్ఏ సేకరించదు. కోర్టు ఆదేశాలపై మాత్రమే ఈ పరీక్షలు నిర్వహిస్తుంది. ఇక అమృత కేసు విషయానికి వస్తే ఆమె చెబుతున్న తల్లి, తండ్రి ఇద్దరూ లేరు. కాబట్టి ఆమె బంధువుల నుంచి రక్తపు నమూనాలు సేకరించి పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇక జయలలిత మరణించారు కాబట్టి ఆమె రక్త నమూనాలు సేకరించే అవకాశం లేదు. ఆమె అస్థికల డీఎన్ఏను సేకరించే వీలు లేకపోతే ఆమె తోడబుట్టిన వారి నుంచి రక్త నమూనాలు సేకరించి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందని శాస్త్రవేత్త ఒకరు తెలిపారు. ఈ కేసును శాస్త్రరీత్యా నిరూపించడం అంత కష్టమైన పనేమీ కాదని మరో పక్క ట్రూత్ ల్యాబ్స్ డైరెక్టర్ గాంధీ పేర్కొన్నారు.

డోక్లామ్ మాదే: చైనా

బీజింగ్ : డోక్లామ్ వివాదం మళ్లీ మొదటికి వచ్చింది. డోక్లామ్ తమ దేశ భూభాగమేనని, అందులో చేపట్టిన నిర్మాణ పనులు చట్ట ప్రకారమే జరుగుతున్నాయని ప్రకటించింది. ఇటీవల డోక్లామ్‌లో చైనా పూర్తి స్థాయి సైనిక సముదాయాన్ని నిర్మిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్మాణ పనులను చైనా సమర్థించుకుంది. పైగా ఇవి చట్టబద్ధంగానే జరుగుతున్నాయని చెప్పుకొస్తోంది. దీనిపై చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లు కాంగ్ స్పందించారు. 'ఆ ఫోటోలు బయటకు ఎలా వచ్చాయో తెలియడం లేదు. డోక్లాం విషయంలో చైనా వైఖరి స్పష్టంగా ఉంది. డోక్లాం చైనాకు చెందినదే. అందులో ఎటువంటి వివాదమూ లేదు. ఆ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించే సైనికులు, ప్రజలు నివసించేందుకు వీలుగా చైనా నిర్మాణాలు చేపడుతోంది. భవిష్యత్తులో డోక్లామ్ ప్రాంతంలో రోడ్డు నిర్మిస్తాం. ఇది చట్టబద్ధంగానే జరుగుతోంది. భారత భూభాగంలో ఆ దేశం నిర్మాణ పనులు చేపడితే దానిపై చైనా ఎటువంటి వ్యాఖ్యలు చేయదు. అలాగే మా దేశ భూభాగంలో నిర్మాణ పనులు చేపడితే వేరే దేశాలు ఏమీ మాట్లాడవని ఆశిస్తున్నాం' అని కాంగ్ వెల్లడించారు. డోక్లామ్ వివాదాస్పద ప్రాంతమని ఇటీవల భారత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్ స్పందించారు. 'భారత దళాలు సరిహద్దును దాటి వచ్చినట్లు ఆ దేశ సీనియర్ మిలిటరీ అధికారి గుర్తించారు. ద్వైపాక్షిక చర్చల ద్వారా డోక్లామ్ సరిహద్దు వద్ద నెలకొన్న ఉద్రిక్తత చల్లారింది. దీని వల్ల భారత్ గుణపాఠం నేర్చుకుంటుందని మేము ఆశిస్తున్నాం. ఇటువంటివి భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉంటాయని భావిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది డోక్లామ్ వద్ద భారత్, చైనా బలగాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడిన చోటుకు దగ్గరలోనే చైనా సైన్యం కాంక్రీటు పోస్టులను, ఏడు హెలిప్యాడ్‌లను, కందకాలను ఏర్పాటు చేసిందని, సాయుధ వాహనాలను మోహరించిందని ఇటీవల ఆ దేశ పత్రిక కథనాన్ని ప్రచురించింది. భూటాన్ తనదిగా చెబుతున్న



ప్రాంతంలోనే చైనా ఈ నిర్మాణం చేపడుతున్నట్లు తెలుస్తోంది. భారత్- భూటాన్- చైనా కూడలి వద్ద డ్రాగన్ చేపట్టిన రహదారి నిర్మాణ పనులను భారత బలగాలు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య రెండున్నర నెలల పాటు ప్రతిష్టంభన నెలకొంది. ఇరు దేశాల దౌత్యపరమైన చర్చలతో ఆగస్టులో ఈ వివాదం సద్దుమణిగింది.

9/11 ఉగ్ర దాడి పై కుండ బద్దలుకొట్టిన సౌదీ



న్యూయార్క్ : అగ్ర రాజ్యాన్ని అతలాకుతలం చేసి, అటుపై అనేక యుద్ధాలకు కారణమైన సెప్టెంబర్ 11 ఉగ్ర దాడికి సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. ఒసామా బిన్ లాడెన్ నేతృత్వంలోని అల్ కాయిదా ఉగ్రవాదులు జరిపిన దాడులతో తనకేమాత్రమూ సంబంధం లేదని సౌదీ అరేబియా తేల్చిచెప్పింది. 2001 నాటి దాడుల్లో భాగం పంచుకున్న ఉగ్రవాదులకు నిధులు అందజేసినట్లు వచ్చిన ఆరోపణల్లో ఇసుమంతైనా నిజం లేదని పేర్కొంది. మాన్‌హట్టన్ కోర్టులో గురువారం జరిగిన విచారణలో సౌదీ తరపు న్యాయవాది మిచెల్ కెల్లాగ్ ఈ మేరకు వాదనలు వినిపించారు.

మూలాలు సౌదీలోనే : అల్ కాయిదాకు సౌదీ అరేబియా నుంచి పెద్ద మొత్తంలో నిధులు వెళ్లాయని, ఆ నిధులతోనే ఉగ్రవాదులు సెప్టెంబర్ 11 దాడులకు పాల్పడ్డారని అమెరికాకు చెందిన ఎఫ్‌బీఐ, సీఐఏ, 9/11కమిషన్, 9/11 రివ్యూ కమిషన్‌లు పలు రిపోర్టుల్లో పేర్కొన్నాయి. దాడుల్లో పాల్గొన్న 19 మంది ఉగ్రవాదుల్లో అత్యధికులు సౌదీ జాతీయులేనన్న సంగతి తెలిసిందే. ఉగ్రవాదులకు నిధులందించే వారిని కూడా నిందితులుగా పేర్కొనవచ్చంటూ నాటి రిపబ్లికన్ ప్రభుత్వం జస్టా చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ 9/11 సంబంధిత కేసుల్లో సౌదీని కూడా నిందితురాలిగా పేర్కొంటూ పలువురు బాధితులు కోర్టుల్లో దావాలు వేశారు.

అది తప్పు ఒక్క ఆధారమూ లేదు: అమెరికా అధికారుల రిపోర్టుల్లోనూ సౌదీని నిందితురాలిగా పేర్కొనే ఏ ఒక్క ఆధారమూ లేదని న్యాయవాది మిచెల్ కెల్లాంగ్ వాదించారు. 'ఏవో కొన్ని ఊహాగానాలు, ముక్తాయింపుల ఆధారంగా నిందలు వేయడం సరి కాదు. 9/11 దాడుల్లో సౌదీ పాత్ర ఉందనడానికి ఎలాంటి ఆధారాలూ లేవు' అని పేర్కొన్నారు. దాడుల అనంతరం రిపబ్లిక్ ప్రభుత్వం చేసిన జస్టా చట్టాన్ని 2016లో ఒబామా వీటో చేసిన సంగతి తెలిసిందే. సౌదీ తాజా వాదనలపై బాధితులు, అమెరికా ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

'గోల్డెన్ గ్లోబ్' నల్ల దుస్తులను వేలం వేయనున్న హాలీవుడ్ నటీమణులు

లాస్ ఏంజెలిస్ : హాలీవుడ్ నిర్మాత హార్వీ వీన్‌స్టెయిన్ ఉదంతం తరువాత నటీమణులంతా లైంగిక వేధింపులకు, పారితోషికంలో లింగ భేదానికి వ్యతిరేకంగా గళం విప్పిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే 'మీ టూ', 'టైమ్స్ అప్' ప్రచారాలు పుట్టుకొచ్చాయి. వీటికి ఆదరణ కల్పించడం కోసం ఇటీవల గోల్డెన్ గ్లోబ్ వేడుకకు అందరూ నల్ల రంగులు దుస్తులు ధరించి హాజరయ్యారు. దీంతో ఆ ప్రచారాలకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఇప్పుడు వారు ధరించిన నల్ల రంగు వస్త్రాలను వేలం వేయాలనుకుంటున్నారు. తద్వారా వచ్చే మొత్తాన్ని 'పారితోషికంలో లింగ సమానత్వం' సాధించే ప్రచారానికి ఉపయోగించాలనుకుంటున్నారు. ఈ మేరకు ఈబే వెబ్‌సైట్‌లో శుక్రవారం వేలాన్ని ప్రారంభించారు.

పాకిస్తాన్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న భగత్ సింగ్!

- భగత్ సింగ్‌ను నిషాన్ ఏ హైదర్‌తో సత్కరించాలని డిమాండ్
- జిన్నా కన్నా భగత్ సింగే గొప్ప వ్యక్తి
- అభ్యంతరం వ్యక్తం చేసిన హాఫీజ్ సయీద్



ఇస్లామాబాద్ : దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన సర్దార్ భగత్ సింగ్ అంశం ఇప్పుడు దాయాది దేశం పాకిస్తాన్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. భగత్ సింగ్‌ను అత్యున్నత గ్యాలంటరీ అవార్డు అయిన 'నిషాన్ ఏ హైదర్'తో సత్కరించాలనే డిమాండ్ పాక్‌లో ఊపందుకుంటోంది. పాక్ సైన్యంలో అత్యున్నత ధైర్య సాహసాలు, ప్రతిభ కనబరిచే సైనికులకు ఇచ్చే పురస్కారమే నిషాన్ ఏ హైదర్. నిరంతరం భారత్‌పై విషం చిమ్మే పాకిస్తాన్‌లో ఈ పరిణామం చోటు చేసుకోవడం నమ్మలేని నిజమైనప్పటికీ ఇది వాస్తవం. 86 ఏళ్ల కిందట లాహోర్‌లోని షాదమన్ చౌక్‌లో భగత్ సింగ్‌ను బ్రిటిషర్లు ఉరి తీశారు. ఇప్పుడు ఆ చౌక్ లో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ డిమాండ్ చేస్తోంది. ఫౌండేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఖురేషీ మాట్లాడుతూ, భగత్ సింగ్ ఓ యూత్ ఐకన్ అని కొనియాడారు. ఆయన ఆత్మ త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు ఆయన పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. పాకిస్తాన్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ అలీ జిన్నా కన్నా భగత్ సింగ్ త్యాగానికే ఎక్కువ నివాళి అర్పించాలని లేఖలో తెలిపారు. నిజమైన స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ అని, అతన్ని అత్యున్నత గ్యాలంటరీ మెడల్‌తో సత్కరించాలని కోరారు. మరో వైపు, భగత్ సింగ్‌కు అత్యున్నత సైనిక పురస్కారం ఇవ్వాలన్న డిమాండ్‌పై ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి, జమాతే ఉద్ దవా అధినేత హాఫీజ్ సయీద్ అభ్యంతరాలను వ్యక్తం చేశాడు. ఇలాంటి చర్యలు పాక్ పౌర సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తాయని అన్నాడు.

హెల్మెట్లు ధరించని అభిమానులపై నటుడు సూర్య ఆగ్రహం

- 'గ్యాంగ్' సక్సెస్ మీట్‌లో భాగంగా చెన్నైలో పర్యటించిన సూర్య
- అభిమానుల బైక్ ర్యాలీ: హెల్మెట్లు ధరించని వైనం
- అదుపు తప్పి సూర్య కారు కింద పడబోయిన ఓ బైక్

చెన్నై : హెల్మెట్లు లేకుండా బైక్ ర్యాలీ నిర్వహించిన తన అభిమానులపై ప్రముఖ నటుడు సూర్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాళ్లకు క్లాస్ పీకాడు. సూర్య నటించిన తమిళ సినిమా 'గ్యాంగ్' సక్సెస్ మీట్‌లో భాగంగా చెన్నైలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్నాడు. ఇందులో భాగంగా గురువారం రాత్రి చెన్నైలో సూర్య సందడి చేశాడు. ఈ సందర్భంగా సూర్య అభిమానులు బైక్‌లపై హెల్మెట్లు లేకుండా ర్యాలీ నిర్వహించారు. ఇది గమనించిన సూర్య తన కారులో నుంచి కిందకు దిగి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్మెట్లు ధరించకుండా బైక్‌లపై దూసుకువెళుతున్నారని, ఆ బైక్‌లలో ఒకటి అదుపు తప్పి తన కారు కింద పడబోయిందని, పొరపాటున వారికేమన్నా జరిగితే ఆ సంఘటన తనను జీవితాంతం వెంటాడుతుందని ఉద్వేగభరితంగా చెప్పాడు.

'సూర్య ఎత్తు గురించి కామెంట్లు చేసిన యాంకర్లు: ఇటీవల 'గ్యాంగ్' చిత్రంలో సూర్య 'నువ్వు ఎంత ఎత్తు ఉన్నావ్ అని కాదు... ఎంత ఎత్తు ఎదిగామనేది ముఖ్యం' అని ఓ డైలాగ్ చెప్పారు. కానీ ఆ డైలాగ్ తెలిసి కూడా



లైవ్ షోలో ఎత్తు గురించి సూర్యను ఓ ఇద్దరు యాంకర్లు కామెంట్ చేయడం ఇప్పుడు కోలీవుడ్‌లో చర్చనీయంగా మారింది. సన్ మ్యూజిక్ చానల్‌లో ప్రసారమయ్యే 'ప్రాంకా సొల్లటా' అనే కార్యక్రమంలో ఇద్దరు మహిళా యాంకర్లు సూర్య ఎత్తును అవహేళన చేశారు. అమితాబ్‌తో నటించాలంటే సూర్య కుర్చీ వేసుకోవాలని, లేదా అమితాబ్ కుర్చీలో కూర్చుని నటించాలని వారు అన్నారు. అయితే, ఈ మాటలపై తమిళ పరిశ్రమ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ నటుడు విశాల్ ట్వీట్ చేశారు. 'ఈ మధ్య ప్రతి ఒక్కరికి కామెంట్ చేయడానికి సినిమా వాళ్లే దొరికారు' అని ఆయన పోస్ట్ చేశారు. విశాల్ ట్వీట్‌కు మద్దతుగా గ్యాంగ్ చిత్ర దర్శకుడు విఘ్నేశ్ శివన్ కూడా ట్వీటారు. నటుడిగా ఎన్నో విజయాలు సాధించిన సూర్య వంటి వారి మీద ఇలాంటి కామెంట్లు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

కేజ్రీవాల్ పరువుతీసిన వ్యవహారం



న్యూఢిల్లీ: ఢిల్లీ పాలక పక్షం ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్ శుక్రవారం రాష్ట్రపతికి సిఫార్సు చేయడం వల్ల ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి వచ్చే ముప్పు ఏమైనా ఉందా? ఎన్నికల కమిషన్ సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించే అవకాశం పూర్తిగా ఉన్నందున ఆ 20 మంది శాసనసభ్యులు శాసన సభలో తమ సభ్యత్వాన్ని కోల్పోవడం దాదాపు ఖాయం. అదే జరిగితే 70 సీట్లు కలిగిన ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ బలం ప్రస్తుతమున్న 67 నుంచి 47 సభ్యులకు పడిపోతుంది. ప్రభుత్వం మనుగడకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 36 కనుక, కేజ్రీవాల్ ప్రభుత్వానికి వచ్చే ముప్పు ప్రస్తుతానికి ఏమీ లేదు. మరో పది మంది ఆప్ ఎమ్మెల్యేలు పలు అవినీతి, ఇతర కేసులను ఎదుర్కొంటున్నందున వారి శాసన సభ్యత్వం కూడా రద్దవుతుందని, పర్యవసానంగా కేజ్రీవాల్ ప్రభుత్వం పడిపోతుందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒకప్పుడు ఆశించింది. అయితే, కేసులను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల సభ్యత్వం ఇంత వరకు రద్దు కాలేదు. సమీప భవిష్యత్తులో అయ్యే అవకాశమూ లేదు. ఒకవేళ అవుతుందనుకున్నట్లయితే పార్టీ బలం 37కు పడిపోతుంది. అప్పటికీ ఆప్‌కు మెజారిటీ ఉంటుంది. ఈలోగా, 20 మంది శాసన సభ్యుల సభ్యత్వం రద్దయితే ఆ స్థానాలకు మళ్లీ ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. ఆ ఎన్నికల్లో ఆప్ మొత్తం కాకపోయినా కనీసం సగం సీట్లనైనా గెలుచుకునే అవకాశం ఉంది. కాకపోతే ఈ మొత్తం వ్యవహారంలో అరవింద్ కేజ్రీవాల్ పరువు పోయిందని చెప్పవచ్చు. రాష్ట్ర అసెంబ్లీలో 70 సీట్లు మాత్రమే ఉండడం వల్ల అందులో పది శాతానికి మించి, అంటే ఏడుగురికి మించి మంత్రి పదవులు ఇవ్వరాదు. ముందుగా ఏడుగురికి మంత్రి పదవులు ఇచ్చారు. పదవుల కోసం పార్టీలో అంతర్గత కుమ్ములాటలు మొదలవడంతో 21 మంది శాసన సభ్యులను పార్లమెంటరీ కార్యదర్శులుగా మే నెలలో నియమించారు. వారికి జీత భత్యాలు పెంచక పోయినా ప్రభుత్వ భవనాలు, వాహనాలు కేటాయించారు. 1997లో కేంద్రం తీసుకువచ్చిన చట్టం ప్రకారం ఒకరు ఆర్థిక ప్రయోజనాలు కలిగిన జోడు పదవుల్లో కొనసాగరాదు. ఈ కారణంగానే అప్పట్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఆప్ పార్టీపై ధ్వజమెత్తాయి. జీత భత్యాలు పెంచనందున పార్లమెంటరీ కార్యదర్శులుగా ఎమ్మెల్యేలను నియమించడం జోడు పదవుల కిందకు రాదని అరవింద్ కేజ్రీవాల్ వాదించారు. ప్రభుత్వ బంగళాలు, వాహనాల సౌకర్యాలను కల్పించడం కూడా ఆర్థిక లబ్ధి కిందకే వస్తాయని ప్రతిపక్షాలు వాదించాయి. దాంతో ఎందుకైనా మంచిదని కేజ్రీవాల్ ఢిల్లీ మెంబర్స్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ (రిమూవల్ ఆఫ్ డిస్‌క్వాలిఫికేషన్) చట్టం 1997 నుంచి ఈ కార్యదర్శి పదవులకు మినహాయింపు కలిగిస్తూ 2015 జూన్ నెలలో ఓ సవరణ బిల్లును తీసుకువచ్చారు. దాన్ని ఢిల్లీ అసెంబ్లీ ఆమోదించిన అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపించగా రాష్ట్రపతి ఆ బిల్లును తిరస్కరించారు. ఈ నేపథ్యంలో 21 మంది ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా ప్రశాంత్ పటేల్ అనే న్యాయవాది రాష్ట్రపతి ముందు ఓ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ఆధారంగానే ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. 21 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. వారిలో జర్నేల్ సింగ్ అనే ఎమ్మెల్యే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రం నుంచి పోటీ చేసేందుకు తన ఢిల్లీ శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ తరువాత 20 మంది ఎమ్మెల్యేలపైనే ఎన్నికల కమిషన్ ముందు విచారణ జరిగింది. ప్రభుత్వం అదనంగా కల్పించిన సౌకర్యాలను వదులుకున్నామని, తమపై అనర్హత వేటు వేయవద్దని 20 మంది ఎమ్మెల్యేలు ఎన్నికల కమిషన్ ముందు వాదించారు. అక్కడ లాభం లేదనుకున్న వారు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడా వారికి ఆశాభంగమే కలిగింది.

పాదరక్షలు పోగొట్టుకున్న ఉప రాష్ట్రపతి



బెంగళూరు : గుడికో, వేడుకకో వెళ్లినప్పుడు చెప్పులు పోతే చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. మన ఉప రాష్ట్రపతికి కూడా ఈ ఇబ్బంది తప్పలేదు. కొన్ని అధికారిక వేడుకలకు హాజరు కావడానికి వెంకయ్య నాయుడు బెంగళూరు చేరుకున్నారు. అందులో భాగంగా సన్నిహితులు, ఇతర కేంద్ర మంత్రులు సదానంద గౌడ, అనంత్ కుమార్‌లతో కలసి ఎంపీ పీసీ మోహన్ ఇంటిలో సమావేశమయ్యారు. సమావేశం పూర్తయి బయటికి వచ్చి చూసేసరికి ఆయన షూస్ కనిపించలేదు. దీంతో వట్టి కాళ్లతోనే కాసేపు అటూ ఇటూ తిరగాల్సి వచ్చింది. ఆయన రక్షణ సిబ్బంది ఎంపీ ఇంటిలో, ఆవరణలో ప్రతి అంగుళం వెతికినప్పటికీ లాభం లేకుండా పోయింది. పొరపాటున ఎవరైనా వేసుకుని వెళ్లి ఉంటారని భావించి, ఇక చేసేది లేక దగ్గరలోని షోరూమ్‌కు వెళ్లి కొత్త షూస్ కొనుక్కుని వచ్చారు.

తలాక్ చెప్పి భవనంపై నుంచి తోయడంతో



లక్నో : ఓ పక్క దేశవ్యాప్తంగా ట్రిపుల్ తలాక్ అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగడంతో పాటు చట్ట సభల్లో దుమారం రేగుతుండగా మరో పక్క, ట్రిపుల్ తలాక్ సంఘటనలు జరుగుతునే ఉన్నాయి. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా పని చేస్తున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఓ వ్యక్తి తన భార్యకు అకారణంగా ట్రిపుల్ తలాక్ చెప్పడంతో పాటు భవనంపై నుంచి తోసేశాడు. దీంతో బాధితురాలు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతోంది. దీనికి సంబంధించిన వివరాలు అక్కడి పోలీసులు తెలియజేస్తూ, బాధితురాలు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా మారింది. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ఎముకలు కూడా విరిగిపోయాయి అని చెప్పారు. ఈ నెల (జనవరి) 15న గర్ముక్తేశ్వర్ ఆలయ ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆమె భర్త పరారీలో ఉన్నారని వెల్లడించారు. వివాదాస్పదమైన ట్రిపుల్ తలాక్ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ముస్లిం మహిళల హక్కుల రక్షణ కోసం మరో ట్రిపుల్ తలాక్ బిల్లును ఇప్పటికే లోక్‌సభలో ఆమోదించిన విషయం తెలిసిందే.

అత్యాచారాలకు అడ్డాగా హర్యానా

నాలుగు రోజుల్లో ఆరు కేసులు



చండీగఢ్ : అత్యాచారాలకు హర్యానా అడ్డాగా మారుతోంది. నాలుగు రోజుల్లో వరుసగా ఇటువంటి ఆరు ఘటనలు జరగగా తాజాగా ఓ కాలేజీ విద్యార్థినిపై కామాంధులు విరుచు కుపడ్డారు. ఇంటికి వెళుతున్న విద్యార్థినిని మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో బలవంతంగా కారులోకి ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. గురుగ్రామ్‌లోని ఫరూఖ్‌నగర్‌లో ఈ ఘటన జరగగా ఇద్దరు వ్యక్తులు పాల్గొన్నారు. జరిగిన ఘోరాన్ని విద్యార్థిని తన తండ్రికి చెప్పగా ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నాలుగు రోజుల్లో జరిగిన ఆరో ఘటన ఇది. ఈ నెల 13న జరిగిన తొలి ఘటనలో 15 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు అనంతరం ఆమెను జింద్‌లోని ఓ కాలువలో విసిరేసి వెళ్లిపోయారు. మరో నిర్భయగా చెబుతున్న ఈ ఘటనలో ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, తనను కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లిన యువకులు ముషైద్‌పూర్ గ్రామ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసిన తరువాత తన దుస్తులు కూడా తీసుకున్నారని బాలిక పోలీసులకు తెలిపింది. ఈ విషయాన్ని ఎవరితోనూ చెప్పనని ప్రాధేయపడిన తరువాతే తనకు దుస్తులు ఇచ్చారని వివరించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఉత్తర కొరియా సరిహద్దులో భారీగా భద్రతను పెంచుతున్న చైనా



బీజింగ్ : ఉత్తర కొరియా, అమెరికా మధ్య ఉద్రిక్త పరిస్థితులు చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగి ఆ రెండు దేశాల మధ్య యుద్ధం జరిగితే ఉత్తర కొరియా నుంచి తమ దేశానికి కూడా ప్రమాదం ఉంటుందని అనుకుంటున్న చైనా ముందు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఉత్తర కొరియాతో తమ దేశం 1,420 కిలో మీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్న నేపథ్యంలో క్షిపణులు తమ భూభాగాల్లో పడే అవకాశాలు ఉన్నాయని చైనా భావిస్తోంది. అంతే కాదు, ఒకవేళ యుద్ధ పరిస్థితుల్లో ఉత్తర కొరియా నుంచి శరణార్థులు తరలివస్తే తీసుకోవాల్సిన చర్యలపై కూడా చైనా యోచిస్తోంది. ఇప్పటికే సరిహద్దుల్లో భద్రతను భారీగా పెంచడమే కాకుండా, సరిహద్దు వెంబడి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసింది. అణు పరీక్షల ద్వారా వెలువడే రేడియేషన్‌ను గుర్తించే పరికరాలను సిద్ధం చేసింది. ఉత్తర కొరియా ప్రజలతో సన్నిహితంగా ఉండకూడదని చైనా తమ ప్రజలకు చెబుతోంది.

బురద మట్టి తింటూ బతికేస్తున్న వందేళ్ల వృద్ధుడు

11 ఏళ్ల వయసు నుంచే అలవాటు



రాంచీ : అవసరం అన్నీ నేర్పిస్తుంది అంటారు. ఝార్ఖండ్‌కు చెందిన కరు పాశ్వాన్ అనే వృద్ధుడిని చూస్తే నిజమే అనిపిస్తుంది. నిరుపేద కుటుంబంలో పుట్టిన కారణంగా తినడానికి తిండి లేకపోవడంతో 11 ఏళ్ల వయసులో పాశ్వాన్ బురద మట్టిని తినడం అలవాటు చేసుకున్నాడు. ఇక అప్పటి నుంచి ఇప్పటి వరకు బురద మట్టే ఆయనకు రోజువారీ ఆహారంగా మారిపోయింది. ప్రస్తుతం వందేళ్లకు పైబడి ఉన్న పాశ్వాన్ మట్టిలోని పోషకాలే తన ఆరోగ్య రహస్యమని చెబుతుంటాడు.

వెలుగులోకి వచ్చిన మహా అద్భుత గుహలు

మెక్సికో సిటీ : పురాతత్వ శాస్త్రవేత్తల ఏళ్ల పరిశోధన సఫలీకృతం అయింది. ప్రపంచంలోనే అతిపెద్ద పురాతన గుహలను కనుగొన్నారు. ఇప్పటి వరకు డోస్ ఓజోస్ గుహలే పెద్దవిగా (83 కిలో మీటర్లు విస్తరించి ఉన్నాయి) గుర్తింపు పొందాయి. తాజాగా పురాతత్వ శాస్త్రవేత్తలు అతిపెద్ద గుహను మెక్సికోలో కనుగొన్నారు. యుకటన్ ద్వీపకల్పంలో ఈ అంశంపై రాబర్ట్ స్కిమిట్నర్ గత 20 ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. చివరకు పురాతత్వ పరిశోధన సంస్థ 'గామ్' బృందం నీటి అడుగున ఉన్న ఈ పురాతన గుహలను వెలుగులోకి తెచ్చింది. స్కూబా డైవర్లను లోపలకు పంపి గుహలను కనుగొంది. ఈ పురాతన గుహలు 347 కిలో మీటర్ల మేర విస్తరించి ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. ఈ గుహలన్నీ నీటితో నిండిపోయి ఉన్నాయి. ఈ గుహల్లో వేల ఏళ్లనాటి శిలాజాలు లభించాయి. వీటిని చరిత్రకారులు పరిశీలిస్తున్నారు. మాయన్ చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి ఈ గుహలు ఉపకరిస్తాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ గుహలు 1500 కిలో మీటర్ల మేర విస్తరించి ఉండవచ్చని మరో శాస్త్రవేత్త అంచనా వేస్తున్నారు.

'అండర్-19'లో భారత్ హ్యాట్రిక్ విజయం



మౌంట్ మౌంగానుయ్ : అండర్-19 ప్రపంచకప్‌లో టీమిండియా వరుసగా మూడు మ్యాచుల్లో నెగ్గి హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. టోర్నీలో భాగంగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ టోర్నీలో భారత్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించడం ఇది వరుసగా రెండోసారి. అంతకుముందు పపువా న్యూగినియాతో జరిగిన మ్యాచ్‌లోనూ భారత్ 10వికెట్ల తేడాతో విజయం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేపట్టిన జింబాబ్వే జట్టు 48.1 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. 155 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భార త జట్టు ఒక్క వికెట్ కూడా కోల్పోకుండానే లక్ష్యాన్ని చేధించింది. ఓపెనర్లు హర్విక్ దేశాయ్-శుభం గిల్ 21.4 ఓవర్లలోనే 155 పరుగులు పూర్తి చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. 90 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన శుభం గిల్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. మరో ఓపెనర్ దేశాయ్ 56 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు ఆల్‌రౌండర్ అంకుల్ రాయ్ బౌలింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. 7.1 ఓవర్లలో 4 వికెట్లు పడగొట్టాడు. గ్రూప్-బిలో ఉన్న భారత్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

శ్రీలంకతో టీ20 వద్దన్నాం

- కనీసం దక్షిణాఫ్రికాతో టెస్టులైనా మానుకోవాలని చెప్పాం
- అయినా బీసీసీఐ ఒప్పుకోలేదు
- బోర్డుపై వ్యక్తమవుతున్న వ్యతిరేకత



న్యూఢిల్లీ : దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే ముందు టీమిండియా ఎలాంటి ప్రణాళికలు వేసుకోలేదని, సిరీస్ ప్రారంభానికి కొద్ది రోజుల ముందే అక్కడికి చేరుకోవాల్సి ఉండగా శ్రీలంకతో బిజీ షెడ్యూల్ కారణంగా వెళ్లలేకపోయింది. వన్డే, టీ20లు ఆడని ఆటగాళ్లను ముందుగా దక్షిణాఫ్రికా పంపుతామని బీసీసీఐ అడిగితే టీమ్ మేనేజ్‌మెంట్ వద్దని చెప్పిందని ఇంతకు ముందు వార్తలొచ్చాయి. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. సఫారీ పర్యటన కోసం ముందుగానే అక్కడకు వెళ్లేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్, కోహ్లీసేన శ్రీలంకతో టీ20 సిరీస్‌ను రద్దు చేయమని బీసీసీఐని కోరిందట. లేదంటే టెస్టు సిరీస్‌ను రద్దు చేసి దానికి బదులు ఆరు వన్డేలు, మూడు టీ20లు ఆడేలా షెడ్యూల్‌ను మార్చాలని సూచించిందట. ఇలా చేస్తే ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి లభించడంతో పాటు ముందుగానే దక్షిణాఫ్రికా వెళ్లొచ్చని తెలిపిందట. కానీ, ఈ ప్రతిపాదనతో ఏకీభవించని బీసీసీఐ యథావిధిగా షెడ్యూల్‌ను కొనసాగించింది. దీంతో శ్రీలంకతో నవంబరు 11న ప్రారంభమైన షెడ్యూల్ డిసెంబరు 24 వరకు కొనసాగింది. ఆ తర్వాత 27వ తారీఖునే కోహ్లీ సేన సఫారీ పర్యటనకు బయల్దేరింది. జట్టంతా ముందే వెళ్తామని బీసీసీఐని కోరితే రహానే, పుజారాను ముందే పంపుతామని బీసీసీఐ అనడంలో అర్థం లేదు. అని దక్షిణాఫ్రికా పర్యటనలో టీమిండియా మేనేజ్‌మెంట్ సభ్యుల్లో ఒకరు తెలిపారు. కేప్‌టౌన్, సెంచూరియన్ టెస్టుల్లో టీమిండియా పరాజయం పాలై మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ సిరీస్‌ను చేజార్చకుంది. ఇరు జట్ల మధ్య చివరి టెస్టు ఈ నెల 24న ప్రారంభంకానుంది. చివరి టెస్టులోనైనా గెలిచి పరువు కాపాడుకోవాలని భారత్ కసరత్తులు చేస్తోంది.

శార్దూల్‌కు బీసీసీఐ నుంచి పిలుపు

జొహన్నెస్‌బర్గ్‌కు బయలుదేరిన ఠాకూర్



న్యూఢిల్లీ : ప్రస్తుత దేశవాళీ సీజన్‌లో ముంబై జట్టుకు ప్రాతినిథ్య వహిస్తున్న పేసర్ శార్దూల్ ఠాకూర్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టులో కలవాల్సిందిగా పిలువువచ్చింది. ప్రస్తుతం సయ్యద్ ముస్తాక్ అలీ టీ 20 టోర్నీలో బిజీగా ఉన్న శార్దూల్‌కు అనూహ్యంగా పిలువు వచ్చిన విషయాన్ని ముంబయి క్రికెట్ అసోసియేషన్ (ఎమ్‌సీఏ) తాజాగా స్పష్టం చేసింది. ఈ మేరకు భారత క్రికెట్ కంట్రోల్(బీసీసీఐ) నుంచి తమకు సమాచారం అందినట్లు పేర్కొంది. దీనిలో భాగంగా దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతున్న శార్దూల్‌ను ముంబై జట్టు నుంచి విడుదల చేసినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో శార్దూల్ ఈ రోజు (శుక్రవారం) రాత్ర జొహనెస్‌బర్గ్ బయల్దేరే అవకాశం ఉంది. మరి శార్దూ ల్‌ను ఉన్న పళంగా పిలవడానికి చివరి టెస్టు మ్యాచ్‌లో అవకాశం కల్పించే దుకా? అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వన్డే జట్టులో శార్దూల్‌ను ఎంపిక చేసినప్పటికీ ముందుగా పిలువు రావడంపైనే ఆసక్తిని పెంచుతుంది. ఈ నెల 24న ధోనీతో పాటు మరికొందరు ఆటగాళ్లు వన్డే సిరీస్ కోసం దక్షిణాఫ్రికాకు బయల్దేరి వెళుతున్నారు. ఇప్పటికే భారత్ జట్టుతో ఐదుగురు పేసర్లు అందు బాటులో ఉన్నప్పటికీ శార్దూల్‌కు ఆకస్మిక పిలువు ఎందుకునేది ప్రశ్నార్థకంగా మారింది. భారత జట్టు తరవున కేవలం రెండు వన్డేలు మాత్రమే ఆడిన శార్దూల్.. టెస్టుల్లో ఇంకా అరంగేట్రం చేయాల్సి ఉంది.

నాదల్ ముందంజ

- మూడోరౌండ్ నుంచే నిష్క్రమించిన ముల్లర్, సోంగా
- మూడో రౌండ్‌కు దూసుకెళ్లిన శరణ్, బోపన్న
- ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్



మెల్బోర్న్ : ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నీలో భాగంగా ఐదోరోజు అయిన శుక్రవారం నాడు టాప్‌సీడ్ రఫెల్ నాదల్ సునాయాస విజయం సొంతం చేసుకున్నాడు. 30వ సీడ్ జుమహర్‌తో తలపడ్డ నాదల్ 6-1, 6-3, 6-1 తేడాతో ఏకపక్ష విజయాన్ని కైవసం చేసుకొని నాల్గో రౌండ్ లోని దూసుకెళ్లాడు. అదే విధంగా పురుషుల సింగిల్స్ విభాగంలో జరిగిన మరో మ్యాచ్‌లో గిల్లెస్ ముల్లర్ పరాజయం పాలయ్యాడు. కారైనో బస్తతో తలపడ్డ ముల్లర్ 6-7, 6-4, 5-7, 5-7 తేడాతో ఓటమి చెంది టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అంతకు ముందు జరిగిన మరో మ్యాచ్‌లో 15వ సీడ్ సోంగా కూడా ఓటమి చెందిన టోర్నీ నుంచి తప్పుకున్నాడు. ఆస్ట్రేలియాకే చెందిన కౌర్‌గీస్‌తో తలపడ్డ సోంగా 6-7, 6-4, 6-7, 6-7 తేడాతో ఓటమి చవిచూశాడు.

భారత టెన్నిస్ ఆటగాడు దివిజ్ శరణ్ ఆస్ట్రేలియా ఓపెన్ మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. పురుషుల డబుల్స్‌లో భాగంగా ఫాబియో ఫాగ్నిని, మార్సెల్ గ్రానోలర్స్ ద్వయంతో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో శరణ్, ఆండీ రామ్ (అమెరికా) జంట 4-6, 7-6 (7-4), 6-2 తేడాతో విజయం సాధించింది. ఈ పోరు రెండున్నర గంటల పాటు హోరాహోరీగా సాగింది. కఠినంగా సాగిన రెండో సెట్లో శరణ్ అద్భుతమైన సర్వీస్‌లతో చెలరేగాడు. నెట్ వద్ద చురుగ్గా కదిలాడు. నాణ్యమైన వ్యాలీలు ఆడాడు. గతేడాది అతడు పురవ్ రాజాతో కలిసి ఫ్రెంచ్ ఓపెన్ మూడో రౌండ్‌కు, 2013లో యూఎస్ ఓపెన్ మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. ఇక పదో సీడ్ ఇండో ఫ్రెంచ్ జోడీ రోహన్ బోపన్న, రోజల్ వెసెలిన్ 6-2, 7-6 (3)తో పోర్చుగల్ అర్జెంటీనా ద్వయం ఆర్టెమ్ సిటక్, వెస్లీ కూల్‌హాఫ్‌ను ఓడించింది. ప్రిక్వా ర్టర్స్‌లో ఈ జోడీ ఏడో సీడ్ మేట్ పావిచ్, ఒలీవర్ మరాచ్ జంటతో తలపడనుంది.



కింగ్స్ సారథి ధోనీనే

- కోచ్‌గా ఎంపికైన ఫ్లెమింగ్
- చెన్నై అభిమానులు తనను దత్తత తీసుకున్నారన్న మహీ



చెన్నై : రెండేళ్ల నిషేధాన్ని ముగించుకొని చెన్నై సూపర్ కింగ్స్ ఈ ఏడాది తిరిగి ఐపీఎల్‌లో ప్రవేశిస్తుంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల కోసం నిర్వహించిన ప్లేయర్ రిటెన్షన్ విధానంలో చెన్నై ఆ జట్టు సారథి మహేంద్ర సింగ్ ధోనీతో పాటు సురేశ్ రైనా, రవీంద్ర జడేజాను సొంతం చేసుకుంది. చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ధోనీ తాను తిరిగి చెన్నైకే ఎందుకు ఆడుతున్నాడో వివరించాడు. ఈ ఏడాది చాలా ఫ్రాంఛైజీలు తమ జట్టు తరవున ఆడాలని నాతో సంప్రదింపులు జరిపాయి. చెన్నై సూపర్ కింగ్స్‌కు కాకుండా మరో జట్టుకు ఆడాలన్న ఆలోచనే నాకు లేదని వారితో చెప్పాను. నేను చెన్నైను వీడలేనని మీ అందరికీ తెలుసు. నిజం చెప్పాలంటే ఇక్కడి అభిమానులు నన్ను దత్తత తీసేసుకున్నారు. వారు నన్ను సొంత మనిషిలాగే భావిస్తారు. ఇది నా రెండో ఇంటితో సమానం. టీమ్ మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు, అభిమానుల నుంచి నాకు పూర్తి స్థాయి మద్దతు లభిస్తోంది. ఇంతకంటే నాకు ఇంకా ఏం కావాలి. ఏ ఫ్రాంఛైజీ అయినా నన్ను వారి జట్టు తరవున ఆడామని అడిగితే నేను వారికి సులువుగా నో అని సమాధానం చెప్పగలను. అని ధోనీ వివరించాడు. ఐపీఎల్-2007 అరంగేట్రం నుంచి ధోనీ చెన్నై సూపర్ కింగ్స్‌కే నాయకత్వం వహించాడు. స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణల నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌పై 2015లో నిషేధం విధించడంతో 2016, 2017 ఐపీఎల్‌కు ఈ రెండు జట్లు దూరమయ్యాయి. తిరిగి ఈ ఏడాది బరిలోకి దిగుతున్నాయి. 2010, 2011 ఐపీఎల్ సీజన్లలో ధోనీ నాయకత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ధోనీకి చెన్నై వాసులు బ్రహ్మరథం పడతారని ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు.

కోచ్‌గా ఫ్లెమింగ్ ఎంపిక

ధోనీ సేన అంటే... అదే చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు.. ఇది ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్(సీఎస్‌కే) జట్టు అని. ఈ ఏడాది ఐపీఎల్‌లో పునరాగమనం చేయనున్న ధోనీ జట్టుపైనే ప్రధానంగా అందరి చూపు. స్పాట్ ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొని రెండు సంవత్సరాల నిషేధం తర్వాత ఈ ఏడాది ఐపీఎల్‌లో చెన్నై బరిలోకి దిగుతుంది. ఈ నేపథ్యంలో ఆ జట్టు ప్రధాన కోచ్ బాధ్యతలను న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు అప్పగించినట్లు సీఎస్‌కే నూతన చీఫ్ కాశీ తెలిపారు. చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చెన్నై జట్టుకు గతంలో కోచ్‌గా పనిచేసిన ఫ్లెమింగ్‌నే తిరిగి ఎంచుకుంటున్నాం. ఇక బ్యాటింగ్ కోచ్‌గా ఆసీస్ మాజీ ఆటగాడు మైకెల్ హస్సి వ్యవహరించనున్నారు. బౌలింగ్ కోచ్‌గా భారత ఆటగాడు లక్ష్మీపతి బాలాజీ బాధ్యతలు నిర్వహించనున్నారు. అని తెలిపారు. పాత మేనేజ్‌మెంట్‌నే తిరిగి తీసుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆటగాడి రిటెన్షన్ ద్వారా చెన్నై ఇప్పటికే ధోనీ, రైనా, జడేజాను తిరిగి సొంతం చేసుకుంది. జనవరి 27, 28 తేదీల్లో ఈ ఏడాది ఐపీఎల్ ఆడగాళ్ల వేలం బెంగళూరులో జరగనున్న సంగతి తెలిసిందే.

టెస్టు సీరీస్‌లో వైఫల్యంపై స్పందించిన ధోనీ



చెన్నై : దక్షిణాఫ్రికాపై సిరీస్ ఓటమిపై భారత క్రికెట్ జట్టు మాజీ సారథి మహేంద్ర సింగ్ ధోనీ శుక్రవారం నాడు తొలిసారి పెదవి విప్పాడు. తాజాగా చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీని సీరీస్ ఓటమిపై మాట్లాడాల్సిందిగా పలువురు కోరారు. దీనికి సరైన జవాబు నేను చెప్పలేను. కానీ, కొన్ని విషయాల గురించి మాట్లాడతా. టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించాలంటే ముందు ప్రత్యర్థి జట్టు ఆటగాళ్ల 20 వికెట్లు పడగొట్టాలి. ఇందులో మనం విజయవంతం అయ్యాం. ఇది మనకు సానుకూలాంశమే. ఒకవేళ మనం 20 వికెట్లు తీయలేకపోతే ఆ టెస్టులో విజయం సాధించలేం. అది సొంతగడ్డ అయినా విదేశీ గడ్డ అయినా. ఎక్కడైనా సరే 20 వికెట్లు తీస్తేనే మ్యాచ్ విజయం కోసం పోరాడుతున్నట్లు. ఒకసారి మనం పరుగులు చేయడం ప్రారంభిస్తే..నువ్వు పోటీలో నిలిచినట్లే. అని ధోనీ వివరించాడు.

అనంతరం ఐపీఎల్‌లో అశ్విన్‌ను చెన్నై ఎలా దక్కించుకుంటుందన్న ప్రశ్నకు ధోనీ వేలం ద్వారా రవిచంద్రన్ అశ్విన్‌ను సొంతం చేసుకోవాలని చూస్తున్నాం. బ్రెండన్ మెకల్లమ్, డూప్లెసిస్, డ్వేన్ బ్రావోను తిరిగి జట్టులోకి తీసుకోవాలని అనుకుంటున్నాం. మన చేతిలో రెండు రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎమ్) అవకాశాలు ఉన్నాయి. అవి ఎక్కడ వాడాలో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. అశ్విన్‌ను ఆర్‌టీఎమ్ ద్వారా తీసుకోలేం. ఎందుకంటే ఇప్పటికే ముగ్గురు భారత ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. కాబట్టి అతన్ని వేలం ద్వారానే సొంతం చేసుకుంటాం. అశ్విన్ మొదటిసారి వేలంలోకి వెళ్తున్నాడు. ఏం జరుగుతుందో చూద్దాం. తిరిగి దక్కించుకోవడానికి మేం ప్రయత్నిస్తాం. అని ధోనీ తెలిపాడు.

స్టార్క్ రెచ్చిపోయినా...

ఆసీస్‌కు తప్పని ఓటమి

- 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ విజయం
- రెండో వన్డేలోనూ కలసిరాని ఫించ్ శతకం
- 5 వన్డేల సీరీస్‌లో 2-0తో ఇంగ్లండ్ ఆధిక్యం



బ్రిస్బేన్ : సొంతగడ్డపై పటిష్టంగా ఉండే... ఆస్ట్రేలియా జట్టుపై రెండో వన్డేలోనూ ఇంగ్లండ్ జట్టు ఘన విజయం సాధించింది. ఆసీస్ విసిరిన 271 పరుగుల లక్ష్యాన్ని మరో 34 బంతులుండగానే ఛేదించి ఐదు వన్డేల సిరీస్‌లో ఇయాన్ మోర్గాన్ నేతృత్వంలోని ఇంగ్లండ్ జట్టు 2-0తో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. ఆల్ రౌండ్ నైపుణ్యంతో ఆకట్టుకున్న జో రూట్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కైవసం చేసుకున్నాడు. తొలుత టాస్ నెగ్గి బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాకు తొలి వికెట్‌కు డేవిడ్ వార్నర్ (35)తో కలిసి 68 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు ఫించ్. ఇంగ్లండ్ ఆల్ రౌండర్ జో రూట్ ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (18), ట్రావిస్ హెడ్ (7)లను స్వల్ప విరామాల్లో పెవిలియన్ బాట పట్టించాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా మరో ఎండ్ లో స్వేచ్ఛగా బ్యాట్ ఝులిపిస్తూ చెత్త బంతులను బౌండరీలకు తరలించిన ఫించ్ (114) సెంచరీ అనంతరం ప్లంకెట్ బౌలింగ్‌లో ఐదో వికెట్ రూపంలో ఔట య్యాడు. చివర్లో కారే (27) పరవాలేదనిపించాడు. వోక్స్ అద్భుత ఫీల్డింగ్‌తో కారే, టై (8)లు రనౌట్ అయ్యారు. ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లాడి 9 వికెట్లు కోల్పోయి 270 పరుగులు చేసింది.

271 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ జట్టుకు తొలి ఓవర్లోనే షాకిచ్చాడు ఆసీస్ బౌలర్ మిచెల్ స్టార్క్. ఇన్నింగ్స్ నాలుగో బంతికి ఓపెనర్ జాసన్ రాయ్ (2)ను ఔట్ చేశాడు. బెయిర్ స్టో (60), అలెక్స్ హేల్స్ (57)లు రెండో వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం (117) అందించారు. ఓ వైపు స్టార్క్ నిప్పులు చెరిగే బంతులతో (4/59) మోర్గాన్ (21), జోస్ బట్లర్ (42), మొయిన్ అలీ (1)లను పెవిలియన్ బాట పట్టించినా ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్ భాగస్వామ్యాలు జట్టుకు తోడ్పడ్డాయి. బెయిర్ స్టో ఔటయ్యాక క్రీజులోకొచ్చిన జో రూట్ (46 నాటౌట్), క్రిస్ వోక్స్ (27 బంతుల్లో 39)తో కలిసి స్కోరు బోర్డును నడిపించాడు. దీంతో 44.2 ఓవర్లోనే మోర్గాన్ సేన 6 వికెట్లు కోల్పోయి 274 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. రెండో వన్డేలోనూ విజయం సాధించిన ఇంగ్లండ్ ఐదు వన్డేలో సిరీస్‌లో 2-0తో ఆధిక్యం సాధించింది. మరో వన్డే నెగ్గి సిరీస్ సొంతం చేసుకోవాలని ఇంగ్లండ్ భావిస్తోంది.

కొసమెరుపు

ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ జరిగిన రెండు వన్డేల్లోనూ ఆస్ట్రేలియా క్రికెటర్ ఆరోన్ ఫించ్ శతకాలతో చెలరేగినా ఆ జట్టు ఓటమి పాలైంది. తొలి వన్డేలో ఫించ్ (107) శతకంతో చెలరేగడంతో ఆసీస్ జట్టు 300కు పైగా స్కోరు చేసి ఓటమి పాలైన విషయం తెలిసిందే. శుక్రవారం జరిగిన రెండో వన్డేలోనూ ఫించ్(114 బంతుల్లో 106, 9 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ చేసినా జట్టు ఓటమిపాలు కావడం గమనార్హం.


ఫించ్ అరుదైన ఘనత

ఇయాన్ మోర్గాన్ నేతృత్వంలోని ఇంగ్లండ్ జట్టు 2-0తో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. అయితే ఆసీస్ జట్టు ఓడిపోయినా విధ్వసంక క్రికెటర్ అరోన్ ఫించ్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఫించ్ (114 బంతుల్లో 106, 9 ఫోర్లు, 1 సిక్స్) చేసిన శతకం వన్డేల్లో అతడికిది 10వ సెంచరీ. తద్వారా వన్డేల్లో అతి తక్కువ (83) ఇన్నింగ్స్‌ల్లో 10 వన్డే శతకాలు బాదిన ఆస్ట్రేలియా క్రికెటర్‌గా ఫించ్ నిలిచాడు.

గతంలో ఈ రికార్డు ఆసీస్ విధ్వంసక ఆటగాడు డేవిడ్ వార్నర్ పేరిట ఉండేది. 10 వన్డే శతకాలు చేయడానికి వార్నర్ 85 ఇన్నింగ్స్‌లు ఆడగా.. అంతకు రెండు తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఫించ్ ఈ ఫీట్ నెలకొల్పాడు. ఇతర ఆసీస్ ఆటగాళ్లు మార్క్ వా (125 ఇన్నింగ్స్‌లు), మాథ్యూ హెడెన్ (138 ఇన్నింగ్స్)లు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. కెరీర్‌లో ఫించ్ చేసిన వన్డే శతకాల్లో సగం (5) ఇంగ్లండ్ జట్టుపైనే చేయడం విశేషం. కేవలం 18 ఇన్నింగ్స్‌ల్లోనే ఇంగ్లండ్ పై ఫించ్ ఈ శతకాలు చేశాడు.

వైరల్‌గా 'ఖేలో ఇండియా' పాట

న్యూఢిల్లీ : పాఠశాల క్రీడా పోటీల నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక గీతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన ఖేలో ఇండియా ప్రచారంలో భాగంగా ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్ జరుగనున్నాయి. జనవరి15న కేంద్ర యువజన, క్రీడల శాఖ మంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ఆవిష్కరించిన క్రీడా గీతాన్ని గంటల వ్యవధిలోనే సుమారు 20కోట్ల మంది వీక్షించారు. అమితాబ్, సచిన్ టెండూల్కర్, పలువురు రాజకీయనేతలు సైతం ఈ పాటకు కితాబిచ్చారు. నిర్వాణ ఫిల్మ్ సంస్థ రూపొందించిన ఈ ప్రత్యేక గీతాన్ని ప్రముఖ సంగీతకారుడు లూయిస్ బ్యాంక్ స్వరపర్చారు. ఏమిటీ క్రీడా గీతం? : పాఠశాల స్థాయిలో ఆటలను ప్రోత్సహించానే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది. అందులో భాగంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 8 వరకు ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్‌ను నిర్వహించనుంది. 17 ఏళ్లలోపు బాలబాలికలకు అథ్లెటిక్స్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, ఫుట్‌బాల్, జిమ్నాస్టిక్స్, హాకీ, కబడ్డీ, ఖోఖో, షూటింగ్, వాలీబాల్, స్విమ్మింగ్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీల ద్వారా వెయ్యి మంది క్రీడాకారులను ఎంపిక చేసి వరుసగా ఎనిమిది సంవత్సరాల పాటు ఐదు లక్షల స్కాలర్‌షిప్‌ను కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ అందజేస్తుంది.



క్యూర్ ఫౌండేషన్ క్యాన్సర్ విజేతల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3నుంచి క్యాన్సర్ క్రూసేడర్స్ ఇన్విటేషన్ కప్ జరుగనుంది. ఈ టోర్నీకి సంబంధించిన బ్రోచర్‌ను శుక్రవారం హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో నటి కాజల్ అగర్వాల్ విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో డా.పి.విజయ్ ఆనంద్‌రెడ్డి, జె.విక్రమ్‌దేవ్ రావ్, వేణు వినోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·